# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 12, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- III నంబరు -- 5

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 22

## MONDAY, THE 12th MARCH, 2012

**13 L.A. IX SESSION, VOL— III No. - 5**

**22 - Phalgun, 1933 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీ నాదెండ్ల మనోహర్

ఉప సభాపతి : శ్రీ మల్లు భట్టి విక్రమార్క

అధ్యక్షుల పేర్ల పట్టిక : శ్రీ పి. కిష్టా రెడ్డి
శ్రీ జి. వెంకట శేషు
శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు
శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి
శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్

కార్యదర్శి : శ్రీ ఎస్. రాజ సదారాం

ఉప కార్యదర్శులు : శ్రీమతి వి.గిరిజాసుందరి
శ్రీ కె. సత్యనారాయణ రావు
శ్రీ జి. వెంకటకృష్ణ
శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు

సహాయ కార్యదర్శులు : శ్రీమతి వై. వెంకట రమణమ్మ
శ్రీ వి. నరసింహాచార్యులు
శ్రీమతి టి. సుశీల
శ్రీ జె. రామలింగేశ్వర రావు
శ్రీ ఎల్. తిరుమల రావు
శ్రీ హెచ్. ఎ. షఫీ
శ్రీ ఎం. విజయ రాజు
శ్రీ వి. రమేష్ కుమార్
శ్రీ పి. వి. సుబ్బారెడ్డి
శ్రీ టి. బి. జయచందర్
శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్

శ్రీ సూరజ్ బహదూర్

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు**

**అధికార నివేదిక**

**( 13వ శాసన సభ )**

**(9వ సమావేశం : పదిహేడవ రోజు)**

**సోమవారం, మార్చి 12, 2012**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం

2. ప్రకటన

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శాసన సభ్యులను సన్మానించుట గురించి

3. సభా కార్యక్రమం

వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

4. ప్రకటన

ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయుట గురించి

5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

6. 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక

గ్రాంట్ల కొరకు అభ్యర్ధనలు

7. కోత తీర్మానాలు (అనుబంధం -1)

8. సభా కార్యక్రమం

సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

9. ప్రకటన

లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాదులో శాసన సభ్యులకు క్రీడలను నిర్వహించుట గురించి

10. సభా కార్యక్రమం (కొనసాగింపు)

సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## సోమవారం, మార్చి 12వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Good morning, Sir.

MR. SPEAKER: Good morning.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ): (మైక్ లేకుండా) సభలో కోరం లేదు. కోరం లేకుండా సభను సమావేశపరచడం మంచిది కాదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగారు కూడా రాలేదు. ముఖ్యమంత్రి గారు శాసనసభ వైపు కూడా చూడ్డం లేదు. శాసనసభ పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఇది.

MR. SPEAKER: I know that we have enough quorum.

(Interruptions)

Yes. In the true spirit of the Commonwealth and Parliamentary Democracy you come.

(Interruptions)

Please resume your seats. Yes.

( కొంత మంది తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి 'పసుపు ధర నిన్న రూ.12,000 - నేడు రూ.4000. మిర్చీ ధర నిన్న రూ. 8000 - నేడు రూ.3500' అన్న ప్లకార్డులను ప్రదర్శించారు)

MR. SPEAKER: Please sit down. I have some announcements to make. Then you come. Please sit down. Please.

(Interruptions)

Let me complete the adjournment motions.

(Interruptions)

Today is Commonwealth Day. I have some announcements. Let me complete the announcements and the adjournment motions. One minute. Please.

(Interruptions)

Let me complete the announcements and the adjournment motions. One minute. Today is Commonwealth Day.

(Interruptions)

One minute.

## ప్రకటన

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శాసన సభ్యులను సన్మానించుట గురించి

Re: Conduct of Workshop in connection with Commonwealth Day and feliciitations to Lady Hon'ble Members commemorating the International Women's Day.

I am to announce to the House that today is Commonwealth Day. More than two hundred million people across two or four countries are celebrating the Commonwealth Day today. A few of these celebrations is connecting the cultures cutting across the barriers of race, religion and caste. The need of the hour is the people have to come together and work for the betterment of mankind. On this happy occasion I convey my best wishes to all the Members and to the people of the Commonwealth. I also convey my best wishes and heartily greetings to all the Lady Members and the women in our great country on the occasion of the International Women's Day which was celebrated on 8th of March. Andhra Pradesh has, always, been on the forefront in giving the due share to the women in all walks of life. Our main motto is to empower the women. If women are empowered the entire nation is empowered.

To commemorate both these events the Andhra Pradesh Legislature has organized a Workshop on the Role of Women in the Parliamentary Democracy and Cultural Integration at 11.00 A.M today in the Central Hall, i.e., the Old Assembly Hall. Nearly, 150 girl students from different colleges in Hyderabad are participating in the Programme. After conclusion of the Workshop it is proposed to facilitate all the Hon'ble Lady Members in this august House and the Hon'ble Members of the Legislative Council.

I request all the Members to participate in this Programme.

(Interruptions)

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

I have received adjournment motions. After that I have got another announcement to make. I just want to complete that also.

MR. SPEAKER: I am in receipt of adjournment motions.

1. The Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others Regarding job security to Anganwadi Employees is disallowed.

2. The Adjournment Motion given notice of by Sri E. Lakshmi Narayana garu Regarding implementation of T.E.T Examination for Teachers is disallowed.

3. The Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu Regarding rehabilitation measures for those who are affected by fire accident At Nagole and other places is disallowed.

(Interruptions)

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు): (మైక్ లేకుండా ) పవర్ విషయమ్మై మొన్న చర్చని పూర్తి చేయాలని డెప్యుటీ స్పీకర్ గార్ని రిక్వెస్ట్ చేశాము. మొన్న కూడా అలాగే చెప్పి సభను వాయిదా వేసుకొని వెళ్లిపోయారు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (వ్యవసాయ శాఖా మంత్రి): (మైక్ లేకుండా ) సభా సమయ వేళలను మర్చేపోతున్నారు. సభని అర్ధాంతరంగా వాయిదా వేసి వెళ్లారనడం సబబు కాదు.

MR. SPEAKER: Immediately after question-hour we will complete the Short Discussion on Power and take it up. We will finish it. Immediately after the conclusion of debate on Power we will take it up. We have also listed it in the agenda. We will immediately take it up. We have listed it in the agenda.

(Interruptions)

One minute. I understand your emotion and your anxiety. We will go to question-hour. Please co-operate.

**ఉ.9.10**

శ్రీ ధర్మాన ప్రసాద రావు (రోడ్లు మరియు భవనాల శాఖా మంత్రి)ః స్పీకర్ సర్, రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితి మీద గడచిన రెండు రోజుల ముందున్న వర్కింగ్ డేస్‌లో ఇక్కడ సుదీర్ఘంగా చర్చిచడం జరిగింది. సంబంధిత మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చర్చకు సమాధానం చెప్పవలసివుంది. తమరు ఈ రోజున దాని గురించి లఘు చర్చ క్రింద ఎలౌ చేశారు. అలాగే సభ్యులు ఏదైతే ఆవేదన వ్యక్తం చేస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పేటప్పుడు ఆ విషయాలు సభలో ప్రస్తావించాలని కోరుతున్నాను. దానికి ప్రభుత్వం సమాధానం చెబుతుంది. ప్రభుత్వం చేసిన నిర్ణయాల తరువాత చాలా

డెవలప్‌మెంట్స్ జరిగాయి. అన్ని విషయాలు కూడా ఆ సందర్భంగా గౌరవ సభ్యులకు వివరించడం జరుగుతుంది. ప్రభుత్వానికి కూడా వివరించడానికి చాలా ఆసక్తి వుంది. రాష్ట్రంలోని రైతులందరి ప్రయోజనాల్ని కాపాడడానికి ఈ ప్రభుత్వం చాలా శ్రమ తీసుకోవడం జరిగింది. కాబట్టి ఆ వివరాలు చెప్పడానికి గాను ఆ చర్చ కొనసాగడానికి సహకరించాలని కోరుతున్నాను. బిఎసిలో అన్ని పార్టీలు కలిసి తీసుకున్న నిర్ణయం మేరకు అన్ని విషయాలపై చర్చించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుంది. అయితే ముందుగా క్వశ్చనవర్ పూర్తి చేయాలి కనుక అది కొనసాగడానికి సహకరించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ పి.కేశవ్‌చే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం వినండి. ఇవ్వాళ కేవలం ఐదు ప్రశ్నలు మాత్రమే వున్నాయి. వాటిలో కూడా మొదటి రెండు ప్రశ్నలు పోస్ట్‌పోన్ అయ్యాయి. అవి ముందు పూర్తి చేసుకుందాము. దేరీజ్ నో జీరో అవర్. We will finish the Question-Hour. Please hear me. The moment we finish the Question-Hour we will complete the Discussion on Power. Today, there is no Zero-Hour. We will immediately take up the discussion. Whatever assurance I have given you on that day when you met me I will fulfill it. We will take it up immediately. Yes.

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః (మైకు లేకుండా ) సార్, ప్రధానంగా రెండు ఇస్యూస్ వున్నాయి. ఒకటి పవర్ ఇస్యూ, రెండోది రైతుల సమస్యలు. ఆ రెండింటిని ఈ రోజే పూర్తి చేసుకుందాము.

మిస్టర్ స్పీకర్ః రెండు ఇస్యూస్ ఈ రోజే ఎట్లా పూర్తవుతాయి ముద్దు కృష్ణమ నాయుడుగారూ? What is this?

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడుః (మైకు లేకుండా ) వర్కింగ్ లంచ్ పెట్టి పూర్తి చేయమనండి సార్..... ఆ రోజున సభ సజావుగా నడుస్తున్నా మీరు పూర్తి చేయలేకపోయారు. కాబట్టి ఈ రోజైనా పూర్తి చేసుకోకపోతే ఎట్లా సార్?

MR. SPEAKER: Under any circumstances immediately, after the question-hour we will go into the Short Discussion on Power and we will complete it and we will take up the second issue also. Immediately, after the question-hour we will take it up.

(Interruptions)

After question-hour we will have BAC meeting and I request all the Floor Leaders to attend it. In the BAC we will finalize this week’s agenda and next week’s agenda as well. We will also finalize today’s agenda also. Please leave it at that.

(At this juncture, the TDP Members rose in their seats.)

Q. No. 111(5408) has been postponed at the request of the Member. Q. No.112(4979) has, also, been postponed at the request of the Member. Before taking up Q. No. 113 (4864) I have another announcement to make.

## ప్రకటన

### ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయుట గురించి

Re: Merger of PRP with Congress Legislature Party

MR. SPEAKER: I am to announce to the House that in terms of Paragraph 4 of the Tenth Schedule of the Constitution and the Disqualification Rules of the Andhra Pradesh Legislative Assembly, the Prajarajyam Legislature Party has requested the merger into the Congress Legislature Party which has been accepted.

All the Members of Prajarajyam Legislature Party are henceforth recognized as the Members of the Congress Legislature Party with immediate effect.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నకిరేకల్ నియోజకవర్గంలో జి.ఎల్.ఎస్.ఆర్.ట్యాంకులు

ప్రశ్న నెం.113 (4864)

శ్రీ సి.లింగయ్య (నక్రేకల్)- గౌరవనీయులైన పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) నకిరేకల్ నియోజక వర్గంలోని అనేక గ్రామాలలో కృష్ణా నది నీటిని నిల్వ చేయడానికి జి.ఎల్.ఎస్.ఆర్ చెరువులు లేవన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకోనున్న చర్యలు ఏమిటి?

**పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (కె.జానారెడ్డి) ః**

అ) నకిరేకల్ నియోజక వర్గంలోని 182 జనావాసాలకు గాను 120 జనావాసాలకు సర్వీసు రిజర్వాయర్లు ఉన్నాయి. 62 జనావాసాలకు అట్టి సర్వీసు రిజర్వాయర్లు లేవు.

ఆ) మిగిలిన సర్వీసు రిజర్వాయర్ల నిర్మాణాన్ని ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు/గ్రాంటుల ద్వారా దశల వారీగా చేపట్టడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః సి.లింగయ్య గారూ ఈజ్ మిస్సింగ్. We will leave it at that.

## హైదరాబాదు నగరానికి త్రాగు నీరు

**ప్రశ్ననెం.114(5175)**

సర్వశ్రీ ఇ.లక్ష్మీ నారాయణ (నిజామాబాదు -అర్బన్), జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట), అక్బరుద్దీన్ ఓవైసీ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పురా), మహ్మద్ ముక్తాద ఖాన్ (కార్వాన్) , మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్ (నాంపల్లి), సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ (చార్మినార్), మహ్మద్ మోజం ఖాన్ (బహదూర్‌పురా), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల(మలక్‌పేట) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) హైదరాబాదు నగరంలోని అనేక ప్రాంతాలలో త్రాగునీటి కొరత వున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, అట్టి సమస్యను పరిష్కరించడానికి తీసుకొంటున్న చర్యలేమిటి ;

ఇ) హైదరాబాదు నగరానికి త్రాగునీటిని సమకూర్చడం కోసం ఉద్దేశించిన కృష్ణానది మూడవ దశ పనులను ఎప్పటిలోగా ప్రారంభించడమవుతుంది; ఆ పనులు పూర్తి కావడానికి పట్టే సమయమెంత?

**మున్సిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం.మహీధర్ రెడ్డి) ః**

అ) కృష్ణా, మంజీరా నీటి సరఫరా వ్యవస్థ చిట్టచివరి ప్రాంతాలలో వున్నట్టి కుత్బుల్లాపూర్, ఆల్వాల్, మల్కాజ్‌గిరి చుట్టు ప్రక్కల మునిసిపల్ సర్కిళ్లలో త్రాగునీటి కొరత వున్నది.

ఆ) 2017 సంవత్సరం వరకు లోటును పూడ్చడానికి వీలుగా, 172 ఎంజిడిల నీటిని తీసుకు రావడానికి గోదావరి త్రాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టడమయింది. పనులు పురోగతిలో ఉన్నాయి. మరో 90 ఎంజిడిల నీటిని పెంచడానికి కృష్ణా నీటి సరఫరా పథకం 3వ దశను కూడా చేపట్టడానికి ప్రాసెస్ చేయడమయింది.

ఇ) రూ.1670 కోట్ల అంచనా వ్యయంతో కృష్ణా త్రాగునీటి సరఫరా కోసం సవివర ప్రాజెక్టు నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వుంది. అంతేకాక, యాన్యుటి మోడల్, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ, గృహ, పట్టణ అభివృద్ధి కార్పోరేషన్ ఆర్థిక సహాయం వంటి వివిధ నిధులను సమీకరించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. ఆర్థిక ఒప్పందాలతో పరిపాలక మంజూరు తరువాత ప్రాజెక్టు అమలు కాలపరిమితి దాదాపు 18 నెలలుగా వుంటుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డిః  అధ్యక్షా, ఈ రోజున హైదరాబాదు నగర జనాభా రాష్ట్ర జనాభాలో 12 శాతం వున్నది. హైదరాబాదు నగరానికి సంబంధించి ప్రధానంగా జిహెచ్ఎమ్‌సి మరియు హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ అండ్ సివరేజ్ బోర్డులు నగర ప్రజలకు ముఖ్యమైన సేవలందిస్తున్నాయి. అయితే అంత ప్రధానమైన వాటికి బడ్జెట్ కేటాయింపులు చూస్తే చాలా తక్కువగా వున్నాయి. హైదరాబాదు నగరానికి త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం చాలా రోజుల నుంచి అందరం డిమాండ్ చేస్తున్నాము. డిఆర్‌సి మీటింగులో కూడా అన్ని పార్టీలకు సంబంధించిన సభ్యులు మూడవ దశ కింద ప్రాజెక్టు పనులు చేపట్టాలని గత ఎనిమిది సంవత్సరాలుగా కోరుతూ ఆ మేరకు తీర్మానం కూడా చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారుకూడా ఆలోచన చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో దానికి గాను రు. 30 కోట్లు కేటాయించారు. ఆ లెక్కన ఆ ప్రాజెక్టుకు కావలసిన మొత్తం నిధులు రు. 1670 కోట్లు ఎప్పటికి మంజూరు చేసి ఎప్పుడు పూర్తి చేస్తారు? వాజపాయ్ నాయకత్వంలోని అప్పటి కేంద్ర ప్రభుత్వం క్రిష్ణా నదీ జలాల తరలింపు కోసం హడ్కో నుంచి నిధులు సమకూర్చిన విషయాన్ని మంత్రి గారికి గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర జనాభాలో 12 శాతం వరకున్న హైదరాబాదు నగర జనాభాకు సంబంధించిన త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం కావలసిన నిధులను బడ్జెట్‌లో కేటాయించినట్లయితేనే నగరంలో నీటి ఎద్దడి నివారణకు వీలుంటుంది. రోజుకు 24 గంటల చొప్పున వారం రోజుల పాటు త్రాగు నీరందిస్తామని మంత్రి గారు చెప్పారు. నగరంలో పెద్ద పెద్ద వాల్ పోస్టర్లు , హోర్డింగులు పెట్టారు. ప్రతి రోజూ 24 గంటలు కాదు కదా ప్రతి రోజూ అరగంట లేదా గంట కూడా ఇవ్వలేని పరిస్థితి వున్నది. ప్రస్తుతం హైదరాబాదు నగరంలో చాలా పెద్ద పెద్ద రోడ్లు, అపార్టుమెంట్లు ఎక్కువై పోయాయి. జనాభా కూడా బాగా పెరిగిపోయింది. బస్తీలలో పేద ప్రజలున్న చోట మరియు మురికివాడలలో త్రాగునీటి సమస్య మరియు పారిశుద్ధ్య సమస్య చాలా తీవ్రంగా వున్న నేపథ్యంలో ఆ సమస్యల పరిష్కారం కోసం అవసరమైన నిధులు కేటాయించకుండా 18 నెలలలో ఆ ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తామని మంత్రి గారు చెబుతున్నారు. కాబట్టి గోదావరి నుంచి 172 ఎమ్‌జిడి నీరు తీసుకువస్తామని, దానికి సంబంధించిన పైప్‌లైన్స్ వేస్తున్నామని, రిజర్వాయర్స్ కడుతున్నామని కూడా మంత్రి గారు చెబుతున్నారు. ఆ పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో సూటిగా చెప్పాలని నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఈ రోజున హైదరాబాదు నగర ప్రజల మీద ప్రాపర్టీ ట్యాక్సులు, రిజిష్ట్రేషన్ ట్యాక్సులు విపరీతంగా పెంచడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో దాదాపుగా 25 శాతం నగరం నుంచే వస్తున్నది. కాని హైదరాబాదు నగరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపుల విషయంలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా వివక్షత చూపిస్తున్నది. నగరానికి మూడవ దశ క్రింద త్రాగునీటి సరఫరా కోసం క్రిష్ణా వాటర్ సప్లై పేరుతో నగరంలోని చుట్టుపక్కల గ్రామాల్లో వేస్తున్న పైప్‌లైన్ల పక్కన పెద్ద పెద్ద బోర్లు వేస్తున్నారు. అందుచేత నేను ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఆ బోర్ల నుంచి వచ్చే నీళ్లను ఈ క్రిష్ణా వాటర్‌లో కలుపుతున్న పరిస్థితులను అడ్డుకోవాలని నేను మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

ఉ.9.20

బోర్లలో వచ్చే వాటర్‌లో పూర్తిగా ఫ్లోరైడ్ ఉంటుంది. ప్రభుత్వం బోర్లు వేసి ఎలా కృష్ణా వాటర్ పైప్‌లైన్‌లో కలుపుతుందో నాకు అర్థం కావడం లేదు. అది విషం . హైదరాబాదు నగరంలో అన్ని బస్తీలలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా ఉంది. అది చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో ఉంది. బట్టలు ఉతుక్కోవడానికి, ఇల్లు కడుక్కోవడానికి, ముఖం కడుక్కోవడానికి, స్నానం చేయడానికి కూడా ఉపయెగించలేని పరిస్థితిలో నీళ్లు ఉన్నాయి. హైదరాబాదు నగరంలో ఫ్లోరైడ్ కంటెంట్ బాగా పెరిగింది. మిగతా అవసరాలకు దేనికీ వాడుకోలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. కొత్తగా ప్రభుత్వం బోర్సు వేయడం లేదు. పవర్ బోర్సు పాడయ్యాయి. ప్రజలు డ్రింకింగ్ వాటర్‌కు కృష్ణా వాటర్‌పై ఆధారపడి ఉన్నారు. కృష్ణా వాటర్‌కు 18 నెలలని, ఇన్ని నిధులు అని అన్నారు. సకాలంలో పూర్తి చేయడానికి ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? గోదావరికి సంబంధించి నీటిని తీసుకురావడం కోసం నిధులు ఎంత కావాలి? ఎంత కేటాయించారు? రిజర్వాయర్ ఎంత కెపాసిటీది కడతారు? ఎంత ఖర్చు పెడతారు? అన్నిటికీ మీ ద్వారా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

SRI MOHD. VIRASAT RASOOL KHAN: Sir, the Hon'ble Minister has given a Statement that there is no scarcity of water. That itself is a misleading Statement being given to the House. There is severe scarcity of water not only in outskirts of the City but in the heart of the City. There are various reasons for scarcity of water. In the last three years…

صاحب! 2009ء میں پچھلے انتخابات ہوئے تھے، مئی کے مہینہ میں تین سال مکمل ہو رہے ہیں، ان تین سالوں میں تین ایم ڈی، واٹر ورکس کا تبادلہ ہو گیا، کوئی بھی ایم ڈی اس سیٹ پر زیادہ بیٹھنے کے لئے تیار نہیں ہے کیونکہ وہ سمجھتے ہیں کہ وہ سیٹ ایک punishment post ہے، اس لئے ہر سال میں ایک ایم ڈی کا تبادلہ ہو جاتا ہے۔ صاحب! ہم حمایت ساگر سے 23 اور عثمان ساگر سے 17، جملہ 40 ملین گیالن پانی حاصل کرتے ہیں۔ تو اب سوال یہ پیدا ہوتا ہے کہ آج حمایت ساگر اور عثمان ساگر کی حالت کیا ہے؟ صاحب! National Environmental Engineering Research Institute ایک Nagpur based institute ہے، جو CSIR مرکزی حکومت کے تحت آتا ہے، ان لوگوں نے ایک سال تک عثمان ساگر اور حمایت ساگر پر تحقیق کی۔ ان لوگوں نے چاروں موسموں کا پانی لیا، اور پورے tests کرنے کے بعد اپنی رپورٹ دی، جس سے معلوم ہوتا ہے کہ وہاں کا پانی بالکل پینے کے قابل نہیں ہے، اگر کوئی پیتا ہے تو سمجھئے کہ وہ بیماریوں کا پانی پیتا ہے، جس سے بیماریاں ہونے والی ہیں۔ دوسری بات یہ ہے کہ عثمان ساگر پنچایت راج کے علاقہ میں آتا ہے، جس کے قریب کچرا پھینکنے کی کوئی جگہ نہیں ہے، اس لئے لوگ کچرا گنڈی پیٹ میں پھینک رہے ہیں۔ ان لوگوں نے اپنی رپورٹ میں یہ بھی کہا کہ جتنے نالوں کا پانی آ کر گنڈی پیٹ میں مل رہا ہے، ان نالوں کے راستوں کو بھی بند کیا جانا چاہئے۔ انہوں نے یہ بھی کہا کہ Cleaning, fishing and clothing should be banned. صاحب! آپ کو یہ بھی معلوم ہونا چاہئے کہ کاکناڈا سے لوگ oxygen bags میں بھر کر prawns اور چھوٹی مچھلیاں گنڈی پیٹ میں ڈال رہے ہیں، اور ان کی پرورش کے لئے وہ جو دوا ڈال رہے ہیں، وہ انسانوں کے لئے انتہائی خطرناک ہے۔ اب سوال یہ ہے کہ واٹر ورکس والے ان چیزوں کو روکنے کے لئے کیا کر رہے ہیں؟ صاحب! شہر میں پانی کے connections کئی لاکھ ہیں، لیکن میٹر کے ساتھ connections بہت کم ہیں۔ اس کے علاوہ کئی میٹر ایسے ہیں جو کام نہیں کر رہے ہیں۔ ہم نے کئی بار DRC میٹنگ میں ایم ڈی، واٹر ورکس سے کہا کہ وہ unauthorized connections کو regularize کریں، اور بلوں کا one-time settlement کریں، لیکن اس سلسلہ میں بھی کوئی کام نہیں ہوا۔ آج حیدرآباد میں کئی علاقے unserved areas ہیں جہاں پانی کی لائن نہیں ہے، وہاں پر ٹینکرس کے ذریعہ پانی سربراہ کرنے کی سخت ضرورت ہے۔ جب پانی کی پمپنگ کا کام شروع ہوتا ہے، اس وقت کرنٹ بند ہو جاتا ہے۔ آج جبکہ پہلے ہی ایک دن آڑ پانی سپلائی کیا جا رہا ہے، محکمہ برقی اور محکمہ آبرسانی میں تال میل نہ ہونے کی وجہ سے لوگوں کو تین دن کے بعد ہی پانی مل پاتا ہے۔ صاحب! کرشنا واٹرس کے فیز III کو شروع کرنے کے لئے ہم تین سال سے بول رہے ہیں کہ جب تک وہ پانی شہر میں نہیں آئے گا، پانی کی قلت کا مسئلہ حل نہیں ہوگا، اس کے باوجود کچھ نہیں کیا جا رہا ہے۔ آج لوگوں کا کوئی بھی مسئلہ ہو، اخبار والے سیاست دانوں کو اس کا ذمہ دار ٹھہراتے ہیں، جیسے آج ہی کے اخبار میں ہے کہ لوگوں کو تین سو روپے کی ڈی ڈی بنانے کے باوجود بھی پانی کے ٹینکرس نہیں مل رہے ہیں، جس کے لئے سیاست دانوں کو ذمہ دار قرار دیا جا رہا ہے۔ پرانے شہر حیدرآباد میں خاص طور پر لوگوں کو پانی کی بہت قلت کا سامنا کرنا پڑ رہا ہے۔ آپ بتایئے کہ موسم گرما کے ان چار مہینوں میں آپ پانی کی قلت کے مسئلہ کو کیسے حل کریں گے۔ آج کئی بورویلس کام نہیں کر رہے ہیں۔ حکومت ہر سال

نئے بورویلس کے لئے منظوری دیا کرتی تھی، لیکن پچھلے تین سال سے ایک بھی نیا بورویل منظور نہیں کیا گیا۔ آج 90% بورویلس کام نہیں کررہے ہیں۔ صاحب! ہمارے بلدیہ کے منسٹر صاحب آج تک نہ عثمان ساگر کا دورہ کئے اور نہ ہی حمایت ساگر کا۔ صاحب! ان کو وہاں کا دورہ کرنے کے لئے بولئے تاکہ لوگوں کو وہاں پر کیا تکلیف ہے، معلوم ہوسکے۔ صاحب! آج pollution کا یہ عالم ہے کہ ہر گلی میں ڈرینج لائن اور واٹر لائن مل رہی ہے، وہاں پر پانی پیتے ہی لوگوں کو ٹائلیٹ جانا پڑتا ہے۔

جناب اسپیکر (Mr.Speaker): رسول خاں صاحب! آپ نے جو کہا ہے، منسٹر صاحب کو اس کا جواب دینے دیجئے، میں دوبارہ آپ کو موقع دوں گا۔

డా.ఎన్. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి)ః అధ్యక్షా, జంట నగరాలలో నీటి సమస్య అత్యంత తీవ్రంగా ఉంది. ఏదో కొన్ని ప్రాంతాలలో మాత్రమే ఉందని చెప్పుకొని తప్పించుకోవడం కాదు, నిజాయితీగా సమస్యను ఒప్పుకోవాలి. ఇప్పటికి కూడా గోదావరి నుండి నీళ్లు తేవడానికి ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్నారు. పార్టీలకు అతీతంగా శాసనసభ్యులందరము ముక్త కంఠంతో అది సాధ్యం కాదని ఎన్నో సార్లు చెప్పాము. 2010లో ముఖ్యమంత్రిగారికి మేమందరం లెటర్ వ్రాశాము. గోదావరి ఎల్లంపల్లి నుండి నీళ్లు కావాలంటే రు.3375 కోట్లు అవసరం అవుతుంది. కాని అది అస్యూర్డ్ వాటర్ కాదు. 25 టిఎమ్‌సిలు అక్కడ ఉంటుందని అనుకుంటున్నాము. ఇప్పటికే పైన శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేని పరిస్థితులలో జంట నగరాలలో వంద శాతం అస్యూరెన్స్ లేకుండా నీళ్లు తీసుకురాలేరు. ఇప్పటికైనా వనరులను వృథా చేయకుండా ఎల్లంపల్లి నీటిని చుట్టు ప్రక్కల ఉన్న తెలంగాణా జిల్లాలకు కేటాయించి, కృష్ణా జలాలను పూర్తిగా తీసుకురావడానికి పథకాన్ని ఏర్పాటు చేస్తారా, లేదా? కృష్ణా ఫేజ్-3 పరిశీలనలో ఉందని చెబుతున్నారు. ఇంతకంటే ప్రభుత్వ నిర్లక్ష్యం ఇంకొకటి ఉంటుందా? రాష్ట్ర రాజధాని అయినప్పటికీ మంత్రులు, అధికారులు, శాసనసభ్యులు ఉన్నప్పటికీ, కోటి జనాభా ఉన్న ప్రాంతం అయినప్పటికీ మంచినీటికి తీవ్రమైన కొరత ఉన్నప్పటికీ ఈ రోజు ఆశ్చర్యం నటిస్తుంటే సిగ్గుచేటు. ఈ రోజు నిర్థిష్టంగా ఏ దశలో ఉంది? ఫేజ్-3 ఏనాటికి పూర్తి చేస్తారు?

ఉ.9.30

కృష్ణా జలాల తరలింపు దశలు రెండు పూర్తయ్యాయి. మూడో దానికి భూసేకరణ పూర్తయింది. ఇప్పటికే రెండు దశలు పూర్తి చేసిన అనుభవం ఉంది కాబట్టి ఇపుడు తలుచుకుంటే వచ్చే వేసవికల్లా పనులు పూర్తి చేయవచ్చు. ఇప్పటికైనా ఆ ఏర్పాటు చేస్తారా? నాల్గోది, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వల్ల ఎపుడు

దుర్భిక్షం వచ్చి నీరు లేకుండా పోతుందో, ఎపుడు నీటి కొరత ఉంటుందో అప్పుడు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సక్రమంగా లేకపోవడం వల్ల మురుగునీరు తాగునీటిలో కలవడంతో అనర్థాలు జరుగుతున్నాయి. గతంలో భోలక్‌పూర్ దుర్ఘటన లాంటి సంఘటనలు మనం చూశాం. యుద్ధ ప్రాతిపదికన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వాటర్ మంచినీటితో కలవకుండా కొత్త పథకం ఏమైనా చేపడుతున్నారా? అయిదవది, మెట్రోవాటర్ సప్లై వాటర్ బోర్డు, జీహెచ్ఎంసి వేరువేరుగా పనిచేస్తున్నాయి. దేశంలో ఎక్కడా ఈ విధంగా లేదు. దీనివల్ల ఏమవుతున్నదంటే నీరున్నా సక్రమంగా పంపిణీ జరగడం లేదు. నీటి పంపిణీలో ఆ రెండు విభాగాలకు సమన్వయం కుదరడం లేదు. అయినా సరే వాటర్ సప్లై వరకు మెట్రో వాటర్ సప్లై నుంచి వేరుచేసి జీహెచ్ఎంసికి ఇచ్చినట్లయితే ఒకరి మీద ఒకరు చెప్పుకోకుండా వారి బాధ్యత వారు గుర్తించడానికి అవకాశముంది. ఆ ప్రతిపాదన ఏమైనా చేస్తారా? వాల్టా చట్టం ఈ సభ గతంలో ఆమోదించింది. హైదరాబాద్ నగరంలో ఈ సంవత్సరం 750 మి.మీ. వర్షపాతం పడింది. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి. వర్షపు నీరు మూసీలోకి వెళ్లి మరలా దిగువన కృష్ణా నదిలో కలవడంవల్ల హైదరాబాద్‌లో నీటి కొరత ఉంటున్నది. ఈ సభ ఆమోదించిన చట్టం హైదరాబాద్ నగరంలో ఎందుకు అమలు కావడం లేదు? వర్షపునీటిని సక్రమంగా వినియోగించుకోకపోవడంతో ప్రతి సారి సంక్షోభం వచ్చినపుడు గందరగోళం ఏర్పడుతుంది. ఈ సభ చట్టం చేస్తూ ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది. ఆ అధికారాన్ని మీరు ఎందుకు ఉపయోగించుకోవడం లేదు? ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన వాల్టా చట్టాన్ని అమలుచేయడం కోసం ప్రభుత్వానికి ఖర్చు కూడా లేదు. ఆ ఇంటి వారు, కాంప్లెక్స్ వారు ఖర్చు పెడతారు. హైదరాబాద్ నగరం కాంక్రీట్ జంగిల్‌లా మారిపోయి హైదరాబాద్‌లో పడిన వర్షపు నీరు మూసీలోకి వెళ్లి దిగువన కృష్ణా నదిలోకి వెళ్లిపోతుంది. నగరంలో పడుతున్న వర్షపు నీటిని వృథాగా వెళ్లకుండా ప్రతి నీటి చుక్కను వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తారా? ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో భూగర్భ జలమట్టం నాలుగైదు మీటర్ల దిగువకు పడిపోయింది. ఈ ప్రశ్నలకు నిర్దిష్టమైన హామీ కావాలి. హైదరాబాద్ నగరంలో నీటి కొరత కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మాత్రమే వచ్చింది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, హైదరాబాద్ నగరాన్ని హెచ్ఎండీఏ పరిధిలో పెట్టారు. చుట్టుపక్కల మునిసిపాలిటీలను కూడా హైదరాబాద్ నగరంలో కలిపారు. దానితో నగర జనాభా దాదాపు కోటికి చేరింది. నగరంలో తాగునీటి సమస్య ఉందని ఎప్పటినుంచో మేం చెబుతున్నాం. తెలుగుదేశం హయాంలో కృష్ణా ఫేజ్-1, ఫేజ్-2 తెచ్చాం. అప్పటినుంచి ఇప్పటిదాకా 8 సంవత్సరాలు అయినా కానీ గోదావరి నీరు తెస్తాం, గోదావరి నీరు తెస్తామంటున్నారు గానీ ఇంతవరకు తెచ్చింది లేదు. ఇపుడు మంత్రి గారు మాట్లాడుతూ 2017కు తెస్తామంటున్నారు. ఆయన సమాధానమిస్తూ, కేవలం కుత్బుల్లాపూర్, ఆల్వాల్, మల్కాజ్‌గిరి సర్కిళ్లలో మాత్రం నీటి కొరత ఉందని మిగతా చోట్ల అంతా బాగానే ఉందని చెప్పారు. ఎమ్మెల్యే క్వార్టర్లలో కూడా సక్రమంగా నీటి సరఫరా లేక శాసనసభ్యులే ఇబ్బందులు

పడుతున్నారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న ప్రాంతంలో కూడా నీరు ఇవ్వడం లేదు. 24 గంటలు కాదు కనీసం రోజుకు నాలుగు గంటలు కూడా నీరు రావడం లేదు. ఇంత దారుణమైన పరిస్థితి శాసనసభ్యులకే ఉంటే మురికివాడల్లో ఉండే పేదవారు నీరు అందుబాటులో లేకుండా ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో, ఎన్ని అవస్థలు పడుతున్నారో ప్రభుత్వానికి తెలియడం లేదు.

ఈ ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఒక్క అభివృద్ధి పని కూడా హైదరాబాద్ నగరంలో చేయలేదు. రోడ్ల వెడల్పులో గానీ, మెట్రో రైల్ విషయంలో గానీ పురోగతి లేదు. ఎంఎంటిఎస్ మొదటి దశ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా తెచ్చింది. ఇంతవరకు ఎంఎంటిఎస్ రెండో దశ ప్రారంభం గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ విధంగా తాగునీటి సమస్య హైదరాబాద్ నగరంలో ఉంటే ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హైదరాబాద్ నగరానికి ఎప్పటిలోగా నీరు ఇస్తారు? ప్రతి రోజూ నీటిసరఫరా ఎప్పటినుంచి ఇస్తారు? గతంలో హామీ ఇచ్చినట్లుగా 24 గంటలు తాగునీటి సరఫరా ఎప్పటినుంచి ఇస్తారు? కృష్ణా నీటి తరలింపు మూడో దశ, గోదావరి నీటి తరలింపు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఆ పనులను తొందరగా పూర్తి చేస్తారా, లేదా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఇ. లక్ష్మినారాయణః అధ్యక్షా, నిజామాబాద్ పట్టణానికి సంబంధించి నిధుల లేమి వల్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనుల స్థితి ప్రస్తుతం త్రిశంకు స్వర్గంలో ఉన్నట్లుగా ఉంది. ఈ సంవత్సరమైనా ఆ పనిని పూర్తి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. ఆస్తి పన్ను విషయానికొస్తే గతంలో రూ.10,000 ఉంటే దానిని ప్రస్తుతం లక్ష రూపాయలకు పెంచారు.

మిస్టర్ స్పీకర్ః లక్ష్మినారాయణ గారూ, ప్రశ్నకు అనుబంధంగా ఉపప్రశ్నలు అడగండి కానీ ఇలా వేరే ప్రశ్నలు అడగడం కరెక్ట్ కాదు.

శ్రీ ఇ. లక్ష్మినారాయణః అధ్యక్షా, నిజామాబాద్ పట్టణానికి రింగ్ రోడ్డు నిర్మాణానికి సగానికి మాత్రమే మంజూరు వచ్చింది. మిగతా సగం విషయంలో ఎప్పటిలోగా పూర్తి చేస్తారో మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): اسپیکر صاحب! حیدرآباد میں آج پانی کی حالت بہت بری ہے اور لوگوں کو پانی کی قلت کی وجہ سے بہت زیادہ پریشانی ہے۔ آپ جتنا پانی draw کر رہے ہیں، اس میں 170 mgd پانی unaccounted water ہے۔ اسی طرح سے جو leakages ہو رہے ہیں، اس کے ذمہ دار کون ہیں؟ آج جگہ جگہ پانی میں pollution آ رہا ہے۔ محکمہ آبرسانی میں کروڑوں روپئے کے پروجیکٹس کا کام کیا گیا، پرانے شہر میں reservoirs بنائے گئے، لیکن آسمان گڑھ، چنچل گوڑہ اور دیگر مقامات پر آج تک index کا کام مکمل نہیں ہوا۔ اسپیکر صاحب! بہادر پورہ میں میر عالم فلٹر بیڈس آج تک خراب پڑے ہوئے ہیں، ان کو بدلنے کے لئے بارہا نمائندگی کرنے کے باوجود بھی آج تک ان کو نہیں بدلا گیا۔ پانی میں کیڑے آنے کی وجہ سے سب لوگ متاثر ہو رہے ہیں، اور آنے والے دنوں میں حیدرآباد میں پانی کا کیا حال ہوگا، اس کا اندازہ نہیں لگایا جا سکتا۔ میری گزارش ہے کہ شہر کے MLAs کی ایک میٹنگ فوری بلائی جائے تاکہ پانی کے جتنے مسائل ہیں، ان کی یکسوئی کی جائے، کیونکہ چوطرف pollution وغیرہ کے مسائل ہیں اور آنے والے دنوں میں حالات بد سے بدتر ہونے والے ہیں۔ آج بھی حیدرآباد میں کئی علاقے unserved areas ہیں، جیسے علاقہ چندرائن گٹہ میں بنڈلہ گوڑہ وغیرہ، بارہا نمائندگی کرنے کے باوجود فنڈس کی کمی کا بہانہ بنا کر وہاں پانی کی سربراہی برابر نہیں کی جا رہی ہے۔ اسی طرح آپ leakages کا مسئلہ کیسے حل کریں گے اور 170 mgd unaccounted water کے لئے کون ذمہ دار ہے، یہ آپ کو بتانا ہوگا۔ آسمان گڑھ reservoir کے inlets کا کام تین سال سے رکا ہوا ہے۔ اسی طرح چنچل گوڑہ اور بہادر پورہ reservoirs کا کام رکا ہوا ہے۔ بالستی کھیت کے reservoir کا کام منظور ہو کر دس سال ہو گئے، ہمارے اکبرالدین اویسی صاحب کی بارہا نمائندگی کرنے کے باوجود آج تک اس کام کو آگے نہیں بڑھایا جا رہا ہے۔

جناب اسپیکر (Mr.Speaker): بلعلہ صاحب! منسٹر صاحب کو جواب دینے دیجئے، ان کا جواب آنے کے بعد آپ پھر بات کیجئے۔

I think all the City Legislators are demanding a Meeting with the Minister.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (సూర్యాపేట)ః అధ్యక్షా, మీ ద్వారా మునిసిపల్ శాఖ మంత్రి గారిని ఒక ప్రశ్న అడగదలచుకున్నాను. హైదరాబాద్ నగరంలో అనేక ప్రాంతాలలో తాగునీటి కొరత ఉన్న మాట వాస్తవమేనా అంటే కృష్ణా, మంజీరా నీటిసరఫరా వ్యవస్థద్వారా నగర చుట్టుపక్కల ప్రాంతాలు అనగా ఆల్వాల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల పరిధిలో తాగునీటి కొరత ఉందని మొదటి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఆల్వాల్‌లో మాత్రమే కాదు, గౌరవసభ్యులు చెప్పినట్లు నగరమంతా నీటి కొరత ఉంది. బంజారాహిల్స్ రోడ్ నం.12లో గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారి ఇంటి వెనకాల నేను ఉంటాను. అక్కడే నీరు సరిగా రావడం లేదు. ఇక మురికివాడలలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారి ఇంటి వెనకాల ఉంటున్న మాకు గత పదిహేను రోజుల నుంచి నీరు రావకపోవడంతో ట్యాంకర్లు తెప్పించుకున్నాం. ఇటువంటి తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారుల మీద తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అటువంటి సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం

తీసుకొంటున్న చర్యలు ఏవి అంటే తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారని చెప్పకుండా 2017 వరకు ఉన్న లోటును పూడ్చడానికి గోదావరి నుంచి 172 ఎంజిడిలు తీసుకురావడానికి పనులు చేసున్నామని 2017 వరకు పూర్తవుతాయని చెబుతున్నారు. అప్పటివరకు నగరానికి నీటి కొరత లేకుండా ఏమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలి. వేసవి రావడంతో నీటి వాడకం ఎక్కువ కావడంతో, భూగర్భ జల వినియోగం పెరగడంతో భూగర్భ జల మట్టం పడిపోయి బోర్లు ఎండిపోతున్నాయి. అటువంటి కొరతను తీర్చడానికి, భూగర్భ జలమట్టం పెరగడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాల్సిన అవసరముంది. ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. దానికి కూడా మీ ద్వారా సమాధానం చెప్పాలి. నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది కాబట్టి ఎక్కువ ట్యాంకర్లు మురికివాడలకు పంపించినట్లయితే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఉ.9.40

శ్రీమతి ఎ.ఉమా మాధవ రెడ్డి (భువనగిరి): అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో హైదరాబాద్ నగరంలో మంచినీటి కొరత ఉన్నదన్న ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు కృష్ణా ఫేజ్-1ను ఏఎంఆర్‌పి ప్రాజెక్ట్ నుంచి తీసుకురావడానికి చర్యలు తీసుకొన్నారు. అప్పటి పరిస్థితుల్లో నల్గొండ జిల్లా నుంచి నీరు తీసుకుంటున్నారు కాబట్టి భువనగిరి మునిసిపాలిటీకి కూడా మంచినీటి కొరత ఉన్నందున ఆ తరుణంలో హైదరాబాద్‌లోని సైనిక్‌పురి నుంచి భువనగిరి మునిసిపాలిటీకి నీరు ఇవ్వడం జరిగింది. అప్పుడు 5 ఎంజిడిల నీరు మంజూరైనప్పటికీ కూడా ఇప్పటివరకు 2.8 ఎంజిడిల వరకు మాత్రమే తీసుకురావడం జరిగింది. ఎందుకంటే హెచ్ఎండీఏ పరిధిలో భువనగిరి మునిసిపాలిటీని కూడా కలిపారు కాబట్టి సైనిక్‌పురి రిజర్వాయర్ నుంచి మరికొంత నీటిని కోరుతూ లేఖ రాయడంతో ముఖ్యమంత్రికి ఫైల్ పంపించారని తెలిసింది. కానీ ముఖ్యమంత్రి గారి వద్ద ఆ ఫైలు రిజెక్ట్ అయిందని తెలుస్తున్నది. ఆ విషయమై భువనగిరి పట్టణంలో ప్రజలు ధర్నా చేస్తున్నారు. కావున భువనగిరి మునిసిపాలిటీకి ఇచ్చే నీటిని పెంచమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

MS.CHRISTINE LAZRUS (Nominated): Speaker Sir, in continuation of what all the other Members have said, I also point out that there is enormous need for water in many of the Homes for Aged and Orphanages. They have to go round carrying the water. It is stated that Krishna Drinking Water Supply Project Phase.III with an estimated cost of Rs.1670.00 crores is under consideration of the Government.

Through You, I request the Government to consider this at the earliest so that all our people in Hyderabad City would have enough water.

Thank you.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవసభ్యులు కిషన్ రెడ్డి గారు కృష్ణా మూడో దశ కోసం బడ్జెట్‌లో తక్కువ కేటాయింపు చేశారు, మొత్తం రూ.16.70 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. ఈ విధంగా తక్కువ కేటాయిస్తూ ఎప్పటిలోగా పూర్తి చేయగలుగుతారని అడిగారు. కృష్ణా మూడో దశకు సంబంధించి నేను సమాధానంలో పూర్తి వివరాలు చెప్పాను. మూడో దశ చేపట్టడానికి జైకా నిధుల కోసం చూస్తున్నాం, అదే విధంగా హడ్కో నుంచి కూడా తీసుకోవడానికి పరిశీలించడం జరుగుతున్నది. దీనికి సంబంధించి ఫైనాన్షియల్‌గా ఏ ఏజెన్సీ నుంచి వయబిలిటీ ఉంటుందో దాని నుంచి తీసుకోవాలని ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పాను. పరిశీలనలో ఉందంటే దాని విషయంలో ఇంతవరకు ఏ రకమైన చర్యలు చేపట్ట లేదని కాదు. ఇంతవరకు దానికి సంబంధించి రుణం మంజూరుకు జైకా, హడ్కో ముందుకు వచ్చాయి. అలాగే ఈ రెండు ఏజెన్సీలు గానీ, ఇంకా ఏదైనా ఇతర ఏజెన్సీ నుంచి ప్రయోజనకరంగా ఉంటుందంటే ఆ విధంగా అయినా ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలియజేస్తున్నాను. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని, నిర్ధిష్టమైన కాలపరిమితి చెప్పమని పెద్దలు జయప్రకాశ్ నారాయణ గారు అడిగారు. ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. 18 నెలల కాలం అంటే ఎప్పటిలోగా చేపట్టాలని గౌరవసభ్యుల అనుమానం. ఈ సంవత్సరమే దీనిని టేకప్ చేయాలనే ప్రభుత్వం అనేక విధాల సంసిద్ధంగా ఉంది. 2014 వరకు ఈ పథకాన్ని పూర్తిచేయాలని, జంటనగర వాసులకు నీరందించాలని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది. అంతే కాదు, కృష్ణా మూడో దశకు సంబంధించి ఎక్కడా కూడా జాప్యం చేసే ఆలోచన గానీ, త్వరితగతిన పూర్తి చేయకూడదనే భావన కానీ ప్రభుత్వానికి లేదు. జంటనగర వాసులకు మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చాలా సీరియస్‌గా దీని మీద దృష్టి కేంద్రీకరించింది. అతి త్వరలోనే ఇందుకు సంబంధించిన అన్ని రకాల కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుంది.

విరాసత్ రసూల్ ఖాన్ గారు మాట్లాడుతూ, మంత్రి గారు ఆ చెరువు చూశారా, ఈ చెరువు చూశారా అని అడిగారు. నేను చేసే ప్రతి కార్యక్రమం గురించి, సందర్శన గురించి పత్రికల్లో ఫోటోలు వేయించుకొనే అలవాటు నాకు తక్కువ ఉంది. ఆ చెరువులను నేను చూశాను, వాటి గురించి నాకు అవగాహన ఉంది. నేను చాలా సంవత్సరాల నుంచి హైదరాబాద్‌లో ఉంటున్నాను. కావున సభ్యులకు ఆ అనుమానం అక్కర లేదు. నగర ప్రజలకు సక్రమంగా నీరందించే కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుంది. జలాశయాల్లో నీరు కలుషితమవుతుందని అందుకు సంబంధించి నివారణ చర్యలు సంపూర్ణంగా తీసుకొనే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుంది. గోదావరి జలాలకు సంబంధించి కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, మీరు ఎక్కడెక్కడ కార్యక్రమాలు చేస్తున్నారని, రిజర్వాయర్లు ఎక్కడ కడుతున్నారని అడిగారు. గోదావరి ప్రాజెక్టు పైప్‌లైన్ పొడవు 186 కి.మీ. ఇప్పటివరకు పైప్‌లైన్ వేసింది 70 కి.మీ. నీటిశుద్ధి ప్లాంటు పనులు మల్లారం దగ్గర ప్రగతిలో ఉన్నాయి. ఇన్‌టేక్ వెల్, పంప్‌హౌస్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. మల్లారం

దగ్గర క్లియర్ వాటర్ రిజర్వాయర్ కూడా పురోగతిలో ఉంది. గోదావరి జలాల తరలింపు ప్రాజెక్టుకు సంబంధించి మే, 2013 వరకు సమయం పొడిగింపు ఇవ్వడం జరిగింది.

ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాలు కలుషితమవుతున్నాయని, తాగేందుకు పనికివస్తాయా, లేదా అని సభ్యులు అడిగారు. దీనికి సంబంధించి తాగునీటి నిపుణుల అభిప్రాయం తీసుకొనేందుకు "నీరి" సహాయం తీసుకోవడం జరిగింది. ఆ నీరు తాగడానికి పనికివస్తుందని, కొద్దిపాటి శుద్ధితో నీటిని తాగేందుకు వినియోగించవచ్చునని, రా వాటర్ అన్ని స్టాండర్డ్స్ ప్రకారం ఉన్నదని కొద్దిపాటి ట్రీట్‌మెంట్‌తో ఆ నీటిని ఉపయోగించుకోవచ్చునని వారు నివేదిక కూడా సమర్పించారు. అదే విధంగా ఆ జలాశయాలకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేస్ట్ వాటర్ చేరుతుందని, అందువలన జలాశాయాలు కలుషితమవుతున్నాయని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వేస్ట్ వాటర్ చుట్టుపక్కల గ్రామాల నుంచి రాకుండా నిరోధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇంకా అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. చాలా తక్కువ మొత్తంలో వేస్ట్ వాటర్ చేరుతుంది కాబట్టి దానిని పూర్తి స్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ రెండు జలాశయాల్లో ప్రస్తుతమున్న నీటి నిల్వల లభ్యత ప్రస్తుత సంవత్సరం మే నెల వరకు ఉంది. తరవాత జూలై వరకు పంపింగ్ ద్వారా వాడుకోవడానికి వీలుంది. ప్రశ్నలో కొంత మంది గౌరవసభ్యులు కొన్ని అనుబంధ ప్రశ్నలు లేవనెత్తారు. హైదరాబాద్ నగరంలో నీటికి ఇబ్బంది లేదని నేను చెప్పలేదు. జిహెచ్ఎంసి కోర్ పరిధిలో గాక పెరిఫెరల్ ఏరియాలో నీటి కొరత ఎక్కువగా ఉందని, శివారు ప్రాంతాలలో అనగా మంజీరా నీరు, కృష్ణా నీరు సరఫరా చేస్తున్న ప్రాంతాలలోని చివరి ప్రాంతాలలో మరింత ఎక్కువగా నీటి ఎద్దడి ఉందని ఫోకస్ చేసి చెప్పాను గానీ, నీటి కొరత లేదని గానీ, నీటికి ఇబ్బంది లేదని గానీ ఎక్కడా చెప్పలేదు. దయచేసి గౌరవసభ్యులు ఆ విషయాన్ని గుర్తించాలని కోరుతున్నాను. జంటనగరాల నీటి అవసరాలకు సంబంధించి ఇప్పటివరకు నాలుగు రిజర్వాయర్లు ఉంటే రెండు రిజర్వాయర్ల పనులు పురోగతిలో ఉన్నాయి. మిగిలిన రెండు రిజర్వాయర్లకు భూసేకరణ పనులు ప్రారంభించడం జరిగింది.

(ఎంఐఎం సభ్యులు శ్రీ విరాసత్ రసూల్ ఖాన్, శ్రీ మహమ్మద్ బలాల నుంచి అంతరాయం)

ఈ విషయమై సభ్యులు ఆందోళన చెందాల్సిన పని లేదు. గోదావరి జలాలను నగరానికి తరలిస్తున్నా కూడా కృష్ణా మూడో దశ పనులు తీసుకురావడం జరుగుతుంది. ప్రభుత్వం 2014 చివరి నాటికి ఆ ప్రాజెక్టును పూర్తిచేయాలనే కృతనిశ్చయంతో ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. వారు అడిగారు కాబట్టి గోదావరి జలాల తరలింపు గురించి చెప్పాను. వారు ఆ విషయం అడగకపోతే గోదావరి జలాల గురించి చెప్పాల్సిన పని లేదు. కృష్ణా నీటితో హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలు పూర్తిగా తీరతాయా అంటే తీరవు. అందుకోసం 2017 నాటికి లెక్కించి మనకు రెండు పథకాలూ అవసరం కాబట్టి కృష్ణా మూడో దశ పనులు త్వరితగతిన ప్రారంభించాలనే

ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉంది. కావున ఈ విషయమ్మై సభ్యులు ఆందోళన చెందాల్సిన పని లేదు. ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ, కృష్ణా మొదటి, రెండవ దశ పనులు వారి ప్రభుత్వ కాలంలో చేశామని చెప్పారు. ఎవరు ప్రారంభించినా, ఎవరు పూర్తి చేసినా కృష్ణా మూడో దశ ప్రారంభించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది, ఖచ్చితంగా తీసుకురావడం జరుగుతుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.9.50

MR. SPEAKER: Minister garu, why don't you call for a Meeting of all the City Legislators on this issue?

SRI AHMED BIN ABDULLAH BALALA: Sir, the Hon'ble Minister has not replied about bringing the IIIrd Phase of Krishna waters to Hyderabad. He has mentioned only about Godavari waters.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

MR. SPEAKER: Minister will give an Assurance that he would call for a Meeting of all the City Legislators on this issue.

(MIM MEMBERS TROOPED INTO THE WELL OF THE HOUSE PICKING UP ARGUMENT WITH MR. SPEAKER)

MR. SPEAKER: Minister garu, they want a positive assurance of full-fledged Review Meeting by you. All the Members want a full-fledged Review Meeting to be held by you at the earliest. They want an Assurance from you on behalf of the Government.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, మీరు ఆదేశించినట్లుగా రేపు సమావేశం పెట్టమనంటే రేపే పూర్తిస్థాయిలో సమావేశం పెడతాము.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

MR. SPEAKER: Tomorrow itself you will have a Review Meeting on this. Tomorrow itself, you can have a Review Meeting on this. All the Hon'ble Members will be called for Meeting.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, we are not able to understand what the Hon'ble Minister is telling. People are losing their lives due to water pollution today, and the Minister wants a time of 18 months to complete the works. Bore-wells are not functioning.

MR. SPEAKER: I think it is a very positive Assurance given by the Minister. You must leave it at that.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

Please co-operate. Realizing the importance of this issue, the Chair has directed the Government to hold a Review Meeting with Water Works and all the Members of Hyderabad City will be called for Meeting. Whatever contribution you have to make you can.

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, this is not our personal problem. This is a problem of the entire House.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

MR.SPEAKER: I request all the Members to please go back.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

With all the Officials of HMDA, GHMC as well as Water Works, all the Members of Hyderabad City can sit with the Minister and have a Discussion.

SRI AHMED BIN ABDULLAH BALALA: Sir, already meetings were convened in the past. They are not attending to even the minor works on account of paucity of funds.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

MR. SPEAKER: Any issue you can bring it to the notice of the Government. They will have a Review Meeting tomorrow itself. You will have full-fledged Meeting.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

SRI MOHD.VIRASAT RASOOL KHAN: Sir, you can ask the Hon'ble Minister. We have been requesting to expedite the work of the filter beds, but the same has not been completed till today. Special funds are required to be given to the Water Works Department.

MR. SPEAKER: You must leave it at that.

(INTERRUPTIONS OF MIM MEMBERS)

I am trying to resolve the problem. All that I am saying is that tomorrow we will have a detailed Review Meeting. Hon'ble Minister will conduct a detailed Review.

SRI AHMED BIN ABDULLAH BALALA: Sir, there are no funds with the Department.

MR.SPEAKER: That can be discussed in the Meeting. That should be discussed in the Meeting.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డిః అధ్యక్షా, 5 రోజుల క్రితం తమరిచ్చిన ఆదేశాల ప్రకారం గౌరవ సభ్యులతో సమావేశం పెట్టడం జరిగింది. సమావేశంలో సభ్యులు వ్యక్తపరిచిన విషయాలు కూడా అధికారులు పరిగణనలోకి తీసుకుని, అడిషనల్ వాటర్ రిసోర్సెస్‌కు సంబంధించి ఏవిధంగా అడిషనల్ ట్యాంక్స్ పెట్టాలనే విషయాన్ని, అలాగే కొత్తగా బోర్‌వెల్స్ వేసే విషయాన్ని సమావేశంలో చర్చించాము. తమరిచ్చిన ఆదేశాల మేరకు ఇప్పటికీ కూడా ఈ విషయాల మీద సంపూర్ణమైన సమాచారం కావాలంటే ఖచ్చితంగా నేను సమావేశాన్ని ఏర్పాటు చేస్తాను. దానికి సంబంధించి వాళ్లను సూచనలివ్వమనండి, ఖచ్చితంగా వాటిని పాటించేందుకు మేం సిద్ధంగా వున్నాము.

ఉ.10.00

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): صاحب! منسٹر صاحب اپنے چیمبر میں بلا کر میٹنگ کرتے ہیں، لیکن وہاں پر ایک مسئلہ بھی حل نہیں ہوتا، کیونکہ ان کے پاس فنڈس ہی نہیں ہیں، جس کی وجہ سے وہ ایک کام بھی نہیں کرپا رہے ہیں۔ ان کا ایک ایک A.E. چار چار علاقوں کی نگرانی کر رہا ہے۔

جناب محمد معظم خاں (Sri Mohd.Moazam Khan): صاحب! کیا ہمارے پاس سب لوگ مرجانے کے بعد آپ ہم کو بولنے کا موقع دیں گے؟ صاحب! منسٹر صاحب کو کام مکمل کرنے کے لئے 18 مہینے کا وقت چاہئے۔

MR.SPEAKER: I think that is enough. Leave it at that. Yes, now please go back to your seats.

(INTERRRUPTIONS CONTINUED)

The Chair has directed the Minister to have a full fledged meeting tomorrow itself with all the Members of the City. You can discuss with him. Now, I will give mike to Rasool Khan Saheb. It is almost 45 minutes since we have taken up this question.

(INTERRUPTIONS)

جناب محمد وراثت رسول خاں (Sri Mohd.Virasat Rasool Khan): صاحب! آج سب سے اہم مسئلہ پانی کا ہے۔ پانی کے بغیر زندگی نہیں گزاری جاسکتی۔ صاحب! کیا آپ جان نکل جانے کے بعد Action Plan بنائیں گے؟ آج عثمان ساگر میں کچھ بھی پانی نہیں ہے۔

جناب اسپیکر (Mr.Speaker): ہم پانی کی قلت کو دور کرنے کے لئے پوری کوشش کرر ہے ہیں۔ منسٹر صاحب نے آپ کو بتایا ہے کہ اس سلسلہ میں سارے کام چل رہے ہیں۔

We are trying to come out with a solution. Tomorrow you can have a full fledged review. Any other issues you want to raise in the meeting with the Hon'ble Minister, you can.

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): اسپیکر صاحب! ہر سال موسمِ گرما کی آمد سے پہلے حکومت اس تعلق سے ایک ایکشن پلان بناتی ہے تاکہ موسمِ گرما میں لوگوں کو پانی کی قلت کا سامنا نہ کرنا پڑے۔ لیکن اس سال گرما کا موسم شروع ہونے کے باوجود ابھی تک کوئی پلاننگ نہیں کی گئی ہے۔ آج سب سے بڑا مسئلہ حکومت کی جانب سے پاور شٹ ڈاؤن کا ہے، جس کی وجہ سے پورے شہر میں، اور خاص طور پر پرانے شہر میں لوگوں کو پانی بالکل نہیں مل رہا ہے۔ محکمہ برقی والے واٹر ورکس والوں سے بات چیت کرکے وقت کا تعین کرتے تاکہ پانی کی سربراہی کے سلسلہ میں لوگوں کو دشواری نہ ہوتی۔ جب پاور شٹ ڈاؤن ہوتا ہے، تو پانی کی پمپنگ بند ہو جاتی ہے، پھر تین دن کے بعد پانی آتا ہے، جبکہ آج ایک دن آڑ لوگوں کو پانی مل رہا ہے، اس طرح سے محکمہ برقی اور محکمہ آبرسانی والوں میں کوئی تال میل نہیں ہے۔ آج بھی پرانے شہر کے بہت سارے علاقے ایسے ہیں جو unserved areas ہیں جہاں آبرسانی کی کوئی لائن نہیں ہے۔ اس تعلق سے ہم نے لاکھوں روپے کی کئی تجاویز دیں جو ایم ڈی، واٹر ورکس کے پاس رکھی ہوئی ہیں، جو فنڈس نہ ہونے کی وجہ سے زیر التواء ہیں۔ اسی طرح سے pollution کا جو مسئلہ ہے، اس سلسلہ میں حکومت کے احکامات ہیں کہ priority basis پر ان کو attend کیا جائے، لیکن کورنٹی دواخانہ میں آج pollution کے کئی مریض admit کئے گئے ہیں، جن کا فنڈس نہ ہونے کی وجہ سے علاج نہیں ہو پا رہا ہے۔ اسی طرح سے بہادر پورہ علاقہ میں واٹر پائپ لائن ڈال کر آٹھ مہینے ہو چکے ہیں، لیکن وہاں پر جنکشن کا کام ابھی باقی ہے، اگر وہ کام پورا ہو جائے تو بنڈلہ گوڑہ، عثمان باغ اور اطراف کے علاقوں کے پانچ ہزار گھروں کو پانی مل سکتا ہے، لیکن وہاں عوام کے مسائل سے نہ جی ایم کو دلچسپی ہے اور نہ ہی سی جی ایم کو۔ ہم کو اسپیکر کے پوڈیم تک آنے کا کوئی شوق نہیں ہے، لیکن مجبوراً وہاں تک آنا پڑتا ہے۔ عوام کو پانی سربراہ کرنا حکومت کی ذمہ داری ہے، اس کے لئے ہم ہر طرح کا احتجاج کرنے کے لئے تیار ہیں۔ اسی طرح سے میر عالم فلٹر کی صفائی کے لئے ہم ایک سال سے کوشش کر رہے ہیں، ہم نے وہاں پر دھرنا بھی دیا تھا، اس سے پہلے کے ایم ڈی نے اس کام کے کرنے کا وعدہ کیا تھا، لیکن آج تک نہ میر عالم فلٹر صاف ہوا اور نہ آصف نگر اور شیخ پیٹ کے فلٹرس صاف ہوئے۔ اسی طرح بالسیٹی کھیت کے واٹر ٹینک کی دس سال پرانی تجویز کو منظوری ملی، لیکن revised estimate کا بہانہ بنا کر اس کام کی آج تک تکمیل نہیں کی گئی۔ ہمارا مطالبہ یہی ہے کہ آپ موسمِ گرما میں لوگوں کو صحیح مقدار میں پانی سربراہ کیجئے۔ پاور شٹ ڈاؤن کے سلسلہ میں محکمہ برقی اور محکمہ آبرسانی میں تال میل ہونا چاہئے۔ آج بنڈلہ گوڑہ، بارکس وغیرہ علاقوں میں پانی کی قلت کی وجہ سے لوگوں کو کافی دشواری ہو رہی ہے۔ ایسے ہی پہاڑی شریف درگاہ کو ہزاروں لوگ آتے ہیں، لیکن وہاں پر پانی کا کوئی انتظام نہیں ہے، وہاں پاکٹوں میں پانی بیچا جا رہا ہے۔ بارکس اور بابا نگر علاقوں کے لوگوں کو پانی کی تکلیف ہو رہی ہے۔ کئی مرتبہ ایم ڈی، واٹر ورکس کو شکایت کی گئی، وقتی طور پر وہ متحرک ہو جاتے ہیں، لیکن پھر ٹھنڈے پڑ جاتے ہیں۔ میرا مطالبہ یہی ہے کہ پرانے شہر میں جہاں بھی پانی کی قلت ہے، اس مسئلہ کو فوری حل کیا جائے، جہاں پر پانی کی لائن ڈالی جا چکی ہے، وہاں اس کے ذریعہ پانی سپلائی کیا جائے، فی الوقت pollution سے جو لوگ متاثر ہیں، ان کا مسئلہ کا حل نکالا جائے، خراب بورویلس کی مرمت کی جائے، نئے بورویلس کی منظوری دی جائے، جہاں پانی کی لائن نہیں ہے، وہاں ٹینکروں کے ذریعہ پانی کا انتظام کیا جائے۔ پرانے شہر میں ایک دن آڑ، دو گھنٹے پانی سربراہ

کیا جاتا ہے۔ محکمہ برقی اور محکمہ آبرسانی کے تال میل کے ذریعہ پانی کی سربراہی کے اقدامات کئے جائیں تاکہ لوگ متاثر نہ ہوں۔ پورے مسائل کے لئے بنیادی ضرورت آج فنڈس کی ہے، حکومت کو چاہئے کہ وہ اس مسئلہ کو سنجیدگی کے ساتھ لے اور زیادہ سے زیادہ فنڈس جاری کرے تاکہ ایک بڑے مسئلہ کی یکسوئی ہو سکے اور عوام کو اس سلسلہ میں سکون مل سکے۔ واٹر ورکس کے گتہ دار کل سے ہڑتال پر جا رہے ہیں، حکومت ان سے صحیح طریقہ سے کام لیتی ہے، لیکن وقت پر ان کے بلس ادا نہیں کرتی۔ اگر ان کے ذریعہ ہونے والے کام رک جائیں تو عوام کا بہت نقصان ہوگا۔ اس مسئلہ پر بھی حکومت کو چاہئے کہ وہ توجہ کرے۔

శ్రీ జి. కిషన్‌రెడ్డిః అధ్యక్షా, హైదరాబాదులో నీటి సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించడం లేదు. ఈ సమస్య ఈ రోజు అని చెప్పడం లేదు. గత 5 సంవత్సరాలుగా హైదరాబాదులోని శాసన సభ్యులం అందరం కూడా పార్టీలకు అతీతంగా ఈ ప్రభుత్వానికి చెబుతున్నాం. కృష్ణా వాటర్ గురించి మాట్లాడుతూ ఇంకా రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అంటున్నారు. బడ్జెట్ కేటాయింపులు రూ.1,45,000 కోట్లు ఉంటే, రూ.1600 కోట్లు ఎందుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరపలేదని అంటున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, తరువాత ఫైనాన్షియల్ ఎన్‌క్లోజర్ చేసుకోవచ్చు. ఈ రోజు కృష్ణా వాటర్‌కు సంబంధించి హడ్కో సిద్ధంగా వుందని చెప్పారు, జైకో సిబ్బంది సిద్ధంగా వున్నారు. అయినా కూడా ఎందుకు పూర్తి చేయడం లేదు, ఎందుకు ఆలస్యం చేస్తున్నారని మీ ద్వారా అడుగుతున్నాను.

ఈ రోజు హైదరాబాదు నగరంలో అర్ధగంట కూడా నీళ్లు రావడంలేదు. కొన్ని బస్తీల్లో మూడు రోజులకొకసారి, నాలుగు రోజుల కొకసారి కూడా నీళ్లు రాని పరిస్థితి వుంది. ఈ రోజు హైదరాబాదు సిటీ నడిబొడ్డునే పరిస్థితి ఈ విధంగా వుంది. ప్రభుత్వం మాటలతో మభ్యపెడుతోంది. మాటలతో నీళ్లు రావు. కాబట్టి, ఈ రోజు ఎలా వున్నదంటే వాటర్ వర్క్స్ డిపార్టుమెంటును మేం అడుగుతున్నాం. వాటర్ వర్క్స్ డిపార్టుమెంటులో పనిచేసే సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో వున్నది. ఏ రకంగా సమస్యను పరిష్కారం చేస్తారు? ఎయిర్‌టెక్ మెషీన్ కొందామంటే ఈ ప్రభుత్వం దగ్గర డబ్బుల్లేవు. ఈ ప్రభుత్వం రూ.1,45,000 కోట్ల బడ్జెట్‌లో హైదరాబాదు నగరానికి కేటాయింపులు చేయాలి. నిధులు లేకుండా డ్రైనేజీలు ఏ రకంగా క్లీన్ చేస్తారు, ఏ రకంగా కొత్త పైప్‌లైన్లు వేస్తారు? కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేయాలి. కేవలం మాతో మీటింగ్‌లు పెడితే నగరానికి నీళ్లు రావు. ప్రభుత్వం చిత్తశుద్ధితో వుండి, ముఖ్యమంత్రి గారి సమక్షంలో మీటింగ్ పెట్టి ఈ రోజు దీనికి సంబంధించిన నిధులు కేటాయింపు చేయాల్సిన అవసరముంది. ఈ రోజు డబ్బులు కావాలని అడుగుతున్నాము, మీటింగ్‌లు కాదు. హైదరాబాదు నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వాటర్ వర్క్స్ డిపార్టుమెంటుకు కావాల్సిన నిధులు కేటాయించాలి. నిధుల కేటాయింపులు చేయకుండా ఇప్పటికే అనేకమార్లు మీటింగ్‌లు పెట్టారు. మీటింగ్‌లతో సమస్యలు పరిష్కారం కావు. కాబట్టి ప్రభుత్వం దానికి సిద్ధంగా వుందా అని అడుగుతున్నాను. మీరొక్కసారి సభా రికార్డులు చూడండి అధ్యక్షా. ఎన్నిసార్లు మేం మాట్లాడామో.

ఇప్పటికీ కూడా చెబుతున్నాను. ప్రభుత్వం పూనుకుంటే ఈ కృష్ణా థర్డ్ ఫేజ్‌ను యుద్ధప్రాతిపదికపై ఎనిమిది నెలల్లో పూర్తి చేయొచ్చు. ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తుందనంటే 2015, 2016 నాటికి కూడా కృష్ణా వాటర్ రాదు. మాకు బాగా అనుభవం. కాబట్టి, ఈ విషయం ఆలోచన చేయాలి.

అదే విధంగా గోదావరి నదీ జలాలకు సంబంధించిన పనులు కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. దానికి సంబంధించిన కేటాయింపులు లేవు. కృష్ణా జలాలకు సంబంధించి ఇప్పుడు రూ.30 కోట్లు కన్సల్టెంట్స్ కోసం ఇచ్చారు. కాబట్టి ఇది పరిష్కారం కాదు. అందుకనే మేం కోరేది ఒక్కటే. ఈ హైదరాబాదుకు సంబంధించి డ్రైనేజీలు క్లీన్ చేయడం లేదు. బస్తీల్లో ఎక్కడికిపోయినా... మీలాంటి పెద్దవాళ్లు వుండే బంజారాహిల్స్‌లో కూడా డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతోంది. అక్కడే పరిస్థితి అట్లా వుంటే, మా పేద ప్రజలు వుండే బస్తీల్లో ఏ రకంగా వుంటుందనేది ఆలోచన చేయండి అధ్యక్షా.

ఉ. 10.10

డ్రైనేజీ విపరీతంగా ఫ్లో అవుతుంది, సిబ్బంది చాలా మంది రిటైర్ అయిపోయారు. రిటైర్ అయిన వారి ప్లేస్‌లో క్రొత్తవాళ్లను నియమించడం లేదు. డ్రైనేజీ క్లియర్ చేయడానికి మనుషులు లేరు, మెషిన్స్ లేవు. ఏ రకంగా ఈ సమస్య పరిష్కారమవుతుందో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరముంది. మీటింగులతో సమస్య పరిష్కారం కాదు. తమరి ద్వారా స్పష్టమైన హామీని ఇవ్వాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, మంత్రిగారు చెబుతూ, 2014 లోపల కృష్ణా ఫేజ్-3 తెస్తామంటున్నారు. నిధులేమి కేటాయించలేదు. కేంద్రంలో కూడా వారి ప్రభుత్వమే ఉంది. భారతదేశంలో మహానగరాలుగా ఉన్న అయిదింటిలో హైదరాబాదు ఒకటి. అటు బాంబే, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై వాళ్లు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకొని, ఎక్కడెక్కడి నుండో నీళ్లు తీసుకుపోతుంటే.. మనకి మన రాష్ట్రం నుంచి నీళ్లు తెచ్చుకోవడానికి, ఈ ప్రభుత్వం ఎందుకు మీనమేషాలు లెక్కిస్తుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చుకొని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కూడా దాదాపు పద్నాలుగు పదిహేను లక్షల కోట్లకు వెళ్లిపోయింది. మన బడ్జెట్ రూ.1,45,000 కోట్లకు వచ్చింది. అయినా దాదాపు కోటి మంది జనాభా నివసించే ఈ హైదరాబాదు నగరానికి ఎందుకు వీళ్లు ప్రాధాన్యతను ఇవ్వడం లేదు? ట్యాక్స్‌లేమో ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండింతలు, మూడింతలు చేసేశారు. ట్యాక్స్‌లు విపరీతంగా పెంచేశారు. కాళీ స్థలాల మీద కూడా పన్నులు వేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పోయింది. వర్షం వస్తే మనుషులు చచ్చిపోతున్నారు. ఆ విధంగా డ్రైనేజీ వ్యవస్థ లేదు, డ్రికింగ్ వాటర్ సప్లై లేదు. మూడు నాలుగు రోజులకు ఒకసారి కూడా నీళ్లివ్వలేని దుస్థితిలో ఉంది. ఎనిమిది సంవత్సరాలుగా హైదరాబాదును పూర్తిగా

నెగ్లెక్ట్ చేశారు. సంవత్సరం లోపు నీళ్లు తీసుకురావాలంటే ఇప్పటి వరకు టెండర్లను కూడా మీరు పిలవలేదు. ప్రాసెస్ ఇంకా ప్రారంభం కాలేదు. రెండేళ్లలోపు మంత్రి గారు ఏ విధంగా పూర్తి చేస్తారు? దానికేమైనా బడ్జెట్ కేటాయించారా? టెండర్ పిలిచారా? ఏజన్సీని గుర్తించారా? ఏమీ లేదు. గోదావరి నీళ్ల విషయంలో 2017 అంటారు. ఇప్పటికే ఫేజ్-3ని పూర్తి చేసుంటే, అదనంగా గోదావరి నీళ్లను తెచ్చుకునే వాళ్లం. హైదరాబాదులో ప్రతి సంవత్సరం 10 శాతం జనాభా పెరుగుతూనే ఉంది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజి వ్యవస్థను, రోడ్లు వ్యవస్థను, డ్రింకింగ్ వాటర్ వ్యవస్థను మీరు పెంచుతున్నారా? ఆ విషయంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతోంది. రెండు సంవత్సరాలు కాదు ఒక్క సంవత్సరం లోపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి లేదా వరల్డ్ బ్యాంక్ నుండి ఎయిడ్ తీసుకువచ్చి దీనిని పూర్తి చేయడానికి మీరు ఏ విధమైన ప్రయత్నాలు చేస్తున్నారో చెప్పాల్సిందిగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ ః అధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు. ముల్లుకర్రతో పొడిచి ప్రభుత్వాన్ని కొంచెం నిద్రలేపే ప్రయత్నం చేశారు. కానీ అధ్యక్షా, ఇది సమీక్షా సమావేశాల సమస్య కాదు. ఈ సభకు ప్రభుత్వం జవాబుదారి. ఇంతకంటే ప్రభుత్వ నిర్లక్ష్యము, వైఫల్యము, అసమర్థత మరెక్కడా కనిపించదు. ఏళ్ల తరబడి కృష్ణా ఫేజ్-3 గురించి మాట్లాడుతున్నాం. 2010లో ఈ శాసన సభ వచ్చిన తర్వాత పార్టీలకు అతీతంగా 24 మంది సభ్యులం కూర్చొని ఏకాగ్రీవంగా కృష్ణా ఫేజ్-3ని వెంటనే చేపట్టకపోతే నగరం నాశనమవుతుందని 2010లో ఆ నాటి ముఖ్యమంత్రి గారికి రాశాము. గతంలో ఫేజ్-1, ఫేజ్-2 కేవలం 15 నెలల్లో పూర్తయ్యాయి. ఇప్పుడు మంత్రిగారు ఏమంటున్నారు అధ్యక్షా.. ఎంత బాధ్యతారాహిత్యం అధ్యక్షా.. ఇప్పుడు మనం 2012 మార్చిలో ఉన్నాం, ఆయన చెప్పేది 2014 చివరికి, అంటే ఇప్పటికీ కూడా 24 + 9 = 33 నెలలు పడుతుందని చెబుతున్నారు. ఈ రోజు ప్రారంభిస్తే 15 నెలల్లో పూర్తి కావాల్సిన పథకం, 24 నెలల నుండి 36 నెలల నుండి మేమంతా గొడవ చేస్తుంటే, ఇప్పటికీ కూడా 2014 చివరి నాటికి చేస్తామని సభలో చెబుతున్నారు. సమీక్షతో తీరదా? ఈ ప్రభుత్వానికి కనీస బాధ్యత ఉన్నదా? తమరి ద్వారా నేను మంత్రి గారిని, సభను కోరుతున్నాను. ఈ రోజు ఎట్టి పరిస్థితుల్లోనూ వెంటనే చేపట్టి 2013వ సంవత్సరం జూన్, జులై వరకు 15 మాసాల్లో పూర్తి చేస్తామనే నిర్థిష్టమైనా హామీ కావాలి చర్య కావాలి, మాటలతో మంచి నీళ్లు రావు. నేను సాధారణంగా ఆగ్రహం తెచ్చుకోను అధ్యక్షా. ఈ రోజు ఇక్కడ అపోజిషన్ అని కాదు, హైదరాబాద్. ట్రెజరీ బెంచీల్లో ఉన్న మంత్రులను అడగండి.

MR.SPEAKER: You can give very positive inputs in the meeting.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ ః లేదు అధ్యక్షా. ఇన్‌పుట్స్ ఇప్పటికీ నేను కిషన్‌రెడ్డిగారు, ఎంఐఎం సభ్యులు చాలాసార్లు ఇచ్చాము. సభలో ఉన్న హైదరాబాద్ ప్రాంతానికి సంబంధించి మంత్రులను అడగండి. ఎంత బాధాకరంగా ఉందో, దానం నాగేందర్ గారిని గానీ, ముఖేష్ గౌడ్ గారిని గాని అడగండి. కాకపోతే పాపం వారు అధికారపక్షంలో ఉన్నారు కాబట్టి మాట్లాడలేకపోతున్నారు. ఇది పార్టీలకు అతీతమైన సమస్య. ప్రభుత్వ నేర సమాన నిర్లక్ష్యం. గోదావరిని గూర్చి, ఎందుకు ఆ పథకం అసంబద్ధమైనదో స్పష్టంగా వివరిస్తూ ప్రభుత్వానికి ఎన్నోసార్లు చెప్పాము. అక్కడ రిజర్వాయర్ 23 టిఎంసీలు అధ్యక్షా.. 75 పర్సెంట్ డిపెండ్‌బులిటీ.. ప్రపంచంలో ఎక్కడైనా ఒక మహానగరానికి మంచి నీళ్లు 75 పర్సెంటు డిపెండ్‌బులిటీతో టేకప్ చేస్తారా? ఇరిగేషన్ సాధ్యమవుతుంది. 75 పర్సెంట్ డిపెండ్‌బులిటీతో అంటే .. నాలుగేళ్లలో ఒక ఏడాది నీళ్లు రాకపోయినప్పటికీ గోదావరి నీళ్లు మేము తెస్తామంటే.. ఈ నగరాన్ని నరకం చేయాలనా? ఈ నగరం మొత్తాన్ని దాహార్తికి బలి చేయాలనా?

కనీసం అయిదు టిఎంసీలు రావాలంటే 95 పర్సెంట్ డిపెండబులిటీ. హండ్రెడ్ పర్సెంట్ డిపెండ్‌బులిటీ జీరో. Zero water with hundred percent dependability. ఏమి గోదావరి అధ్యక్షా? మనం ఏం మాట్లాడుతున్నాం? కృష్ణాను తీసుకురండయ్యా అంటే.. పదిహేను పదహారు వందల కోట్లతో వెంటనే వచ్చే పథకాన్ని ఇన్నేళ్ల నుండి తాత్సారం చేసి, ఈ రోజుకు కూడా ఇంకా 33 నెలలు, 36 నెలలు, అంటుంటే – సరే ఇంకో పదేళ్లకు చేయండి, నగరాన్ని నరకం చేసేయండి, ఎడారి చేసిపారేయండి. జనాన్నంతా హైదరాబాద్ నుండి పంపించేద్దాం. ఎంత సిగ్గుచేటు అధ్యక్షా.

అధ్యక్షా, నిర్థిష్టంగా వారిని అడుగుతున్నాను. జీహెచ్ఎంసీకి వాటర్ సప్లై బోర్డుకు మధ్య బోలెడు తగాదాలున్నాయి. పనులు జరగడం లేదు. కనీసం ఇప్పటికైనా సమన్వయం కోసం ఏర్పాట్లు చేయండంటే, సమన్వయం కోసం ఏమి చేస్తారనే సమాధానం కూడా లేదు. వాల్టా చట్టం ఉన్నది. ఈ సభే ఆ చట్టాన్ని చేసింది. ఇప్పటికీ ఆలస్యంగానైనా సరే, అరే.. వర్షం కొంచెం తగ్గితే, ఒక్క యాడాది కొంచెం దుర్భిక్షం వస్తే, పది మీటర్లకు ఇరవై మీటర్లు వెళ్లిపోతుంది. 1200 అడుగుల వరకు ఇక్కడ నీళ్లు రావడం లేదు. ఇప్పటికైనా కనీసం వాల్టా చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి, భూగర్భ జలాలు సరిగ్గా వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తామని చెప్పడానికి కూడా నోరు నొప్పా అధ్యక్షా.. ప్రభుత్వం ఎందుకు ఉన్నది?

ఈ రోజు మాత్రం నేను చాలా బాధపడుతున్నాను. ఇది ఆషామాషీగా తీసుకోవద్దు. మాలాంటి వాళ్లం కూడా సభను రసాభాసా చేస్తే తప్పు, బయటికి వెళ్లి ఉద్యమాలు చేస్తే తప్పు, హింసాత్మకంగా ఉంటే తప్పు, బూతులు తిడితే తప్పు ....

MR.SPEAKER: Why are you getting so agitated? We will work out a solution. The idea is to work out a solution which will benefit all of us.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ ః లేదు అధ్యక్షా, ఇది అత్యంత తీవ్రమైన సమస్య. ఇంత ఆలస్యమైనా కూడా ఒక్క క్షమాపణ, ఇప్పటికైనా 2013 మధ్యకల్లా పూర్తి చేస్తామనే హామీని ఎక్స్‌పెక్ట్ చేస్తే, 2014 చివరికంటే ఎట్లా?

శ్రీ ఎం.మహీధరరెడ్డి ః అధ్యక్షా, రెయిన్ వాటర్ హార్వెస్ట్ అనేది కంపల్‌సరీ ప్రోవిజన్ ఉంది. ఇది బిల్డింగ్ ప్లాన్స్‌కి గానీ, శాంక్షన్ ఆఫ్ బిల్డింగ్స్‌కి గానీ లేకపోతే వాటర్ కనెక్షన్‌కి గానీ దానికి సంబంధించి కంపల్‌సరీ. అది ప్రొవిజన్ పెట్టుంది.

(అంతరాయం)

కచ్చితంగా సభ్యులు చెప్పిన విషయాలను పరిశీలించడం జరుగుతుంది. అది ఎక్కడ లోపం ఉంటే, అక్కడ ఆ లోపాన్ని సరిదిద్దడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. రెండవది, ఎందుకనో గౌరవ సభ్యులు జయప్రకాశ్ నారాయణ్ గారు కొన్ని పదాలు .. బహుశా ఎందుకు వాడారో అర్థం కావడం లేదు. బాధ్యత కలిగిన ప్రభుత్వం కాబట్టే, చెప్పిన సమాధానం.. మనం ఏదైతే ఈ హౌసుకు అష్యూరెన్స్ ఇస్తామో.. ఆ అష్యూరెన్స్‌కు కట్టుబడి, ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా ఉంటేనే మనం చేప్పాలనే భావనతో నేను ఆ కాల పరిమితిని చెప్పడం జరిగింది. అంతే గానీ నెలలు, రోజులు లెక్కించి చెప్పిన కార్యక్రమం కాదు.

ఇప్పటికే తమరి ద్వారా నేను సభ్యులందరి దృష్టికి తీసుకువచ్చాను. ఇప్పటికే దీనికి సంబంధించి హడ్కో వారితోనూ జైకా వారితో, ఇన్ ప్రిన్సిపల్ వారిద్దరు ఈ యొక్క లోన్ కాంపోనెంట్ ఇవ్వ డానికి ముందుకు రావడం జరిగింది. దీనిని త్వరితగతిన వెనువెంటనే మొదలు పెట్టడానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఇది బడ్జెట్‌లో కేటాయింపులకు సంబంధించిన విషయం కాదు. కృష్ణా వాటర్‌కి సంబంధించి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎట్టి పరిస్థితుల్లో ఎంత వీలైతే అంత త్వరగా, అది ఒక డెడ్ లైన్ క్రింద పెట్టుకున్నామే గానీ, ఆ రోజుకి ఇవ్వాలనే ఆలోచన కాదు ప్రభుత్వానిది. ఎంత త్వరితగతిన వీలైతే అంత త్వరగా, ఇంకా ముందుగా అయితే ఇంకా ముందుగా ఇవ్వడానికి కూడా, అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. దీనికి సంబంధించి ఎవ్వరికీ కూడా అనుమానాలు అవసరం లేదు.

అలాగే మిరాలం ఫిల్టర్ బెడ్స్ గురించి, మిరాలం ట్యాంక్ గురించి మాట్లాడారు. మిరాలం ఫిల్టర్ బెడ్స్‌లో అవన్నీ పాతవై పోవడం వల్ల ఆ పది బెడ్స్‌ని మార్చాలన్న ఆలోచనతో, క్రొత్త వాటిని రీప్లేస్‌మెంట్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని మొదలు పెట్టింది. ఈ పది బెడ్స్‌కి సంబంధించి అవన్నీ పూర్తయ్యాయి. పూర్తయి వినియోగంలో ఉన్నాయి. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టును బట్టి అడిషనల్ ప్రికాషన్

క్రింద టాప్ లేయర్‌కి ఆంత్రాసైడ్ కోల్ అనే కోటింగు ఒకటి ఇవ్వాలి. వెస్ట్ బెంగాల్ నుంచి దానిని తెప్పించే కార్యక్రమం చేస్తున్నాం, అది ఇక్కడ అందుబాటులో లేదు. కాబట్టి 2012 ఏప్రిల్ ఆఖరికల్లా ఆ వర్కులను పూర్తి చేయడం జరుగుతుంది. మంచి నీటికి సంబంధించి అదనపు ట్యాంకర్లను వినియోగించాలని మొన్ననే, ఒక మీటింగు నిర్వహించడం జరిగింది. సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు కూడా ఆ సమావేశానికి వచ్చారు. అదే విధంగా ఏద్దైతే పవర్ బోర్స్ ఎక్కడైతే అవసరం ఉన్నయో, సభ్యులు ఆ రోజు సూచించారు. సూచించిన ప్రకారం వెంటనే చర్యలు మొదలు పెడుతున్నాం.

ఉ.10.20

అలాగే తమరు సూచించినట్లుగా రేపు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే మంచినీటికి సంబంధించి పెట్టమన్న సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలను ఖచ్చితంగా ప్రభుత్వం వెనువెంటనే చేపట్టే కార్యక్రమం చేస్తుంది. ప్రభుత్వం హైదరాబాదు నగరంలో మంచినీటి కొరత లేదని చెప్పడం లేదు. కాకపోతే గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు గోదావరి గురించి అడిగారు కాబట్టి చెప్పాను. ఈ ప్రభుత్వం కృష్ణా గురించి కచ్చితంగా టేకప్ చేసి వీలైనంత త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. గౌరవ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు ఇప్పటికే దీని మీద స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగింది. రాబోయే ఒకటి, రెండు నెలల్లోనే దీనికి సంబంధించిన కార్యక్రమాలన్నింటిని పూర్తి చేసుకొని దీనికి ఏజెన్సీని గుర్తించి టెండర్లను పిలిచే ప్రక్రియ మొదలవుతుందని సభ్యులకు తెలియజేస్తున్నాను. మంచినీటి ఇబ్బంది ఎక్కువగా ఉన్న చోట, అవసరమైన చోట ఇంకా ట్యాంకర్ల సంఖ్యను పెంచి, సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పినట్లుగా దగ్గరున్న బోర్‌వెల్స్ నుంచి వాటర్‌ను డ్రా చేసుకోవడం జరుగుతుంది. అలాగే వారు డిస్టెన్స్ తగ్గించి ట్రిప్స్ సంఖ్య పెంచమన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. తదనుగుణంగా అన్ని రకాలుగా ఈ వేసవిలో మంచినీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు చేపడుతుంది తప్ప ఎవరో పొడిస్తే లేవాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ప్రభుత్వం తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించే కార్యక్రమంలో ఉంది. ఇక్కడ ఎవ్వరికీ వేరే రకమైన ఆలోచన గానీ భావన గానీ లేదు. హైదరాబాదు నగరంలో ఉన్న మంచినీటి ఇబ్బందిని తొలగించాలనే ఆలోచనే ప్రభుత్వానికున్నది. ఖచ్చితంగా కృష్ణా ఫేజ్ - III వీలైనంత త్వరితగతిన నగరానికి తీసుకరావడం జరుగుతుంది.

MR.SPEAKER: Minister Garu, you explain on the two issues. One is implementation of WALTA Act. వాల్టా చట్టం గురించి మీరు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నారా? Another one is encroachment of water tanks. Lot of Members have the same agitation.

శ్రీ ఎమ్.మహీధర్ రెడ్డిః గౌరవ సభ్యులు లేవనెత్తిన వాల్టా చట్టం గురించి కచ్చితంగా స్ట్రిక్టుగా అమలు చేయడానికి మేం టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకుంటాం. బిల్డింగ్ ప్లాన్స్, వాటర్ కనెక్షన్స్ ఇచ్చేటప్పుడే సీరియస్‌గా పరిశీలించడం జరుగుతుంది. వాటర్ ట్యాంకుల ఎన్‌క్రోచ్‌మెంట్స్‌కు సంబంధించి మా దృష్టికి కూడా ఒకటి రెండు చోట్ల వచ్చింది. ఎక్కడైనా ఎంక్రోచ్‌మెంట్స్ జరుగుతుంటే జి.హెచ్.ఎమ్.సి అధికారులను తనిఖీ చేయాల్సిందిగా ఆదేశించాను. రాబోయే ఆరు మాసాలలో దీనినొక యుద్ధ ప్రాతిపదికపైన కార్యాచరణ ప్రణాళికను పెట్టుకున్నాం. దీనికి సంబంధించి రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం పెట్టుకొని పూర్తి స్థాయిలో ఎక్కడైతే ఎంక్రోచ్‌మెంట్స్ జరుగుతున్నాయో వాటన్నింటిని సంపూర్ణంగా తొలగిస్తూ చెరువుల పరిశుభ్రతకు ప్రియారిటీనివ్వడం జరుగుతుంది. ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను తొలగిస్తూ ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఫ్రీ కింద బౌండరీస్‌ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Owaisi Saheb, let us close with that. Tomorrow, you will have a review meeting with the Minister.

(INTERRUPTIONS)

Entire question hour is being dominated by this one question. All the Members belonging to the city will be invited by the Minister.

MR.AKBARUDDIN OWAISI: Speaker Sir, I thank you for giving me this opportunity. If we go through the answer given by the Hon'ble Minister to the first question 'whether it has been brought to the notice that there is scarcity of drinking water in many areas of Hyderabad City, the Hon'ble Minister has mentioned only about Qutbullapur, Alwal and Malkajgiri. He has not mentioned about the scarcity of water in other parts of Hyderabad like in particular, Old City. Through you, I would like to ask one question. Can he give me the details of water requirement to Hyderbad City? What is the demand and what is the supply? And what is the availability of water whether in Singur, Himayatsagar, Osmansagar, Krishna Phase-I and II and with this availability, for how long can we supply water Sir? The present demand for water is 400 mgd. and the Water Works Department is supplying only 300 mgd. and there is a gap of almost 100 mgd. I would like to know as to the action the Government is going to take in this regard Sir.

Secondly, I would like to know as to the number of reservoirs under the control of Water Works Department as also the number of reservoirs cleaned by the Water Works Department for the last five years and the condition of reservoirs. The Hon'ble Minister should also explain as to the number of newly constructed reservoirs that are not being utilized and also the number which are yet to become operational. I would like to know about the plans and programmes of the Water Works Department as also when will these reservoirs become operational. What is

the Action Plan for utilization of the reservoirs and fulfilling the needs of drinking water? An amount of Rs.15 crore is due to the Water Works contractors for the last two years for which they have given a notice that from 15th of March, they would start an agitation and stop all the works including drainage cleaning. I request the Government to release the dues to the contractors and see that works are not stopped. I would like to know the Action Plan drawn to meet water scarcity in summer. And when I raise this question, the Hon'ble Minister said that he will call for a meeting. When a meeting is convened, they will sanction certain works, and by the time they are grounded and completed, the summer season comes to a close. In Hyderabad City, how many kilometers is the un-served area and what are the plans and programmes the Government have for the un-served areas. Sir, in my Constituency, at Bandlaguda 2 mgd. Reservoir was constructed. I was requesting that instead of 2 mgd. reservoir, it should be 5 mgd. Reservoir. They never did that. The reservoir is completed and they have to do some junctioning work and start operation.. When are they going to start? At CRPF, a reservoir was constructed but it is not made operational. When will it become operational? At Riyasatnagar, a reservoir is constructed but it is not made operational. At Salala, Barkas also a reservoir is constructed but not made operational. At Moghalpura, Old City, we have made a representation to enhance the capacity of the reservoir. But it has not been taken up. At Balsatti Khet also a request was made but it was not heeded to. At Asmangadh also, reservoir work has not been taken up. The areas which are affected are Karwan and Jahanuma. About Mir-Alam Filter, we have been raising this issue for the last one year. I would like to know the reason as to why the Water Works Department has not initiated any action. I want specific answer for this. Lastly, the main problem is regarding the availability of water and as per my knowledge, we have ample water to supply in the city till the end of July. But the main problem is that there is no coordination between the Electricity Department and the Water Works Department. Sir, if we have to see the water drawn from Krishna Phase-I and II, Manjira, Singur, Osmansagar and Himayatsagar, it is through gravity. 90% of the water is being drawn through pumping. It is not like that if the power goes for sometime and later it comes, automatically pumps will start. No Sir. They have to start the pumps one by one and to start all the pumps it takes nearly one hour. It is not that much easy to start all the pumps at a time. It is crystal clear that there is no coordination.

Secondly, the most important thing I would like to know from the Hon'ble Minister whether they have funds or not? There is very big scam going on and you should give an order for inquiry Sir. First water from Pranahita - Chevella will come and then Godavari water will come to the city. Godavari waters have not come to the city, but the Water Works Department has spent Rs.345 crore for laying of Godavari Water Line in the Old City. Is it not a scam and waste of money Sir? When will Godavari Water come? Krishna Water Phase-III is not completed. We don't know when Godavari water will come! They are laying lines worth Rs.345 crore and Water Works Department has released the money. It happened when late Dr.Y.S.Rajasekhara Reddy was the Chief Minister. I would like to have a specific reply as to when you are going to bring the IIIrd Phase of Krishna waters? There is also a big scam in water tankers also. In my

Constituency, more than 1.5 lakh people reside in unserved area and for that unserved area, only 8 tankers have been sanctioned and they only make three trips. In my Constituency Sir, everyday people are coming and agitating for supply of water. There is a reservoir but the junctioning work has to be done and they are not doing that. They don’t have money for that. When are they going to do Sir? The personnel who are providing water through the tankers are collecting money to a tune of Rs.100 to Rs.200 from the innocent people in spite of the fact that there is shortage of water. Whether it is my party men or any other political party men, the persons demanding money from the innocent people should be arrested. I want a specific answer from the Minister. The most important issue is that the reservoirs which are completed should be made operational.

Lastly, I request the Hon’ble Chief Minister to kindly give some subsidy to Water Works Department. The tariff being collected is industrial tariff. Sir, the collection of Water Works Department is Rs.30 crore and as much as Rs.17 crore, they pay towards electricity charges every month. If the Water works Department is given subsidy, then only it can work effectively. An urgent meeting is requried to be convened as the situation there is very bad. If a proper answer is not given, we are going to agitate.

MR.SPEAKER: The Chair has directed the Minister to hold a meeting tomorrow itself with all the Legislators of the Hyderabad City. We have to come to a solution. Please understand.

SRI AKBARUDDIN OWAISI: Sir, meetings were convened several times but no result has emerged out of them. There is no drinking water either in the Old City or in the new city.

ఉ.10.30

MR.SPEAKER: Yes Minister Garu.

(INTERRUPTIONS)

Yes, he has assured that whatever he has committed in the last meeting, they will be fulfilled immediately.

శ్రీ యం. మహీధర్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకన్నింటికీ కూడా నేను ఇందాకనే సమాధానం చెప్పడం జరిగింది. అయితే, ఈ ప్రాంతంలో నీటి తీవ్రత ఎక్కువగా ఉందనే ఉద్దేశమే కానీ, మిగతా చోట్ల మంచి నీటికి సంబంధించిన కొద్దిపాటి ఇబ్బందులు లేవని నేను ఎక్కడా కూడా చెప్పలేదు. ఈ ప్రాంతాలలో ఈ యొక్క peripheral ఏరియాలో, నీటి తీవ్రత జాస్తిగా ఉందన్న ఆలోచనతో నేను ఆ విధంగా చెప్పడం జరిగింది. దాని తరువాత, కాంట్రాక్టర్స్ అంతా ఈ నెల 15వ

తారీఖు నుంచి సమ్మెలో పోతున్నారని, ఇంకా నీటి సమస్య తీవ్రతరమవుతుందని, నగరంలో డ్రైనేజ్ తదితర సమస్యలు, క్లీనింగ్ తదితర సమస్యలు వస్తాయనే విధంగా గౌరవ సభ్యులు వారి ఆవేదన వ్యక్తపరిచారు. కాబట్టి, ఈ రోజే వారితో ఒక సమావేశంతో పాటు, డిస్కషన్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ అంశాన్ని పరిష్కరించడం కొరకు బహుశా ఈ రోజు, రేపటి లోపు ఆ సమావేశంలో పరిశీలించి నిర్ణయం కూడా తీసుకోవడం జరుగుతుంది. దాని గురించి ఎలాంటి ఆందోళన, ఆలోచన సభ్యులకు అవసరం లేదు. నేను మళ్లీ ఇంకోసారి కూడా సభకు చెప్పదలిచాను. ఏమిటంటే, కృష్ణా నీటిని నగరానికి అందించేందుకు కృష్ణా ఫేజ్ -III పనులను త్వరితగతిన పూర్తిచేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. దాన్ని ఖచ్చితంగా పూర్తి చేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు, శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని, వివరాలను కూడా వారికి పంపడం జరుగుతుంది, లేదా రేపటి సమావేశంలో వారు ప్రస్తావించిన రిజర్వాయర్స్‌ను ఎప్పటిలోగా పూర్తిచేసి మంచి నీటిని ప్రజలకు అందిస్తామనే వివరాలను వారికి అందజేయడం జరుగుతుంది. మంచి నీటి యెద్దడి, తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఈ ప్రభుత్వం బాధ్యతాయుతంగా పనిచేస్తోంది కాబట్టి, ఈ సమాచారంలో ఎక్కడ కూడా లోపం లేకుండా, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గురించి చెప్పడం జరిగింది. అలాగే వాల్టా యాక్ట్ అమలు విషయంలో ఖచ్చితంగా ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకుని, బిల్డింగ్ నిర్మాణం కొరకు అనుమతి విషయంలో గానీ, మంచినీటి కొళాయి కనెక్షన్ మంజూరు చేసేటప్పుడు అనుసరించాల్సిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది. అలాగే, మంచినీటిని ట్యాంకర్స్ ద్వారా సరఫరా చేస్తున్న విషయంలో సిబ్బంది తక్కువ ట్రిప్స్ సరఫరా చేస్తూ, ఎక్కువ ట్రిప్స్ చేస్తున్నట్లుగా తప్పుడు నమోదు చేస్తున్నారో, తక్కువ ట్రిప్స్‌తో ట్యాంకర్స్‌ను నడిపి, number of trips ను పెంచి చూపిస్తూ, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారో, ఆ విషయంలో పర్యవేక్షణ కొరకు డిపార్టుమెంట్‌లో ఒక టాస్క్ ఫోర్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవడం కూడా జరుగుతుంది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ వేసవి కాలంలో అందుకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేయడం జరుగుతుంది. ఖచ్చితంగా ఎక్కడైతే, నీటికి సంబంధించి గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, నీటి చౌర్యానికి గానీ, నిధుల దుర్వినియోగానికి గానీ పాల్పడితే, irrespective of party ఎవరిమీద నైనా గానీ కఠినంగా చర్యలు తీసుకోవడానికి ఈ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని నేను మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: For tomorrow's meeting, ట్రాన్స్‌కో అధికారులను కూడా సమావేశానికి పిలిచి వారితో కూడా కో ఆర్డినేషన్ చేసుకుని విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాన్ని కూడా పరిష్కరించండి.

శ్రీ యం.మహీధర్ రెడ్డి: అధ్యక్షా, తమరు చెప్పినట్టుగా ఎలక్ట్రిసిటి బోర్డ్ వారితో ఒక ఫ్రూట్‌ఫుల్ సమావేశాన్ని కూడా రేపు నిర్వహిస్తాం. దానికి సంబంధించి, గౌరవ సభ్యులందరికీ కూడా వారికున్న

సంపూర్ణమైన విషయాలను తెలియపరిస్తే, ఖచ్చితంగా ఆ సమావేశంలోనే అనేక సమస్యలకు పరిష్కారం వస్తుందని కూడా తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (ముఖ్యమంత్రి): సార్, తమరు ఆదేశించినట్టుగా, మంత్రిగారు రేపు, మునిసిపల్ మరియు ట్రాన్స్‌కో అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, ఆ అంశాలను చర్చించి ప్రభుత్వపరంగా అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా ఆ సమావేశానికి సంబంధిత గౌరవ శాసనసభ్యులను కూడా ఆహ్వానించి, వారి సలహాలను, సూచనలను కూడా తీసుకుని సమస్యలను పరిష్కరించడం కూడా జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir.......

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: ఒవైసీ గారు దయచేసి కూర్చోండి.

గత ప్రభుత్వం భిన్నంగా ఉన్నా కూడా, నేను బాధ్యతలు తీసుకున్న తరువాత, కృష్ణా వాటర్ 5.5 T.M.C. assured water హైదరాబాద్ నగరానికి వచ్చేందుకు అవకాశం ఉంది. కాబట్టి ఆ విషయంలో సూత్రప్రాయంగా ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. అందుకు సంబంధించిన నిధులను లోన్ రూపంలో సేకరించే విషయంలో ఇంకా ఒక తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అందులో రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి జైకా, లేకుంటే హడ్కో ఋణం, ఇవైతే నాలుగు శాతం వడ్డీకి ఋణం వస్తుంది. కానీ, ప్రాసెసింగ్‌కు ఎక్కువ సమయం పడుతుంది. జైకా నుంచి తీసుకునే ఋణాన్నైతే, ముప్ఫై సంవత్సరాల కాలంలో తిరిగి కట్టాల్సి ఉంటుంది. అదే హడ్కో ఋణం విషయంలోనైతే, పదహేను సంవత్సరాల కాలంలో తీర్చాల్సి ఉంటుంది. కానీ, 10.5% వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రాసెసింగ్ త్వరగా అవుతుందన్న ఉద్దేశంతో రెండింటిని కూడా అధికారులు ప్రాసెస్ చేస్తున్నారు. హడ్కో నుంచి ఋణం త్వరగా అందేపాటైతే, హడ్కో నుంచే ఋణాన్ని పొంది, ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయడానికి కూడా ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. రెండింటిని కూడా simultaneous గా చేస్తున్నాం. కృష్ణా వాటర్ ఫేజ్-III పనులను త్వరగా పూర్తిచేసి నగరానికి మంచినీటిని అందించే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది. వీలైనంత వరకు 2013 చివరి నాటికంటే ఇంకా ముందుగానే ఫేజ్ -III కృష్ణా వాటర్‌ను హైదరాబాద్ నగరానికి అందించేందుకు అన్ని ప్రయత్నాలను కూడా ప్రభుత్వం చేస్తోంది. కృష్ణా వాటరే కాదు, simultaneous గా గోదావరి నీటి విషయంలో కూడా 30 T.M.C. వాటర్‌ను మనం allocate చేయడం జరిగింది. దాంట్లో మొదటి దశలో 10 T.M.C. నీటిని నగరానికి అందించే విషయంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కానీ, అనుకున్నదానికంటే కొంచెం నిదానంగానే పనులు జరుగుతున్న మాట వాస్తవమే. కారణం ఏమిటంటే, కాస్టింగ్ కొంచెం ఎక్కువగా ఉంది. రూ.

3,375 కోట్లు  10 T.M.C. ల నీరు నగరానికి వచ్చేందుకు గాను  అంచనా వ్యయం వేయడమే గాకుండా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ  రెండింటిని కూడా మనం simultaneous గా చేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది.  ఎల్లంపల్లి రిజర్వాయర్ నుంచి గోదావరి నీరు వస్తుందో, దాన్ని కూడా అక్టోబర్, 2012 నాటికి అంటే, ఈ సంవత్సరం ఆఖరు నాటికి ప్రాజెక్టు కంప్లీట్ చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది. హైదరాబాద్ నగరానికి మంచినీటిని అందించే విషయంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో, commitment తో ప్రయత్నం చేస్తోంది. రెండవ అంశం ఏమిటంటే,  గౌరవ సభ్యులు, అక్బరుద్దీన్ గారు చెప్పారు,  నీరు sufficient గా ఉందని, కాకపోతే సక్రమంగా నీటి వినియోగం జరగడం లేదనే విషయాన్ని వారు ప్రస్తావించారు.  కానీ, హైదరాబాద్ నగరంలోనే కాదు  రాష్ట్రంలోని మిగతా పట్టణాల్లో కూడా అదే పరిస్థితి ఉంది.   వాటర్ వర్క్స్ అధికారులు, మునిసిపల్ అధికారులు మరియు సంబంధిత శాసన సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని ఆ విషయాన్ని పరిష్కరించుకోవడానికి అన్ని చర్యలను సంబంధిత మంత్రి గారు తీసుకోవడం జరుగుతుంది.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the Hon'ble Minister has not stated as to what is the quantity of water being supplied for the twin cities.

ఉ.10.40

جناب این۔ کرن کمار ریڈی (Sri N.Kiran Kumar Reddy) : (ایم آئی ایم پارٹی ممبروں سے مخاطب ہوتے ہوئے) آپ جتنے حیدرآبادی ہیں، ہم بھی اتنے ہی حیدرآبادی ہیں۔ حیدرآباد میں پانی کی قلت کے مسئلہ کو حل کرنے کے لئے جو بھی ضروری اقدامات ہوں گے، حکومت جلد سے جلد وہ سب کرنے کے لئے تیار ہے۔ ہم اس سلسلہ میں کچھ اور سوچنے کا موقع نہ دیں گے۔ اسی طرح برقی کا جو مسئلہ ہے، وہ کیسے بھی آج ہم discuss کریں گے۔ پانی کی سربراہی کے سلسلہ میں جتنے پیسوں کو ضرورت ہوگی، ہم ضرور دیں گے، اس میں کوئی مشکل نہیں ہے۔ کل منسٹر صاحب کے ساتھ میٹنگ میں discuss کرلیں گے، جتنے بھی پیسوں کی urgency ہو، چاہے وہ پانچ، دس یا پندرہ کروڑ ہوں، حکومت ضرور دے گی۔

MR.SPEAKER : It is a very generous assurance.  We will leave it at that. Q.No.115(5145). Minister for Handlooms and Textiles.

(Sri Kishan Reddy rose from his seat and was trying to speak without mike)

Kishan Reddy garu! we have taken one and a half hours on this question. You want to protest? You protest.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు బుల్డోజ్ చేశారు. డబ్బులకు కొరత లేదని, నీటికి కొరత లేదని, నిర్ణయాలకు కొరత లేదని చెప్పారు. గత 8 సంవత్సరాలుగా అనుభవిస్తున్నాం. 'వాల్టా' చట్టం అమలౌతోందా? వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తే కేసులను ఎవరు పెడుతున్నారు? ఇప్పటి వరకు ఎన్ని కేసులు పెట్టారు?

మిస్టర్ స్పీకర్ : వాల్టా చట్టంపై టాస్క్‌ఫోర్స్ కాన్‌స్టిట్యూట్ చేయాలని చెప్పడం జరిగింది.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, చెరువులన్నీ పోయాకా టాస్క్‌ఫోర్స్ కాన్‌స్టిట్యూట్ చేసేది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, బతుకమ్మ కుంట చెరువు మట్టితో పూడ్చేస్తే, ఆ చెరువు నేడు పూర్తిగా కనుమరుగైంది. ఈ ప్రభుత్వం ఇప్పుడు టాస్క్‌ఫోర్స్‌ని ఏర్పాటు చేస్తే ఎమి లాభం? ఈ శాఖలో నిధుల కొరత, సిబ్బంది కొరత ఉంది. డ్రైనేజీ ఓవర్ ఫ్లో అవుతోందని మేం ఫోన్ చెస్తే, వారం పదిరోజులకు కూడా సిబ్బంది వచ్చే పరిస్థితి లేదు. రిటైర్ అయ్యారని డ్రైనేజీ క్లీనింగ్ మనుషులే లేరని చెపుతున్నారు. అకౌంటబిలిటీ లేదు. ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమైంది. హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఉన్నటువంటి గ్రామాల్లో ఉన్న ఫ్లోరైడ్ వాటర్‌ని కృష్ణా జలాల్లో కలపడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. నా నియోజకవర్గంలోని ప్రేమ్‌నగర్, పటేల్ నగర్, నల్లకుంట, బర్కత్‌పురా అంతటా వాటర్ రావడం లేదు. రాష్ట్ర జనాభాలో ఉన్నటువంటి 12 శాతం మంది హైదరాబాద్‌లో ఉంటున్నారు. మంచినీటిని 24 X 7 రోజులు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి, ప్రచారం చేసుకొని, అధికారంలోకి వచ్చిన తరువాత ఈ విషయాన్ని పూర్తిగా గాలికి వదిలేసిన ఈ ప్రభుత్వ వైఖరికి నిరసనగా మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాం.

(బి.జె.పి. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

## నూలు ధరల పెరుగుదల

ప్రశ్న నెం. 115 (5145)

సర్వశ్రీ/శ్రీమతి ఎల్. రమణ (జగిత్యాల), బి.కె. పార్థసారధి (పెనుకొండ), ఎన్. ఆనందబాబు (వేమూరు), చందనా రమేష్ (రాజమండ్రి – రూరల్), సీతా దయాకర్ రెడ్డి (దేవరకద్ర) – గౌరవనీయులైన చేనేత, జౌళి శాఖ మంత్రి ఆరు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) నూలు, రంగుల ధరలలో పెరుగుదల వల్ల జీవనోపాధి కోల్పోతున్న చేనేతకారులకు సహాయపడడానికి తీసుకుంటున్న చర్యలేమిటి :

ఆ) సబ్సిడీల విడుదలలో అసాధారణ జాప్యం జరిగిన విషయం వాస్తవమేనా: అయితే అందుకు గల కారణాలేమిటి:

ఇ) చేనేతకారులకు రుణాలను మాఫీ చేసే పథకాన్ని ఎప్పటిలోగా అమలు పరచడమవుతుంది ?

**చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ జి. ప్రసాద్ కుమార్):**

అ) నూలు, రంగుల ధరలలో పెరుగుదల వల్ల చేనేతకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమయింది.

1. <u>20 శాతం నూలు సబ్సిడీ పథకం</u> : నూలు, రంగులు, రసాయనాల కొనుగోలుపై రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం సబ్సిడీని సమకూరుస్తున్నది.

2. <u>పట్టునూలు కొనుగోలుపై రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చే సబ్సిడీ</u> : ఆంధ్ర ప్రదేశ్ 'సెరిఫెడ్' మెనేజింగ్ డైరెక్టరు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నెలకు నేతకారుని కుటుంబానికి పట్టునూలు కొనుగోలుపై నాలుగు కిలోల పట్టునూలు మేరకు కిలో ఒక్కింటికి రూ.150/-ల చొప్పున సబ్సిడీని వమకూర్చుతున్నది.

-2-

3) **కేంద్ర ప్రభుత్వ మిల్లుగేటు ధర పథకం :** చేనేత రంగానికి మౌలిక ముడి పదార్థాలను (నూలు) క్రమబద్ధంగా సరఫరా చేయడానికి వీలుగా అర్హులైన చేనేతకారులకు మిల్లుగేటు ధరకు అన్ని రకాల నూలును లభ్యంగా ఉండేటట్లు చేయడం, చేనేత రంగంలోని పూర్తి ఉపాధికల్పన సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి దోహదపడడం.

4) **నూలుపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 10 శాతం ధర సబ్సిడీ :** మిల్లుగేటు ధర పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం హ్యాంక్ నూలుపై 10 శాతం ధర సబ్సిడీని కూడా ప్రవేశ పెట్టింది.

బి) లేదండీ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) చేనేతకారులకు రుణ మాఫీ పథకాన్ని అమలు పరచే ఆచరణాత్మక కాలపరిమితిని 31-03-2012 వరకు పొడిగించడమయింది.

శ్రీ ఎల్. రమణ (జగిత్యాల) : అధ్యక్షా, చేనేత జౌళి శాఖ మంత్రి గార్కి మీ ద్వారా శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను. గతంలో ఉన్న దాని కంటే భిన్నంగా ఒక బడుగు, బలహీన వర్గాల వారికి చేనేత జౌళి శాఖని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గార్ని కూడా అభినందిస్తున్నాను. చేనేత కార్మికులు పెద్ద ఎత్తున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అసంబద్ధ విధానాలని చెప్పక తప్పదు. నూలు, రంగుల యొక్క ధరలు పెరిగిపోతున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేజీ నూలు ధర 1380 ఉంటే, నేడు రూ.850లకు పైగా పెరిగింది. అదే విధంగా పట్టు ధర రూ. 1630 లకు పెరిగింది. పెరిగిన ధరలకు అనుగుణంగా సబ్సిడీని ప్రభుత్వం ప్రకటించలేదు. ప్రకటించిన సబ్సిడీని కూడా నేటి వరకు విడుదల చేయలేదు. మంత్రి గారు ఈ మధ్యే శాఖను చేపట్టారు. కాబట్టి, ఈ విషయాలన్నీ ఆయనకు తెలియకపోవచ్చు. వీరు నేడు ఇచ్చిన సమాధానం సత్యదూరమైనదిగా నేను భావిస్తున్నాను. ఏదైతే 20 శాతం సబ్సిడీగా నిర్ణయించారో దానికి సంబంధించి కూడ ఆనాటి నుండి నేటి వరకు నిధులను విడుదల చేయలేదు. జిల్లాల నుండి ప్రతిపాదనలు వచ్చినా అవి పెండింగ్‌లో ఉన్నాయి. నేటి వరకు నిధులు విడుదల చేయలేదు. కరీంనగర్ జిల్లా నుండి 2011 మార్చ్ వరకు వచ్చిన ప్రతిపాదనలు కోటి 50 లక్షల రూపాయలవి పెండింగ్ ఉన్నాయి. 30 సెప్టెంబరు, 2011 వరకు వచ్చినవి రూ.52 లక్షలు. అంటే ఆ నాటి నుండి కూడా విడుదల చేయని పరిస్థితి ఉంది. వెను

వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ఉన్న చేనేత వర్గాల వారికి ఇస్తామన్న ఋణ మాఫీ నేటి వరకు కూడా పూర్తి కావడం లేదు. 2008 ఎన్నికల ముందు వారు చెప్పిన విధంగా నాటి నుండి నేటి వరకు బడ్జెట్‌లో రూ.1300 కోట్లు కేటాయించింది. కానీ కేవలం రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన బడ్జెటు ఐదు లక్షల కోట్లు. ఇంత బడ్జెట్ పెరిగినప్పటికీ చేనేత వర్గాల వారిని మాత్రం చిన్నచూపు చూసినట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో చేనేత మరియు వస్త్ర పరిశ్రమలో సంక్షోభం ఉంది. ఈ రోజు సభలో ముఖ్యమంత్రి గారు ఉన్నారు. వారు కూడా గతంలో చేనేత కార్మికులకు హామీ ఇచ్చారు. కానీ అవి అమలు కావడం లేదు. నాడు ఇందిరా గాంధీ గారి దగ్గర నుండి నేడు మీ వరకు కూడా చేనేత వస్త్రాలు ధరించినప్పుడే, రాజకీయ నాయకులకు వన్నె వస్తుంది. ఈ విషయాన్ని గమనించాలి. స్వాతంత్ర్య పోరాటంలో కూడా 'చర్కా'నే ఆయుధంగా చేసుకొన్నాం. అటువంటి వర్గాలను ప్రభుత్వం ఆదుకోవాలి. రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన చేనేత వస్త్రాలపై 20% రిబేటుతో పూర్తి స్థాయిలో నిరంతరంగా ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ : సింగల్ సప్లమెంటరీ. మీరు ప్రశ్న వేయండి.

శ్రీ ఎల్. రమణ : చేనేత కార్మికులకు వడ్డీ లేని ఋణాలను ఇవ్వాలని కోరుతున్నాం. మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఈ మధ్యనే కార్మికుల సామాజిక ఆర్థిక పరిస్థితులపై వివరాలను సేకరించింది. ఈ రంగంలో ఉన్న కార్మికులకు పౌష్టికాహారం లేక బలహీనంగా ఉన్నారని, అనారోగ్యంతో బాధపడుతున్నట్లు నివేదిక వెళ్లింది. వీరిని ఆదుకొనే నిమిత్తం రాష్ట్రంలో అమలౌతున్న ఉపాధి హామీ పథకాన్ని వర్తింప జేయాలని కోరుతున్నాను. గతంలో ముఖ్యమంత్రి గారు వర్తింపజేస్తామని చెప్పారని కూడా తెలియజేస్తున్నాను. గతంలో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 'జనతా వస్త్రాలు' పథకం ప్రవేశ పెట్టారు. తిరిగి ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలుచేస్తే వారికి న్యాయం చేసినట్లౌతుంది. కేంద్ర ప్రభుత్వం వరంగా ఇచ్చిన ఆర్.వి.ఎమ్. పథకం ఉంది. రాష్ట్రంలో ఉన్న 55 లక్షల విద్యార్థులకు ఇచ్చే వస్త్రాలను ఆప్కో ద్వారా, చేనేత వర్గాల ద్వారా ఇచ్చే దాన్ని, ఈ ప్రభుత్వం ప్రైవేటు రంగానికి ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఒక ప్రణాళికా బద్ధంగా ఆప్కో ద్వారానే చేనేత వర్గాల వారికి ఇచ్చేట్లు నిర్ణయించాలి.

ఉ.10-50

అదేవిధంగా వ్యక్తిగత రుణాలను మాఫీ చేస్తామని చెప్పినప్పటికీ వాటిని మాఫీ చేయడం లేదు. ఐఆర్‌డిపి లోన్స్ కాని, టర్మ్ లోన్స్ గాని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లోన్స్ కాని ఇప్పటి వరకు ప్రతిపాదనలు

వచ్చాయి కాని క్లియర్ చేయడం లేదు. అదేవిధంగా గతంలో ఆప్కోను నోడల్ ఏజెన్సీగా పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ నిధులను డిఫెండ్ కూడా చేయడం లేదు. కాబట్టి ఈ రాష్ట్రంలోని చేనేతకారులకు ఆత్మస్థైర్యం కల్పించే విధంగా ప్రభుత్వ చర్యలుండాలి. అదేవిధంగా ఆప్కోకు పాలకవర్గం లేదు. ఆప్కో పాలకవర్గానికి ఎన్నికలు జరిపినట్లయితే ఆ ఎన్నికైన పాలకవర్గం వాళ్లేఆప్కో కార్యకలాపాలను చూసుకుంటారు. కాబట్టి అందుకు మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. చేనేత కారులకు ప్రధానంగా ముఖ్యంగా సిరిసిల్లలోని పవర్‌లూమ్ కార్మికులకు మరియు సొసైటీలకు సంబంధించిన సమస్యలు అనేకం పెండింగ్ వున్నాయి.

MR.SPEAKER: You are asking so many supplemementaries......

శ్రీ ఎల్.రమణః వాళ్లకు సంబంధించిన చాలా సమస్యలున్నాయి అధ్యక్షా. కమీషనర్ గారు కూడా లీవులో వున్నారు. సరియైన పాలకవర్గం కూడా లేని పరిస్థితి వున్నది. పట్టించుకునే నాథుడు కూడా లేని పరిస్థితి వున్నది. ప్రభుత్వం చెప్పేవేమో గొప్పగా వున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వోద్యోగులంతా శనివారం నాడు నూలు బట్టలు, శిల్కు పంచలు కట్టుకునేటట్లు చూస్తామని ఆనాడు స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు చెప్పడం జరిగింది. అది ఇంతవరకు ఆచరణలోకి రాలేదు. ఖాదీ వాడకానికి సంబంధించి వాళ్లు చెప్పే మాటలేమో గొప్పగా వున్నాయి. కాని అవి ఆచరణలో ఏమాత్రం అమలు కావడం లేదు కనుక వాటన్నిటికి జవాబు చెప్పాలని నేను మంత్రి గారిని కొరుతున్నాను.

శ్రీ జి.ప్రసాద్ కుమార్ః అధ్యక్షా, ఈ రుణ మాఫీ పథకం ఇంతకుముందెన్నడూ లేదు. స్వర్గీయ రాజ శేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కొత్తగా ఆ పథకాన్ని చేపట్టడం జరిగింది. దానికి గాను బడ్జెట్‌లో రూ. 312 కోట్లు పెట్టడం జరిగింది. అందుకు గాను 142.15 కోట్లు ఇప్పటివరకు నగదు పరపతి రుణాలు 469 సంఘాలకు, ప్రభుత్వ రుణాలు 1400 సంఘాలకు,వ్యక్తిగత రుణాలు 26,575 మంది లబ్దిదారులకు ఇప్పటి వరకు ఇవ్వడం జరిగింది. ఇంకా ప్రభుత్వ పరిశీలనలో రూ. 17.47 కోట్లు రుణాల ప్రతిపాదనలు వున్నాయి. అవి కూడా 31.3.2012 నాటికి అన్నీ ఇచ్చేయడం జరుగుతుంది. ఉపాధి హామీ పథకం క్రింద సభ్యులు అడిగిన విషయాన్ని తప్పకుండా పరిశీలన చేస్తాము. ఇంకా మొన్ననే ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. వాటిని త్వరలోనే జిల్లాలకు రిలీజ్ చేయడం జరుగుతుంది. ఇంకా రూ. 408 లక్షల రుణాలకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నవి. అతి త్వరలో అవి కూడా రిలీజ్ చేయడం జరుగుతుంది. కరీంనగర్ జిల్లా సిరిసిల్ల గురించి సభ్యులు ప్రస్తావించారు. మొన్ననే రూ.100 లక్షలు మంజూరు చేయడు జరిగింది. అతి తొందరలోనే అది రిలీజ్ చేసి జిల్లాకు పంపించడం జరుగుతుంది. ఇంకా రు.408 లక్షలు ప్రభుత్వ పరిశీలనలో వున్నాయి. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అవి కూడా రిలీజ్ చేయడం జరుగుతుంది. ఆప్కో నుంచి స్కూల్

డ్రెస్‌లను ఇప్పటికే రెండు జిల్లాల వాళ్లు తీసుకోవడం జరిగింది. వచ్చే సంవత్సరంలో ఇంకా ఎక్కువ జిల్లాల వాళ్లు స్కూల్ డ్రెస్‌లను ఆప్కో నుంచి కొనేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం రూ.3,883 కోట్లతో ఒక పథకాన్ని రూపొందించడం జరిగింది. ఇంకా ఏవైనా వ్యక్తిగత రుణాలు కాని, సంఘాలకు సంబంధించిన రుణాలు కాని ప్రభుత్వ పరిశీలనకు వస్తే తప్పకుండా వాటిని కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద తీసుకొని వ్యక్తిగత రుణాల క్రింద తీసుకున్న రూ.50,000 మాఫీ చేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(తెలుగు దేశం సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఇది సింగిల్ సప్లిమెంటరీ అండీ... కావాలంటే మీరు డిమాండ్స్ పై చర్చ జరిగేటప్పుడు రెయిజ్ చెయ్యండి.

శ్రీ ఎల్.రమణః అధ్యక్షా, ఈ రోజు మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. వారు గతంలో చెప్పినట్లుగా ఉపాధి హామీ పథకం క్రింద పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. అదే విధంగా మంత్రి గారు కూడా పరిశీలిస్తామని చెప్పారు. అలా కాకుండా ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్నిఒప్పించి తగు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా సిరిసిల్లలోని టెక్స్‌టైల్స్ వాళ్లు ఏదైతే ముఖ్యమంత్రి గారిని స్వయంగా కలిశారో, దానిపై ముఖ్యమంత్రి గారు కూడా పరిశీలిస్తామని హామీ ఇచ్చారో, ఆవిధంగా ఆత్మహత్యలు జరగకుండా వెనువెంటనే నివారించాలంటే సిరిసిల్లలోని టెక్స్‌టైల్ పరిశ్రమలోని వాళ్లకు రుణ మాఫీ పథకం వర్తించే విధంగా ఒక ప్రత్యేక జీవో జారీ చేయాలి. ఆ విధంగా ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వాలి. చేనేత వృత్తుల్లో వున్న వృద్ధులకిస్తున్న ప్రస్తుత పెన్షన్ వాళ్ల మందులకోసం ఏమాత్రం సరిపోవడం లేదు కాబట్టి వాళ్ల పెన్షన్ వెయ్యి రూపాయలిచ్చేందుకు ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవాలి. ఇంకొక ప్రధానమైన అంశం ఏమంటే నేను జగిత్యాలలో వున్నప్పుడు సొసైటీ సభ్యునిగా వుండేవాణ్ణి. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ఎవరైతే చేనేత పనులు చేస్తున్నారో వాళ్లు మాత్రమే సభ్యులుగా వుండాలని నిర్ణయం తీసుకోవడంతో మా పేర్లు తొలగించబడ్డాయి. కాని మా అందరి శ్రమతో, మా యొక్క పూర్వీకుల శ్రమతో కోట్లాది రూపాయల స్థిరాస్థి సొసైటీ పేరు మీద ఉన్నది. దానికి ప్రభుత్వపరమైన ఎటువంటి సహాయసహకారాలు అందడం లేదు. కాని అవి మేము కష్టపడి సంపాదించుకున్నది. ఆ డబ్బు సొసైటీ పేరు మీద ఉండడం వల్ల కేవలం కొద్ది మంది మాత్రమే దానిని ఉపయోగించుకుంటున్నారు. మా కమ్యూనిటీకి సంబంధించిన వీవర్స్ కమ్యూనిటీ వెల్ఫేర్ కొరకు, డెవలప్‌మెంట్ కొరకు ఆ స్థిరాస్థి డబ్బును బదలాయింపు చేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లయితే మా కమ్యూనిటీ వాళ్లకు న్యాయం జరుగుతుందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతూ అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నాను.

శ్రీ జి.ప్రసాద్ కుమార్ః అధ్యక్షా......

శ్రీ ఎల్.రమణః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారిని హామీ ఇవ్వమని చెప్పండి.

MR.SPEAKER: you cannot demand like that.....

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః సమస్య అన్ని జిల్లాలలో వుందండీ... మీరు మరో రూపంలో ప్రస్తావించండి.

శ్రీ జి.ప్రసాద్ కుమార్ః అధ్యక్షా, సభ్యులు కోరినట్లు ఏద్వైతే స్థిరాస్తుల బదలాయింపు గురించి చెప్పారో ఆ విషయాన్ని తప్పకుండా పరిశీలన చేస్తామని తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Leave it at that...... next question number 5271 Minister for Municipal Administration & Urban Development......

**ఎమ్ఎమ్టిఎస్ ప్రాజెక్టు రెండవ దశ**

**ప్రశ్న నెం.116(5271)**

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్, మహ్మద్ ముక్తాద ఖాన్, మహ్మద్ విరాసత్ రసూల్ ఖాన్, సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రి, మహ్మద్ మోజం ఖాన్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) హైదరాబాదులో ఎం.ఎం.టి.ఎస్. (మల్టీ మోడల్ ట్రాన్స్పోర్టు సిస్టమ్) సర్వీసును 2వ దశ క్రింద విస్తరింపచేయాలని భావిస్తున్నారా ;

ఆ) అయితే, ఎం.ఎం.టి.ఎస్. 2వ దశ కోసం అంచనా వేసిన ప్రాజెక్టు వ్యయం, చేసిన బడ్జెట్ కేటాయింపులు ;

ఇ) దానిని పూర్తి చేసి, ప్రారంభించే కాల వ్యవధి వివరాలేమిటి ?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎం.మహీధర్ రెడ్డి) ః**

అ) అవునండీ.

ఆ) అంచనా వేసిన వ్యయం రూ.641 కోట్లు. 2011-12 ఆర్థిక సంవత్సరానికి రూ.25.00 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది. రూ.12.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. 2012-13 ఆర్థిక సంవత్సరానికి రూ.25.00 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

ఇ) ఎంఎంటిఎస్ 2వ దశను ప్రారంభించడం కోసం రైల్వే మంత్రిత్వ శాఖ తన ఆమోదాన్ని తెలపవలసి వుంది.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker Sir, Through you I would like to ask the Hon'ble Minister, specific questions and I need answers to my questions.

1) Will the Minister explain the reasons for the delay in taking up the M.M.T.S. Phase – II for the last 7 years though it has been taken up in 2005 itself?

2) What is the original estimate? What is the cost of the project in 2005 and what is the cost of the approved project now?

3) When will the work on the project be taken up and when will it be completed?

4) What is the cost proportion sharing of the project by the State Government and the Central Government?

5) When the State Government has agreed for its share?

6) What is the total value of the State Government share?

(7) Why only an amount of Rs. 25 crores was made in the current year's budget as well as in the next year's budget?

(8) At this rate, when will the State Government actually complete the project?

(9) At the time of launching the M.M.T.S. Phase-1 the State Government and the Railways wanted to set up Special purpose vehicles of Joint Venture Company to run the M.M.T.S.

railways. What has happened to this proposal ?

(10)Why the Railway Board cooled down this proposal then? How the State Government bearing the 2/3rd cost of Phase-1 and Phase-2 share?

( At this juncture,TDP Members rushed to the podium. Rising slogans and interrupting the proceedings of the House).

MR. SPEAKER: Do you want to protest? You know very well. We have a standard practice. Only single supplementary. If you want to protest, I will give you an opportunity to protest. Please leave it at that.

( Interruptions )

If you want to protest, you can protest, but I cannot give you any more supplementaries. You know it very well. The practice of the House is very clear. After 10 'o' clock, there would be no supplementaries. Please go back.

ఉ.11.00

(అప్పటికే పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు చేనేత కార్మికుల రుణ బకాయిలను మాఫీ చేయాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

మిస్టర్ స్పీకర్ః దయచేసి వెళ్లి మీ మీ సీట్లలో కూర్చోండి.

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు. )

శ్రీ ఎల్. రమణః ఈ రోజు చేనేత వర్గాల అదృష్టమని భావించాను. ముఖ్యమంత్రి సమక్షంలో ఈ ప్రశ్నకు జవాబు వస్తుందని భావించాను. నేను తెలుగుదేశం పార్టీ ఉపనాయకుడిగా ఉండి ప్రధానమైన ప్రశ్నలను సభ ముందు పెడితే, నేను ప్రభుత్వాన్ని అభినందిస్తే సంతోషిస్తారని భావించాను. ఈ దేశంలో వ్యవసాయం తరువాత అతి పెద్ద రంగం చేనేత వస్త్ర పరిశ్రమ. దీనిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. జనాభాలో వీవర్స్ పది శాతం మంది ఉన్నారు. ఇంత మంది ఉన్నా మంత్రి వర్గంలో మా వాళ్లకు ఒక్కరికి కూడా చోటివ్వలేదు. మా వాళ్లు ఎలా గౌరవిస్తారు? ప్రజలు ఎలా విశ్వసిస్తారు? ఈ రాష్ట్రంలో ఉన్న చేనేత రంగాన్ని కాపాడడానికి సరైన నిధులు కేటాయించాలి. పవర్‌లూమ్స్‌కు సంబంధించి సబ్సిడీ కూడా

ప్రభుత్వం రిలీజ్ చేయడం లేదు. వస్త్ర పరిశ్రమలో పవర్‌లూమ్స్ ఉంటే వ్యక్తిగత సొసైటీలున్న వారికి మాఫీ చేయాలని కోరాము. ప్రభుత్వం నుండి జవాబు రాలేదు. ఎన్ఎమ్‌డికి సంబంధించి తమిళనాడు, కేరళ, హర్యానాలకు ఎక్కువగా నిధులు వస్తున్నాయి. చేనేత రంగంలో ఉన్న నిరుపేదలకు సంబంధించి రు.1000లు ఇవ్వాలని కోరాము. ముఖ్యమంత్రిగారు సభలోనే ఉన్నారు. ఉపాధిహామీ పథకాన్ని ఇందులో వర్తింప చేస్తామని బకాయిలను మాఫీ చేస్తామని అన్నారు. చేనేత వర్గాల రుణ మాఫీ, వ్యక్తిగత రుణాల మాఫీ చేయాలి. చేనేత వర్గాల వారు కన్సెర్న్ చేస్తే ఏ సభ్యుడు కూడా తిరగలేడు. టర్మ్ లోన్సు, ఐఆర్‌డిపి, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, పర్సనల్ లోన్సుకు కేటాయించిన నిధులు మిగిలిపోతున్నాయి. ఆ నిధులను వేరే వాటికి ఖర్చు పెడుతున్నారు. వారికి కేటాయించిన నిధులను తప్పనిసరిగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః సర్, చేనేత కార్మికులకు సంబంధించి తెలుగుదేశం హయాంలో ఒక్క రూపాయి కూడా లోన్ మాఫీ చేయలేదు. ఒక్క రూపాయి అయినా మాఫీ చేశారా? మూడు బడ్జెట్‌లలో రు.312 కోట్లు మాఫీ చేస్తామని అన్నారు. అయినా కూడా పోయిన బడ్జెట్ వరకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. ఎందుకంటే ఆ అకౌంట్సు అన్నీ కూడా పూర్తిగా రాలేదు కాబట్టి మాఫీ చేయలేదు. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత నాలుగైదు సార్లు రెవ్యూ చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ప్రపోజల్సు అన్నిటిని కూడా రు.142 కోట్లు మనం మాఫీ చేయడం జరిగింది. 1873 సొసైటీలకు సంబంధించినవి రు.95 కోట్లు మాఫీ చేయడం జరిగింది. ఇండివిడ్యువల్ లోన్సు 26,500 మందికి ఎవరి కైతే ప్రాసెస్ అయి వచ్చాయో అవి కూడా మాఫీ చేయడం జరిగింది. సూయిసైడ్ చేసుకున్న 385 కుటుంబాలకు రు.5.75 కోట్లు డబ్బు ఇవ్వడం జరిగింది. యార్న్ రేటు పెరిగింది. 2008 నుండి పది శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడు మనం 20 శాతం చేసి సబ్సిడీ ఇవ్వడం జరిగింది. వారికి రు.3 కోట్లు ఇప్పటికే రిలీజ్ చేశాము. ఇంకో రు.5 కోట్లు రిలీజ్ చేయాలి. 2011లో పవర్‌లూమ్స్ సబ్సిడీ తీసివేసి ఉంటే బడ్జెట్‌లో దానిని మరల పవర్‌లూమ్స్ సబ్సిడీ అవసరమని అంటే రు.18.7 కోట్లు పవర్ సబ్సిడీ ఇస్తున్నాము. దానితోబాటు కేంద్ర ప్రభుత్వం కూడా రివైవల్ చేయాలి, హ్యాండ్‌లూమ్ సెక్టారును రీస్ట్రక్చర్ చేయాలని రు.3884 కోట్లు దేశం అంతా దీని కోసం కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి 25 శాతం వాటా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా అంటే 25 శాతం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్రానికి కమ్యునికేట్ చేయడం జరిగింది. రీస్ట్రక్చరింగ్ ప్యాకేజి రాగానే వీరికి కూడా చేయడం జరుగుతుంది. అవన్నీ కూడా పవర్‌లూమ్స్ అకౌంట్సుకు సంబంధించిన రికార్డ్సు అన్నీ రెడీ చేయమని చెప్పాము. గవర్నమెంట్‌కు చేరిన తరువాత తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. మేము రు.142 కోట్లు మాఫీ చేశాము. ఇంకా వస్తే చేయడానికి మేము ప్రిపేర్ అవుతున్నాము. అటువంటి పరిస్థితులలో ఈ ప్రభుత్వం చేయలేదు, మేము చేశామంటే శోచనీయం . ప్రజలు మీ కల్లబొల్లి మాటలు నమ్మరని తెలుసుకోవాలి. వీవర్సుకు చేయడానికి

ఇంకా చాలా ఉంది. వారికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ ప్యాకేజి వస్తుంది. కాబట్టి ఆ ప్యాకేజి అమలుకు సంబంధించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఉ.11.10

శ్రీ ఎల్. రమణ : అధ్యక్షా 2004-05 సంవత్సరంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం వీరికి బడ్జెట్‌లో రూ. 60/- కోట్లు కేటాయించగా, రూ. 37/- కోట్లను ఖర్చు పెట్టారు. అదే విధంగా 2005-06 సంవత్సరంలో రూ. 70/- కోట్లు కేటాయించగా, రూ. 65 /- కోట్లను ఖర్చు పెట్టారు. నేను అడిగిన వాటికి ముఖ్యమంత్రి గారు సరైన జవాబు చెప్పలేదు కాబట్టి నిరసన తెలపడం నా బాధ్యత. స్వర్గీయ ఎన్.టి. రామారావు గారు వచ్చిన తరువాత చేనేత కార్మికులకు చేతి నిండా పని కల్పించాలని జనతా చీరలను ప్రవేశపెట్టారు. చేనేత వర్గాల వారికి ఆత్మస్థైర్యం కలిగింది. వారికి చేతి నిండా పని దొరికింది. నేను చంద్రబాబు నాయుడి గారి హయాంలో మంత్రిగా పనిచేసాను. ఆ ఎనిమిది నెలల కాలంలో చేనేత వర్గాల వారు ఎవరైనా, రమణ అసమర్ధంగా పనిచేశాడు అని అంటే నేను రాజకీయాలకు దూరంగా ఉంటాను. తెలుగుదేశం పార్టీ ఏమీ చేయలేదని ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. ఆరు కోట్ల రూపాయల మేరకు, పేరుకుపోయిన బట్టలను కొనుగోలు చేసి తమిళనాడులో అమ్మించాము. కాంగ్రెస్ పార్టీ హయాంలో అరవై కోట్ల రూపాయల బకాయిలుంటే ఉంటే వాటిని చెల్లింపచేసాము. ఆ విధంగా రాష్ట్రంలో పరిపాలన సాగించాము. ఈ ముఖ్యమంత్రి గారు మా సామాజికవర్గం పట్ల చిన్నచూపు చూస్తున్నారు. అందుకే మాకు బాధ కలుగుతుంది. టెక్స్‌టైల్ పరిశ్రమకు చెందిన వారికి రుణ మాఫీ చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదు. చేనేత కార్మికులకు వెయ్యి రూపాయల పెన్షన్ ఇవ్వాలి, వారికి ఉపాధి హామీ పథకాన్ని వర్తింపచేస్తామని, మిగిలిన నిధులను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి గారి వద్ద నుండి సరైన సమాధానం రాలేదు. అదే విధంగా మా కష్టార్జితంతో సంపాదించిన ఆస్తులు సొసైటీ పేరు మీద ఉన్నాయి, వాటిని బదలాయించాలి. వాటి పై విచారణ చేయండి. ప్రభుత్వ పరంగా ఎటువంటి సహాయం లేదు. వాటిని చేనేత వర్గాలకు చెల్లింపు చేసే విషయంలో ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసన తెలియజేస్తూ వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు)

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, రమణ గారు నేను బాగా పని చేశానని చెప్పారు. మంచిదే, బాగా పనిచేశారు కాబట్టే ఆయనకి లీవ్ ఇచ్చారు. 2004 లో వారిని ఓడించారు. మమ్మల్ని గెలిపించారు.

అధ్యక్షా, ముందు పెన్షన్స్ లేవు. ఇప్పుడు లక్షా నలభై వేల నాలుగు మంది చేనేత కార్మికులకు రెండు వందల రూపాయల చొప్పున పెన్షన్స్ ఇవ్వడం జరుగుతోంది. ముందు మనకు పెన్షన్స్ లేవు. రూ. 198 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. చేనేత కార్మికులను కర్వేపాకు మాదిరిగా ఎలక్షన్స్‌కి వాడుకున్నారు. వారిని బాగు చేయాలనే చిత్తశుద్ధి లేదు. మేము ఒక కమిట్‌మెంట్‌తో పనిచేసాము. ఒక యువకుడు మంత్రి అయ్యాడు. బాగా తిరిగి వారి సమస్యలను తెలుసుకొని వారి సమస్యలను తీరుస్తాడు. కేంద్రప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున పేకేజ్ ఇచ్చింది. కాబట్టి కేంద్రప్రభుత్వంతో మేము కూడా కలిసి వారికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజెస్తున్నాను. చేనేత కార్మికుల విషయంలో చిత్తశుద్ధితో పని చేయవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఉంది. ఆ చిత్తశుద్ధి మాకు కచ్చితంగా ఉందని మరొకసారి తెలియజేస్తున్నాను. రాజకీయాల కోసం, రాజకీయ అవసరాల కోసం నేను మాట్లాడడం లేదు. వారి బాగు కోసం అన్ని చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మరొక సారి హామీ ఇస్తున్నానని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: The rest of the questions are postponed. Now, we move to Demands for Grants.

## 2012-13 సం.పు వార్షిక ఆదాయ-వ్యయ (బడ్జెట్) పట్టిక
## గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

SRI K. PARTHASARATHY (MINISTER FOR SECONDARY EDUCATION, GOVERNMENT EXAMINATIONS,APREIS & INTERMEDIATE EDUCATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.15511,43,71,000/- under Demand No. XII (12) School Education."

SRI N. RAGHUVEERA REDDY (MINISTER FOR REVENUE, RELIEF, REHABILITATION & ULC) (ON BEHALF OF DEPUTY CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2829,85,54,000/- Under Demand No. XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs. 1087,34,12,000/-

Under Demand No. XIV (14) – Technical Education."

SRI VATTI VASANTHA KUMAR (MINISTER FOR TOURISM, CULTURE, YOUTH SERVICES & SPORTS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 339,90,15,000/- Under Demand No. XV (15) – Sports and Youth Services."

SRI KONDRU MURALI MOHAN (MINISTER FOR MEDICAL EDUCAGTION, AROGYASRI, HEALTH INSURANCE, 104, 108, MEDICAL INFRASTRUCTURE, AYUSH, APYP & DRUG CONTROL ADMINISTRATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 5889,83,32,000/- Under Demand No. XVI (16) – Medical and Health."

## కోత తీర్మానాలు (అనుబంధం –1)

MR. SPEAKER: Demands moved. Cut-Motions from Sl. Nos. 234 to 356 are deemed to have been moved

Now, we will have Tea break for ten minutes.

(The House then adjourned at 11.15 A.M for Tea break.)

(THE HOUSE RE-ASSEMBLED AT 11-38 A.M., WITH HON'BLE DEPUTY SPEAKER IN THE CHAIR)

## సభా కార్యక్రమం

## సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

(తెలుగుదేశం సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావులు స్పెషల్ మెన్షన్‌కు అవకాశమివ్వాలని కోరసాగారు)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ముద్దుకృష్ణమ నాయుడు గారూ, మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః అధ్యక్షా, ఈ రోజు భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఈ కేబినెట్‌లో పనిచేస్తున్న ఆరుగురు మంత్రుల మీద జగన్ అక్రమాస్తుల కేసులో....... ధర్మాన ప్రసాదరావు, పొన్నాల లక్ష్మయ్య, సబితా రెడ్డి, గీతారెడ్డి, మోపిదేవి వెంకట రమణారావులకు నోటీసులు జారీ చేసింది. జగన్మోహన్ రెడ్డి అక్రమార్జన కేసుల్లో వీరికి కూడా సంబంధం ఉందని వీరందరికీ సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేయడం జరిగింది. కాబట్టి వారు మంత్రులుగా కొనసాగడానికి ఏ మాత్రం అర్హులు కాదు.

(మైక్ కట్ చేయబడింది).

(అంతరాయం)

ఉ.11.40

(తెలుగుదేశం పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

శ్రీ వట్టి వసంత కుమార్ (పర్యాటక శాఖా మంత్రి)ః సార్, గౌరవ ప్రతిపక్ష సభ్యులు సభను పెడత్రోవ పట్టిస్తున్నారు. దయచేసి దీంట్లో ఏ ఒక్క మంత్రినీ అవినీతి మంత్రిగా సుప్రీం కోర్టు గుర్తించ లేదు. సుప్రీం కోర్టు చెప్పిందేమిటంటే వీళ్ల నుండి తగిన సాక్ష్యాలు తీసుకోండి, తగిన వివరాలు సేకరించండి అని చెప్పింది తప్ప సభను పెడత్రోవ పట్టించే విధంగా గౌరవ ముద్దుకృష్ణమ నాయుడు గారు ఈ మంత్రులకు కూడా అవినీతిలో భాగముందని మాట్లాడుతున్నారు. ఇది సబబు కాదు. దీని

గురించి వివరాలు ఇంకా బయటకు రాక ముందే ఇటువంటి మాటలు మాట్లాడటం సబబు కాదని నేను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ అంశంలో వారిని అనుమతించ వద్దని నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.

("ఆరుగురు మంత్రులు రాజీనామా చేయాలి" అని పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి కూర్చోండి. మన బిజినెస్‌లో ఇప్పుడు పవర్‌కి సంబంధించి చర్చ ఉంది. అయినా ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడాలని అంటే నేను మైక్ ఇచ్చాను. దయచేసి కూర్చోండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ముద్దుకృష్ణమ నాయుడు గారూ మీరు మైక్ అడిగారు నేను ఇచ్చాను. మీరు చెప్పాల్సిందంతా ఇందాకే చెప్పారు. అయిపోయింది. మనం ఇప్పుడు పవర్ మీద చర్చిస్తున్నాం. మీతో పాటు మిగతా రాజకీయ పార్టీలకు సంబంధించిన సభ్యులు కూడా పవర్ మీద చర్చించాల్సిన అవసరం ఉంది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః సుప్రీం కోర్టు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు ఇందాకే చెప్పారు. అయిపోయింది. జయప్రకాశ్ నారాయణ్ గారూ....

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః మైక్ ఇవ్వండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మీరు చెప్పారు గదా?

(పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు తమ స్థానాల్లో కూర్చున్నారు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ః సార్ దీని మీద మేము గత 8 సంవత్సరాలుగా అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రాజశేఖర్ రెడ్డి గారు గానీ, జగన్ మోహన్‌రెడ్డి గారు చేసిన అవినీతి మీద మేము

ఇదే అసెంబ్లీలో చర్చించడం జరిగింది. "రాజా ఆఫ్ ** • " , "మైనింగ్ **" పుస్తకాలను ప్రింట్ చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి కూడా ఇవ్వడం జరిగింది. కానీ ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈరోజు హైకోర్టు నోటీస్ మీద సిబిఐ అధికారులు ఎంక్వైరీ చేస్తున్నారు. సుప్రీం కోర్టు కూడా ఇన్వాల్వ్ అయ్యి ఆరుగురి మంత్రులకు సంబంధం ఉంది అని నోటీసులు కూడా జారీ చేసింది. వీళ్లు మంత్రులుగా ఏ విధంగా కొనసాగుతారు? వాళ్లు రాజీనామా చేయాలి, లేదా ముఖ్యమంత్రి గారు వారిని డిస్మిస్ చేయాలి. ఇది ** ప్రభుత్వం, ** మంత్రులంతా కొనసాగుతున్నారు. వారికేమన్నా నైతిక విలువలుంటే వాళ్లు రాజీనామా చేయవలసిన అవసరం ఉంది. లక్ష కోట్ల రూపాయలకు సంబంధించిన అవినీతి కాబట్టి సుప్రీం కోర్టే ఆదేశాలు ఇచ్చింది కాబట్టి నోటీసులు జారీ చేసింది కాబట్టి వీళ్లకు ఒక్క నిమిషం కూడా అధికారంలో ఉండే హక్కు లేదు. వాళ్లను ముఖ్యమంత్రి గారన్నా డిస్మిస్ చేయాలి లేదా వాళ్లు రాజీనామా చేయకపోతే వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి. వాళ్లు కూడా జవాబు చెప్పాలి. ముఖ్యమంత్రి గారు రావాలి. జవాబు చెప్పాలి. ఇది సీరియస్ ఇస్యూ. జగన్మోహన్ రెడ్డి చేసిన అవినీతికి గానీ రాజశేఖర్ రెడ్డి చేసిన అవినీతికి గానీ ఈ మంత్రులంతా వత్తాసు పలికారు కాబట్టి వీళ్లకు సంబంధం ఉందని సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసిన తరువాత విచారణ పూర్తి అయ్యే దాకా వీళ్లు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ వట్టి వసంత కుమార్ : సార్, సభ హుందాతనాన్ని దయచేసి గౌరవ సభ్యులు గుర్తుంచుకోవాలి. దయచేసి....

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మీకు వినడానికి ఓపిక ఉంటే చెబుతాను. దయచేసి చెబుతున్నాను. డా.రాజశేఖర్ రెడ్డి గారి పేరు ఎక్కడా దీంట్లో రాలేదు అది మొదటి విషయం. రెండవ విషయం సుప్రీం కోర్టు ఇచ్చిన డైరెక్షన్‌ని వారితో సమానంగా మేము కూడా టీవీల్లో చూడటం జరిగింది. సార్, దీనిలో ఎక్కడా కూడా ఈ మంత్రులు ** • గానీ ఈ ఐఏఎస్ అధికారులు ** గానీ సుప్రీం కోర్టు ఎక్కడా పేర్కొనలేదు. వీళ్లు ఈ సభా సమయాన్ని దుర్వినియోగ పరుస్తూ ఈ సభలో జరిగే ప్రొసీడింగ్స్ ద్వారా ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లేలాగా ముద్దుకృష్ణమ నాయుడు గారు ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడా కూడా ఈ మంత్రులు ** చెప్పలేదు. వీళ్లను సాక్షులుగా తీసుకోమని చెప్పడం జరిగింది తప్ప మరొక రకంగా కాదు. పైపెచ్చు లక్ష కోట్ల రూపాయల అవినీతి అని నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు సార్. ఇప్పటి వరకూ కూడా నిర్దిష్టంగా ఏ ఎంక్వైరీలో కూడా ఇంత అవినీతి జరిగిందని గానీ ఈ మేరకు జరిగిందని గానీ ఇప్పటి వరకూ నిర్ధారణ కాలేదు. కేవలం దీనికి సంబంధించిన సాక్ష్యాధారాలను ఫలానా వ్యక్తుల నుండీ, ఫలానా మంత్రుల నుండీ, ఫలానా రికార్డుల నుండీ తీసుకోమని సుప్రీం కోర్టు డైరెక్షన్ ఇచ్చింది తప్ప ఇంకొకటి కాదు.

---

• Expunged as ordered by the Chair

• Expunged as ordered by the Chair

దయచేసి వీళ్లు అనవసరంగా "మంత్రులు, అధికారులు ** " అని ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని నేను ఈ సభ ద్వారా ఖండిస్తున్నాను.

(టిడిపి సభ్యులు మరలా పోడియం వద్దకు వెళ్లి "ఆరుగురు మంత్రులు రాజీనామా చేయాలి, ** మంత్రులు రాజీనామా చేయాలి " అని నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దయచేసి కూర్చోండి. ముద్దుకృష్ణమ నాయుడు గారూ మీ సభ్యులకు చెప్పండి. మీరు ప్రభుత్వం స్పందించాలని అడిగారు. గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడతారు. మీ సభ్యుల్ని కూర్చోమని చెప్పండి. Please sit down.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః స్పీకర్ సార్, కోర్టులో ఏమి వచ్చిందో నాకైతే తెలియదు. మీడియాలో వచ్చే దాన్ని బట్టి వాళ్లు (టిడిపి సభ్యులు) రియాక్ట్ అవుతున్నారు. మనమందరం కూడా కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండాల్సిందే. హైకోర్టులో గానీ, సుప్రీం కోర్టులో గానీ ఏమి వచ్చిందో ఆలోచన చేద్దాం. Today is not the last day of the Assembly Session. ఇంకా 29 వ తేదీ వరకూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి. మనం ఏ అంశం పైనైనా కూడా.....

(టిడిపి సభ్యులచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః దయచేసి వినండి. మీరు అడిగిన అంశానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. Please maintain restraint.

(టిడిపి సభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః సార్ ఏ అంశం మీద్దైనా కూడా మా ప్రభుత్వం చర్చ చేయడానికి వెనుకాడదు. అన్ని అంశాల పైన చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. అసలు కోర్టులో ఏమి వచ్చింది? బేసిక్ ప్రాబ్లమ్ ఏమిటంటే తెలుగుదేశం పార్టీ ఓవర్‌గా రియాక్ట్ అవుతున్నది. They are reacting to the issues which are not correct. వాస్తవ పరిస్థితి తెలియనివ్వండి ఖచ్చితంగా దాని మీద చర్చ చేస్తాం. సుప్రీం కోర్టులో ఏమి వచ్చిందో, హైకోర్టులో ఏమి వచ్చిందో వాటన్నింటి మీదా వారికి ఇవ్వవలసిన సమాధానం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. మంత్రులు కూడా ఇస్తారు. నేను కూడా సమాధానం ఇస్తాను. ఈ ప్రభుత్వం అన్ని అంశాల పైన చర్చకు సిద్ధంగా ఉంది. వెనుకాడదు. కోర్టు నుంచి ఏమి ఆదేశాలు వచ్చాయో, మంత్రుల పైన వచ్చిందో, ప్రభుత్వం పైన వచ్చిందో చూసుకుని దానికి సరియైన సమాధానం ఖచ్చితంగా చెప్పడం జరుగుతుంది. ఇక్కడ అసత్యాలను, సత్యదూరమైన అంశాలను తీసుకుని వచ్చి దాన్ని

ప్రచారం చేసుకోవడానికి, ఎలక్షన్స్ సందర్భంగా అసెంబ్లీని వాడుకోవడం మంచి పద్ధతి కాదు. మనకు ఒక ప్రక్క ఎలక్షన్స్ జరుగుతున్నాయి, మరొక ప్రక్క అసెంబ్లీ జరుగుతున్నది. అన్ని అంశాల పైన చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. ఏమి వచ్చిందో వాస్తవ పరిస్థితి కనుక్కున్న తరువాత we will take appropriate action.

(టిడిపి సభ్యులచే తిరిగి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ముద్దుకృష్ణమ నాయుడు గారూ, మీరు మాట్లాడిన దానికి ముఖ్యమంత్రి గారు స్పష్టంగా సమాధానం చెప్పారు. ఇంకా మీరేమన్నా చెప్పాలంటే మనం బిఏసీ సమావేశంలో కూర్చుని డిసైడ్ చేసుకుందాం. జయప్రకాశ్ నారాయణ్ గారూ....

(అంతరాయం)

డా.ఎన్.జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా సభ ఆర్డర్‌లో లేకపోతే మాట్లాడటం సాధ్యం కాదు. కాబట్టి దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టండి.

ఉ.11.50

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: స్పీకర్ సార్, మేము నిరాధారమైన ఆరోపణలు చేయడం లేదు. రాజ్యాంగం ప్రకారం the Government is collectively responsible to this House. అంతేకాదు, లీడర్ ఆఫ్ ది హౌస్ ముఖ్యమంత్రి అవుతారు. ముఖ్యమంత్రికి ఒక ధర్మముంటుంది. Conflict of interests వచ్చేటప్పుడు, ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఆ మంత్రి పదవిలో కొనసాగడానికి అవకాశమే ఉండరాదు. He is responsible to this House. Sir, this Government is answerable to this House and through this House to the people of the State. ఇప్పుడు ఆరుగురు మంత్రులపై వచ్చినవి అభియోగాలు కావు. If prima facie case is not made out against them, will the Supreme Court of India give such a direction? ప్రైమా ఫసీగా కేసు వున్నప్పుడు, కాన్ఫ్లిక్టింగ్ ఇంట్రస్ట్ వున్నప్పుడు బాధ్యత వహిస్తూ ఆ మంత్రులను రాజీనామా చేయమనడం, వారు రాజీనామా చేయకపోతే వారిని డిస్మిస్ చేయడం ముఖ్యమంత్రి గారి ధర్మం. అధ్యక్షా, ఈ రెండూ చేయకుండా ఏదో మేం ఆలోచిస్తామని చెప్పడం...

(సత్యదూరం అని తెలుగుదేశం సభ్యులు అన్నారు)

సత్యదూరమో, కాదో అది వేరే సంగతి. కానీ ఎంతసేపు ఆలోచిస్తారు అధ్యక్షా? ఒక బాధ్యాతాయుతమైన ప్రతిపక్షంగా మేము చాలా వరకు పుస్తకాలు ప్రచురించాము. ఆ పుస్తకాలకు మాత్రం మంచి డిమాండు వచ్చింది గాని, చర్యలు మాత్రం ఏమీ లేవు. ఏ విధమైన చర్యలు లేకుండా ఈ ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తుందని తమరి ద్వారా మళ్లీ గుర్తుచేస్తూ, please rise to the occasion and prove yourself as a capable Chief Minister.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, ఆయన చెప్పిన దాంట్లోనే సమాధానముంది. బుక్స్ ప్రింట్ చేశారు, పబ్లిసిటీ ఇచ్చారు. కోర్టులకి ఇచ్చారు, కేంద్ర ప్రభుత్వానికి, మన ప్రధానమంత్రి గారికి, ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా గారికి ఇచ్చారు. ఆ విధంగా ఇచ్చిన తరువాత కూడా మీరు అక్కడ (ప్రతిపక్షంలో) కూర్చుని వున్నారు. ఇచ్చిన తరువాత కూడా అక్కడే కూర్చున్నారు.... ఇదంతా కూడా ఎలక్షన్లలో చెప్పిన తరువాత కూడా అక్కడే కూర్చున్నారు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడుః మీరు కూడా 5 రాష్ట్రాల్లో ఓడిపోయారు!

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః ఒక్క నిమిషం... ఒక్క నిమిషం... కూర్చోండి. అధ్యక్షా, ఈ రోజు సుధాకర్ రెడ్డి అని ఎవరో ఒక అడ్వకేటు వేసిన పిటీషన్‌పైన సుప్రీంకోర్టులో ఏదో వచ్చిందని చెప్పడం జరిగింది.

(తెలుగుదేశం సభ్యుల నుండి అభ్యంతరం)

ఒక్క నిమిషం.. Don't get excited. ఈ ఎగ్జైట్‌మెంట్‌తో ఎగిరెగిరి దుమికి అక్కడే కూర్చోని వున్నారు. మళ్లీ అక్కడే కూర్చోని వుంటారు. దాంట్లో సందేహం లే దు. అధ్యక్షా, రాజ్యాంగం ప్రకారం మేమంతా కూడా ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చాం. రాజ్యాంగం గురించి అశోక్ గజపతి రాజు గారి నుండి మేం నేర్చుకోవాల్సిన అవసరం లేదు. మేమంటే ఏమిటో ఈ ప్రజలకు తెలుసు. రాజ్యాంగం ప్రకారమే మేము ఎన్నుకోబడ్డాము కాబట్టే, మెజారిటీ పార్టీ కాబట్టే మేం అధికారంలో వున్నాం. అధికారంలో కొనసాగేది కూడా మెజారిటీ వున్నంతవరకు కొనసాగుతాం. సింపుల్ యాస్పెక్ట్ అధ్యక్షా. ఏదైనా అంశం కోర్టులో వుందంటే సబ్ జ్యుడిస్ కదా? మరి సబ్ జ్యుడిస్ అయిన అంశాన్ని ఇక్కడ చర్చించవచ్చునా? చర్చ చేయకూడదనేది ఒకటి.

రెండవది, కోర్టులో వచ్చిందేమిటో కూడా తెలియదు. కోర్టు నుండి వచ్చిన తరువాత అన్ని అంశాలపైన చర్చించుకుందాం, దానికేం అభ్యంతరం లేదు. మా మంత్రులు గాని, మేం గాని ఈ ప్రభుత్వం

తరపున అన్ని అంశాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా వున్నాం. ఎటువంటి ఎలిగేషన్స్ వచ్చినా కూడా కోర్టుల్లో గాని, బయట గాని నేరుగా ఎదుర్కొనేందుకు మేం సిద్ధంగా వున్నాం. దీంట్లో వెనక్కుపోయేది లేదు. దయచేసి వాస్తవ పరిస్థితిని ప్రజలకు తెలియజేసేందుకు ఈ హౌస్‌ని వాడుకుంటే ఇబ్బంది లేదు గాని, అవాస్తవాలను, సత్యదూరమైన వాటిని ప్రచారం చేసేందుకు, don't misuse this House. You have to safeguard the dignity of the House and it is also a sub-judice issue. సుప్రీంకోర్టు ఏదన్నా ఇచ్చిందంటేనే it is a sub-judice issue. దయచేసి దాని గురించి ఆలోచన చేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః జయప్రకాశ్ నారాయణ్ గారూ...

(కొందరు తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు చేరుకున్నారు)

No... No... Please sit down. It is enough. Please sit down. We cannot go on like this. Jayaprakash Narayan garu...

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః మాకు మైకివ్వండి సార్...

MR.DEPUTY SPEAKER: I will give you. Please sit down. రాష్ట్ర ప్రజలకు అతి ముఖ్యమైన విద్యుత్ సరఫరాపైన చర్చ జరుగుతోంది. ఇది చాలా ముఖ్యమైంది, అవసరమైంది కూడా. మీరు ఏవిధంగానైతే ఇంతకుముందు మాట్లాడారో, అదే విధంగా మిగతా రాజకీయ పార్టీల సభ్యులు కూడా మాట్లాడవలసిన అవసరముంది. దయచేసి, మీరు లేవనెత్తదలుచుకున్న అంశమేదైనా వుంటే, you please give your notice. బిఏసీలో చర్చించి, if it is necessary we can think of allotting time. But, you cannot disturb the House like this. Jayaprakash Narayan Garu....

("సుప్రీంకోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలంటూ'' తెలుగుదేశం సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ ః అధ్యక్షా, మనం చర్చించేది చాలా కీలకమైన అంశం. నా మాటలు నాకే వినపడటం లేదు....

MR. DEPUTY SPEAKER: I understand.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం కొనసాగింది)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః మాకు మైకివ్వండి సార్...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః ముద్దు కృష్ణమ నాయుడు గారూ.. మీకు ఒక్కసారి కాదు రెండు సార్లు మైకిచ్చాను. మీరు ముఖ్యమంత్రి గారు రెస్పాండ్ కావాలని అడిగారు. ముఖ్యమంత్రి గారు రెస్పాండ్ అయ్యారు. అలాగే, అశోక్ గజపతి రాజు గారు మైకివ్వాలని అడిగారు. వారికి మైకిచ్చాను. ఆ తరువాత ముఖ్యమంత్రి గారు మళ్లా రెస్పాండ్ అయ్యారు. మీకు కావాల్సిన అంశానికి సంబంధించి మీరు నోటీసు ఇవ్వండి. You please give your notice. బిఏసీలో డిస్కస్ చేసి ఫైనలైజ్ చేద్దాం. నోటీసిచ్చిన తరువాత, we will discuss in the House. విద్యుత్ సరఫరా ఇప్పుడు అతి ముఖ్యమైన అంశం. దానిపైన చర్చ జరుగుతోంది. మీరు మాట్లాడినట్లుగానే మిగతా సభ్యులు కూడా మాట్లాడాలి. Please cooperate. This is not the way of running the House. దయచేసి కూర్చోండి. మీరు రెస్పాండ్ కమ్మని అడిగారు. ముఖ్యమంత్రి గారు చాలా చక్కగా రెస్పాండ్ అయ్యారు. అశోక్ గజపతి రాజు గారు కూడా మీ తరపున రెస్పాండ్ అయ్యారు. కాబట్టి, ఇంకా దీని మీద ముందుకువెళ్లడం అనవసరం. కాబట్టి, మీరు నోటీసివ్వండి, డిస్కస్ చేద్దాం. జయప్రకాశ్ నారాయణ్ గారూ....దయచేసి మాట్లాడండి. సభ మీద, మిగతా గౌరవ సభ్యుల మీద మనం గౌరవం వుంచాల్సిన అవసరముంది. ప్లీజ్ సిట్ డౌన్.....

("సుప్రీంకోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలి, ** •మంత్రులు రాజీనామా చేయాలి'' అంటూ పోడియం వద్దనున్న తెలుగుదేశం సభ్యులు నినాదాలు కొనసాగించారు)

MR. DEPUTY SPEAKER: You please resume your seats. This is not the way. Please resume your seats. దయచేసి కూర్చుంటారా? ముద్దు కృష్ణమ నాయుడు గారూ... దయచేసి మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. ఇది మనందరి బాధ్యత, మీ బాధ్యత కూడా. సభ సజావుగా నడవడమనేది అందరి బాధ్యత. Please sit down. Please sit down... బొత్స సత్యనారాయణ గారూ...

(తెలుగుదేశం సభ్యులచే నినాదాలు కొనసాగాయి)

శ్రీ బొత్స సత్యనారాయణ (రవాణా శాఖా మంత్రి)ః అధ్యక్షా, శాసన సభలో చాలా విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా విద్యుచ్ఛక్తిపైన మన సభలో చర్చ జరగాలి, మాక్కూడా సమాధానం చెప్పాల్సిన అవసరముంది. ఇది రాష్ట్రంలో చాలా అత్యవసరమైన సమస్య. ఆ సమస్యను కూడా పక్కనపెట్టి ఇప్పుడు మీరు మాట్లాడుతున్నదేమిటి? అధ్యక్షా, ప్రతిపక్షాలు ఇప్పుడు కోరుతున్న అంశమేమిటి? ఒక వ్యక్తి రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ వేస్తే, హైకోర్టు దాన్ని తిరస్కరిస్తే, తిరిగి సుప్రీంకోర్టుకి వెళ్లినప్పుడు సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్ మీద వివరణ అడిగితే, ఆ వివరణ మీద మీరొచ్చి అప్పుడే రాజీనామా

• Expunged as ordered by the Chair

చేయమంటుంటే.... ఇంతకముందు చంద్రబాబు నాయుడి గారి విషయంలో హైకోర్టులో పిటీషన్ వేస్తే, ప్రైమా ఫేసీ ఇన్ఫర్మేషన్ వుందని సిబిఐ ఎంక్వైరీ చేయమనంటే ఆ ఎంక్వైరీ మీద స్టే తెచ్చుకుని ఎంక్వైరీ రద్దు చేయించుకున్న వీళ్లకి ఎంత వరకు చిత్త శుద్ధి వుంది, ఎంత వరకు వీళ్లకు అడిగే అర్హత వుందో ఒక్కసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఇంత విలువైన సమయాన్ని...

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడుః ఇది లక్ష కోట్లకు సంబంధించింది సార్..

శ్రీ బొత్స సత్యనారాయణ : మీరు వుండండి ముద్దు కృష్ణమ నాయుడు గారూ.. అన్ని సంగతులూ అందరికీ తెలుసు. దయచేసి మీరు ఆగండి. అధ్యక్షా, లక్ష కోట్లు గాని, పది లక్షల కోట్లు అయినాసరే ఆ రోజు ఏం చెప్పామో, ఈ రోజు కూడా అదే చెబుతున్నాం. ఇందాక అశోక్ గజపతిరాజు గారు మాట్లాడుతూ ఏం చెప్పారు? ఇది సమిష్టి బాధ్యత అని, collective responsibility అని అన్నారు. కాబట్టి, ఈ ప్రభుత్వంలో చేసినవి గాని, గత ప్రభుత్వంలో చేసినవి గాని, కాంగ్రెస్ పార్టీ 2004 లో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ నిర్ణయం తీసుకున్నా, క్యాబినెట్ తీసుకున్న ప్రతి నిర్ణయానికి మంత్రులందరం సమిష్టి బాధ్యత వహిస్తామే తప్ప, దీనితో మాకు సంబంధం లేదు, ఈ విషయంతో మాకు ఏ విధమైన సంబంధం లేదు, మేం చేయలేదనే మాట మాత్రం ఎక్కడా అనే పరిస్థితి లే దు. కాబట్టి మీరు ఆలోచన చేసుకోండి. మాకంటూ భయం గాని, ఏదో తప్పు చేశామనే భావన గాని లేదు. ఆ భయం వారికి వుండాలి. కాబట్టి, ఈ రోజు ఆలోచన చేయాలి. మీరు ఈ విధంగా ఇవాళ సభా సమయాన్ని వృధా చేస్తూ ఈ కార్యక్రమాలు చేయడం భావ్యం కాదు. ఇవాళ విద్యుచ్ఛక్తి పైన చాలా అత్యవసరమైన సమస్య వుంది. దాని తరువాత అగ్రికల్చర్ ప్రొడక్షన్ పైన డిస్కషన్ వుంది. రెండూ చాలా ప్రధానమైన సమస్యలు కాబట్టి దయచేసి ఆలోచన చేయమని ప్రధాన ప్రతిపక్షాన్ని కోరుతున్నాను.

మ.12.00

దీనిని బట్టి తెలుస్తుందేమంటే, వీరికి ప్రజా సమస్యల పట్ల, వాటి పరిష్కారం పట్ల ఏ విధమైన ఆలోచన లేదు. ప్రజలకు సంబంధించిన విషయాలు, రైతులకు సంబంధించి విషయాలు, రైతు కూలీలకు సంబంధించిన విషయాలు, సామాన్య ప్రజలకు సంబంధించిన విషయాల పట్ల వీరికి ప్రాధాన్యత లేదనే విషయాన్ని, వీరు చేస్తున్న అల్లరి వలన, వీరు చేస్తున్న గొడవ వలన, సభలో వారు వ్యవహరిస్తున్న తీరును రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యావత్ ప్రజానీకం చూస్తున్నారు. వారందరూ కూడా చీదరించుకుంటున్నారు. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకీ ఎప్పుడూ ఏ విధమైన పట్టం కట్టినా ఇలాంటి పరిస్థితులు వస్తాయని వాళ్లు ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికైనా సరే, బుద్ధి తెచ్చుకొని, ఎందుకు ఇక్కడ కూర్చున్నామని ఆలోచన చేసుకొని ప్రవర్తనను మార్చుకుంటే ఏదైనా ప్రజలు ఆలోచించడానికి అవకాశం ఉంటుంది. కానీ, ఇలాంటి పని తీరు వల్ల, ఇప్పుడున్న 90 సీట్లో లేక 80 సీట్లో రాబోయే రోజుల్లో ఇరవైకో

పదికో పడిపోయే పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి తుడిచిపెట్టుకొని పోయే పరిస్థితి వస్తుంది. నేను నిన్న తెలంగాణ జిల్లాలో పర్యటనకు వెళ్లాను. పర్యటనలో ఏ ప్రాంతానికి వెళ్లినా తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు గారి వ్యక్తిత్వం గురించి, వారి పార్టీ గురించి చెబితే ప్రజల నుంచి పెద్ద హర్షధ్వానాలు వస్తున్నాయి. ఎందుకు వస్తున్నాయో కూడా తెలుసుకోవాలి. ఎందుకు వస్తున్నాయో కూడా ఆలోచన చేసుకోవాలి. ఏ విధంగా వారి తాలూకు పని తీరు ఉందో కూడా ఆలోచన చేసుకోవాలి. వారి కార్యక్రమాలు ఏ విధంగా ఉన్నాయో ఆలోచన చేసుకోవాలి. కాబట్టి, ప్రజా సమస్యల గురించి పోరాటం చేద్దాం పదండి, ప్రజా సమస్యల గురించి చర్చిద్దాం పదండి. అంతేగానీ లేనిపోని విషయాలను పట్టుకొని, అవినీతి కార్యక్రమాలను చేస్తూ, నీకు నీవే నీతిమంతుడవు అనుకుంటే ప్రజలు దానిని నిజమనుకోరు. దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి 'డౌన్..డౌన్ .. లిక్కర్ డాన్' మరియు '** •మంత్రులు రాజీనామా చేయాలి' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, వెల్‌లో సభ్యులు ఉండగా, సభ ఆర్డర్‌లో పెట్టలేకపోతే మాట్లాడటం అసాధ్యమవుతుంది. నా మాట నాకు వినిపించడం లేదు, మీకు కూడా వినిపించడం లేదు. దయచేసి సభను ఆర్డర్‌లోకి తీసుకొచ్చినట్లయితే తప్పకుండా మాట్లాడటానికి నేను సిద్ధంగా ఉన్నాను.

MR.DEPUTY SPEAKER : You make an appeal to them to please resume their seats.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. సుప్రీంకోర్టు నుండి ఆ ఆర్డర్ ప్రతి వచ్చిన తర్వాత ఆ కాపీని చూసే అవకాశం నాకు కూడా దొరకలేదు. దానిలో వచ్చిన సమాచారాన్ని బట్టి ప్రతిపక్షాలందరూ కూడా కలిసి గట్టిగా పట్టుపడదాము. నా దగ్గర సమాచారం లేదు కాబట్టి, నేను ఒక స్ట్యాండు తీసుకోలేకపోతున్నాను. అది కీలకమైన అంశం కాబట్టి, ఈ అంశం మీద గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు, నేను ప్రసంగించవలసి ఉంది. మాకు అవకాశం ఇవ్వవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

(అంతరాయం)

• Expunged as ordered by the Chair

MR.DEPUTY SPEAKER: Please resume your seats. ఇది అసెంబ్లీ అండీ.. ప్రజా సమస్యల మీద చర్చించడానికి మనం ఇక్కడకు వచ్చాము. మనందరం కలిసి బీఏసీలో నిర్ణయం తీసుకున్న అంశం ఇది. విద్యుత్ సరఫరా మీద మాట్లాడుకోవాలి, మిగతా సభ్యులు కూడా మాట్లాడాల్సిన అవసరం ఉంది. దయచేసి మీరు కూర్చోండి.

(అంతరాయం)

విద్యుత్ సరఫరా మీద చర్చ జరగాలనుకుంటే కూర్చోండి. ఇది సరైన విధానం కాదు. మీ సభ్యుల్ని కూర్చోమని చెప్పండి.

The House is adjourned for ten minutes.

(The House then adjourned at 12.04. p.m. for ten minutes).

మ.1.10

**(The House Re-assembled at 1.12 p.m. with the Hon'ble Deputy Speaker in the Chair)**

## ప్రకటన

## లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాదులో శాసన సభ్యులకు క్రీడలను నిర్వహించుట గురించి

MR.DEPUTY SPEAKER: I am to announce to the House that the $24^{th}$ Legislator's Sports Meet 2012 will be held from $12^{th}$ to $26^{th}$ March, 2012 at L.B. Stadium, Hyderabad. The Hon'ble Chief Minister will inaugurate the Sports Meet at 4.00 p.m., today at L.B. Stadium. It will be followed by the Cricket Match and all the Members are requested to participate.

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

## సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

శ్రీ పయ్యావుల కేశవ్ ః (మైకు లేకుండా) సార్, పి.సి.సి చీఫ్ గారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ నాయకుని మీద మరియు పార్టీ మీద చాలా ఆరోపణలు చేశారు గనుక మీరు మాకు కూడా మాట్లాడే అవకాశమివ్వండి.

MR.DY.SPEAKER: Yes Keshav Garu.

శ్రీ పయ్యావుల కేశవ్ః అధ్యక్షా, ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు నుంచి వచ్చిన నోటీసుల నేపథ్యాన్ని వివరించారు. మేం కూడా గత ఆరు సంవత్సరాల నుంచి అదే పోరాటం చేస్తున్నాం. రాజశేఖర రెడ్డి గారి హయాంలో అవిశ్వాస తీర్మానం పెట్టిన రోజున మేం ఇదే శాసనసభలో కళంకిత మంత్రులు ప్రభుత్వంలో కొనసాగడానికి అనర్హులని చెప్పాం. మళ్లీ ఈ మధ్యనే రైతుల కోసం పెట్టిన అవిశ్వాస తీర్మానంలో కూడా మేం కచ్చితంగా మంత్రుల గురించి ప్రస్తావన చేశాం. స్పెసిఫిక్ ఎవిడెన్సెస్ కూడా పెట్టాం. కానీ బుల్డోజ్ చేసుకునే రకంగా ముందుకు వెళ్లిపోయినటువంటి నేపథ్యాన్ని మేం వివరిస్తూ ఈ మంత్రులు ప్రభుత్వంలో కొనసాగడానికి అనర్హులని ముద్దుకృష్ణమ నాయుడు గారు చెబితే పి.సి.సి చీఫ్ గారేమో తెలుగు దేశం పార్టీ మీద, చంద్రబాబు నాయుడు గారి మీద పలు ఆరోపణలు చేశారు. భారత దేశ చరిత్రలో ఇంత పెద్దఎత్తున అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వం మరొకటి లేదన్నది సుప్రీం కోర్టు ఇచ్చిన నోటీసులు చూస్తుంటే అర్థమవుతున్నది. ఎనిమిది మంది మంత్రుల మీద కాకుండా చివరికి వారిని నమ్ముకున్న ఐఏఎస్ అధికారిని కూడా జైలుకు లాక్కెళ్లిన పరిస్థితులను కల్పించిన గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వ విధానాలను తప్పు పట్టి సభలో చర్చ జరగాలని మేం కోరుకుంటున్నాం. కళంకిత మంత్రుల సమాధానాలను వినడానికి ప్రధాన ప్రతిపక్షంగా మేం సిద్ధంగా లేము. రాబోయే రోజులలో ఈ కళంకిత మంత్రులు చెప్పే సమాధానాలను మేం వినే ప్రసక్తే లేదు.

భారత పార్లమెంట్ విధి విధానాలను కూడా మీరు గుర్తించాలి. శవపేటికల కొనుగోలు కుంభకోణం విషయంలో ఒక సంవత్సర కాలంపాటు అప్పటి రక్షణ శాఖ మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్ గారి సమాధానాలను పార్లమెంట్‌లో బాయ్‌కాట్ చేశారు. నిన్న గాక మొన్న చిదంబరం గారు సమాధానం చెప్పబోతే ఆయనను కూడా చెప్పనీయని పరిస్థితి. వీళ్లు నీతులు చెబితే మేం వినాలా? ప్రజాస్వామ్యంలో దుర్మార్గాలు, దోపిడీలు, అక్రమాలు చేసింది ఈ ప్రభుత్వంలోని పెద్దలు. మేం వాటిని ఎండగట్టే ప్రయత్నం చేస్తే మా మీదనే ఎదురు దాడులు చేస్తున్నారు. అలాగే శాసనసభలో కూడా మీరు (స్పీకర్‌నుద్దేశించి) కూడా మా రక్షణకు రాకుండా ఏకపక్షంగా వాళ్లు లేస్తే చాలు మైకులిచ్చి మా గొంతులు నొక్కే ప్రయత్నం జరుగుతున్నప్పుడు ఇకపై ఈ మంత్రులు శాసనసభలో చెప్పే సమాధానాలను వినడానికి మేం సిద్ధంగా

లేము. చీమకుర్తి గనులు కావచ్చు, బయ్యారం గనులు కావచ్చు, శాసనసభలో ఈ మంత్రుల ** • మీద చర్చ జరిపి సంబంధిత మంత్రులను తొలగించాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాం.

MR.DY.SPEAKER: Yes, Gade Venkat Reddy Garu.

శ్రీ గాదె వెంకట రెడ్డి (బాపట్ల)ః అధ్యక్షా, ఈనాడు తెలుగుదేశం పార్టీ వారు టెలివిజన్‌లో చూసిన దాని ప్రకారం ఆరుగురు మంత్రుల మీద అవినీతి ఆరోపణలున్నాయనో, లేకపోతే చార్జ్‌షీట్ దాఖలు చేశారనో, నోటీసు ఇచ్చారనో మంత్రులు రాజీనామా చెయ్యాలనే పద్ధతిలో వారు మాట్లాడుతున్నారు. గత చరిత్ర తీసుకుంటే ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ద్రోణంరాజు సత్యనారాయణ గారు వంద చార్జ్‌లతో హైకోర్టులో ఆనాడు దావా వెయ్యడం జరిగింది. వంద చార్జ్‌లలో ఆరింటిలో తప్పకుండా అవినీతికి పాల్పడ్డారు, తప్పులు చేశారని హైకోర్టు ఫుల్ బెంచ్ డెసిషన్ ఇస్తే ఆనాడు ఎన్.టి.రామారావు గారు రాజీనామా చెయ్యలేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇప్పుడిక్కడ జరిగిన సంఘటన ఏమిటంటే ఏదో పుస్తకాలు పంచారు, అక్కడ తీసుకున్నది ప్రధాన మంత్రి గారికి చెప్పాం, ఇంకొకరికి చెప్పామని ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. తెలుగు దేశం పార్టీ అవినీతికి పాల్పడిందని కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) వంద చార్జ్‌లు పెట్టి కరపత్రాలను కూడా పంచారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, కరపత్రాలు, పుస్తకాలు వేసినంత మాత్రాన, ప్రధాన మంత్రి గారికి, ప్రెసిడెంట్ గారికి ఇచ్చినంత మాత్రాన అవి నిజాలనుకొని ఈనాడు శాసనసభలో మాట్లాడం అంత సమర్థవంతంగా లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఎవరో ఒక అడ్వకేట్ హైకోర్టులో కేసు వేస్తే అది డిస్మిస్ చేశారు. హైకోర్టు డిస్మిస్ చేశారని మళ్లీ దాని మీద సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టు ప్రైమాఫెసీ కేసు ఉన్నదని చెప్పనే చెప్పలేదు.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు, శ్రీ పయ్యావుల కేశవ్ గారిచే అంతరాయం)

సుప్రీం కోర్టు నోటీసులిచ్చినంత మాత్రాన వీళ్లంతా అవినీతి మంత్రులైనట్లుగా రాజీనామా చెయ్యాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టడమనేది ప్రజాస్వామ్యంలో జరిగే సంఘటన కాదు, శాసనసభలో మాట్లాడాల్సిన పద్ధతి కాదు. ఈ శాసనసభలో మంత్రులను అవమానపర్చినట్లవుతుందని మీకందరికీ మనవి చేస్తున్నాను.

---

• Expunged as ordered by the Chair

ఇది ప్రజాస్వామ్యంలో జరగవల్సినటువంటి సంఘటన కాదు. ఈ శాసన సభలో మాట్లాడాల్సినటువంటి పద్ధతి కాదు. ఆ విధంగా మాట్లాడడమనేది శాసన సభను మరియు మంత్రులను, మంత్రి వర్గాన్ని అవమానపర్చినట్లు అవుతుందని కూడా నేను మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. ఇటువంటి కార్యక్రమాలను చేపట్టినందువల్ల ఏదో రాష్ట్రంలో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టి, దీన్నేదో పెద్ద ఇష్యూ చేసి, ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాన్ని చేసి, ఉప ఎన్నికల్లో మీ పార్టీ లాభం పొందాలనుకుంటే, అది పగటికలే అనే మాట కూడా మీ అందరికీ మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ విషయంలో ఎక్కువ రాద్ధాంతం చేయకుండా ఉంటే మంచిది.

శ్రీ పయ్యావుల కేశవ్ : (మైక్ లేకుండా) సుప్రీమ్ కోర్టు నోటీస్‌లు ఇచ్చింది.

శ్రీ గాదె వెంకట రెడ్డి ః రానీయండి. సుప్రీమ్ కోర్టు విచారణ చేయమని చెప్పిందా? ఏ కోర్టుకు విచారణ నిమిత్తం ఆదేశించింది? అన్ని వివరంగా వచ్చిన తరువాత తెలుస్తుంది. నోటీస్ వచ్చిందని ఊరికె ప్రతిపక్షాలు మాట్లాడడమనేది విజ్ఞత అనిపించ దు. అందువల్ల, విజ్ఞులైన వారందరికీ నేను విజ్ఞప్తి చేయదలచుకున్నాను. సభలో చాలా మంది సభ్యులు, చాలా కాలంగా శాసన సభ్యులుగా ఉన్నటువంటి వారున్నారు, అదే విధంగా చాలా మంది గతంలో మంత్రులుగా బాధ్యతలు నిర్వహించినటువంటి వారున్నారు, కాబట్టి, అందరు కూడా ఆలోచించి మాట్లాడాల్సిన అవసరముంది. అంతే గానీ, మంత్రుల మీద అవినీతి ఆరోపణలు వచ్చినాయని, రాజీనామాలు చేయమనేటటువంటి మాటలు మాట్లాడడమనేది మంచి పద్ధతి కాదు. అది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధం, శాసన సభ సాంప్రదాయాలకు విరుద్ధమనే మాటను నేను మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా ఇంకో విషయాన్ని కూడా నేను మనవి చేస్తున్నాను. అటు సుప్రీమ్ కోర్టులో కానివ్వండి, ఇటు హై కోర్టులో కానివ్వండి, కేసులు కనుక పెండింగ్ ఉన్నా, విచారణ కొనసాగుతున్నా గానీ, అందుకు సంబంధించి శాసన సభలో ప్రస్తావించడమనేది, డిస్కస్ చేయడమనేది మంచిది కాదు, అది, against the Principles of Natural Justice, against the Rules and Regulations of this Assembly, అనే విషయాన్ని కూడా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. అందుకనే, through the Hon'ble Speaker, I request all the Members of Telugu Desam Party to leave this issue here. Let the people decide, let the Court decide, let there be a written direction through the Hon'ble Speaker, or through the Government. Another point is that from the Government side, the Chief Minister is also prepared to file a Counter, if there is any allegation against the Minister.

(INTERRUPTIONS FROM T.D.P.MEMBERS)

No, I will tell you one fundamental point.

(తెలుగు దేశం పార్టీ సభ్యులు, శ్రీ పయ్యావుల కేశవ్ చేత సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: కేశవ్ జీ, దయచేసి కూర్చోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డి : It is not good practice, brother. మీకు గొంత పెద్దది. గొంతు పెద్దది చేసి మాట్లాడినంత మాత్రాన అసత్యం, సత్యమవుతుందనుకోవడం పొరపాటు. పెద్దగా మాట్లాడి, అసత్యాలను నిజం చేయడం కొరకు పెద్దగా మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తే, అది మంచి పద్ధతి కాదు. మీకు కూడా మంచిది కాదు. అది పనికి రాదు. దాన్ని ప్రజలు కూడా హర్షించరు. ఇది మంచి పద్ధతి కాదనే విషయాన్ని నేను మీ అందరికీ మనవి చేస్తున్నాను. అందువల్ల మీరు బాగా వినండి. ఆలోచించమని మిమ్మల్ని నేను కోరుతున్నాను. అదేమి లేకుండానే, ఊరికే, మంత్రులు రాజీనామా చేయాలి, మంత్రులు రాజీనామా చేయకుంటే, మేం అసెంబ్లీని నడువనియ్యం, అనేటటువంటి సంప్రదాయం నడవదు. తక్కిన పార్టీలైనటువంటి లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు, డా.జయప్రకాష్ నారాయణ్ గారు, సి.పి.ఐ. (యం), సి.పి.ఐ. పార్టీ నేతలున్నారు, అందరు కలిసి ఈ విషయం గురించి ఆలోచించి, ఇది మంచి పద్ధతా, కాదా అనే విషయం మరొకసారి ఆలోచించి, సభను సజావుగా నడిపించే దిశగా ఆలోచన చేయండి. సభలో మంచి సంప్రాదాయాన్ని నెలకొల్పండని నేను అన్ని పార్టీల సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా తప్పక పాటిస్తారనేటటువంటి విశ్వాసం నాకుంది. అంతేగానీ, దీన్నేదో రాజకీయం చేయాలనుకుంటే, అది వేరే విషయం. కావాలంటే, చేసుకోండి. కానీ, ఇది పద్ధతి కాదనే విషయాన్ని నేను మరొకసారి మనవి చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సార్, మా పార్టీ పేరు గురించి పెద్దలు, శ్రీ గాదె వెంకట రెడ్డి గారు ప్రస్తావించారు. అందుకోసం మాట్లాడే అవకాశం కల్పించండి. నేను కూడా వ్యతిరేకంగా ఏమి చెప్పను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: సరే, మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి : అధ్యక్షా, మార్క్సిస్టు పార్టీ, చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం మీద వంద ఆరోపణలతో ఒక బుక్‌లెట్‌ను కూడా ఇచ్చారనే విషయాన్ని, గౌరవ పెద్దలు, శ్రీ గాదె వెంకట రెడ్డి గారు ప్రస్తావించారు. ఆరోపణలు చేస్తూ, బుక్‌లెట్‌ను ఇచ్చిన మాట వాస్తవమే సార్. అది పొలిటికల్‌గా, రాజకీయపరంగా వేసినటువంటి చార్జ్‌షీట్ అది. తరువాత ఏమి జరిగిందంటే .............

(ట్రెజరీ బెంచెస్ నుంచి  సభకు అంతరాయం)

మీరు చెప్పింది మేం విన్నాం. మేం చెప్పేది కూడా మీరు వినాలి. వినరా చెప్పండి.  మేమే కాదు.  అది కాదు సార్. మా ఒపీనియన్‌ను చెప్పనీయరా?   గౌరవ పెద్దలు, గాదె వెంకట రెడ్డి గారు చెప్పిన మాటల్ని మేమంతా గౌరవంగా నిశబ్ధంగా విన్నాం.

శ్రీ యం. రాజేష్ కుమార్ : మేం అసత్యాలు చెబుతున్నామా?

శ్రీ జూలకంటి రంగారెడ్డి :  మీరు అసత్యాలు చెప్పే వాళ్లు. అసత్యాలు చెప్పే వాళ్లం మేమా అని మీరంటే, ఇంకేమి చెప్పాలండి. మీరేమి మాట్లాడతారండి. అసత్యాలు ఏమి చెప్పడం  లేదు. నిజమే, గతంలో మేం మా పార్టీ తరపున వంద ఆరోపణలతో రాజకీయపరమైన చార్జ్‌షీట్‌తో, ఒక బుక్‌లెట్‌ను ముద్రించినటువంటి మాట వాస్తవమే అని నేను చెబుతున్నాను కదా!

(ట్రెజరీ బెంచెస్ నుంచి  సభకు అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :  రంగారెడ్డి గారు, మీరు ఇక్కడ అడ్రస్ చేయండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి :  మేం బుక్‌లెట్ వేయడమే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా కూడా మేం ప్రచారం చేశాం. ఉద్యమాలు నడిపించాం. ఆనాడు జరిగిన పోలీస్  కాల్పుల్లో మా పార్టీ కార్యకర్తలు కూడా బలైనారు. లాఠీ దెబ్బలు తిన్నాం, జైళ్ల పాలైనాం. ఎవరు కాదన్నారు.

అధ్యక్షా, గతంలో కూడా  రాజశేఖర్ రెడ్డి గారు చంద్రబాబు నాయుడు గారి పైన అనేక ఆరోపణలు చేస్తూ, వాటన్నింటినీ కూడా తరువాత వారు విత్‌డ్రా చేసుకున్నారు. ఎందుకు వారు విత్‌డ్రా చేసుకున్నారో తెలియదు.  నేను అనే మాటల్లో వేరే ఉద్దేశం లేదు.  గౌరవ ముఖ్యమంత్రి గారి మీద మాకు గౌరవం ఉంది.  వారు ఇప్పుడు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఇప్పటి వరకు వారి మీద నోటీసులు గానీ, ఆరోపణలు గానీ ఏమి రాలేదు. మేమనేదేమిటంటే, వ్యక్తిగతంగా మాకు మంత్రుల మీద కూడా  ఏ రకమైనటువంటి చెడు అభిప్రాయం లేదు.  కాకపోతే, మీ ప్రభుత్వం అవినీతి ఆరోపణల విషయంలో క్లీన్‌గా ఉండాలని మీరనుకుంటే, ఒక న్యాయస్థానం నుంచి, సుప్రీమ్ కోర్టు నుంచి మంత్రులకు నోటీసులు వచ్చాయి కాబట్టి, ఎందుకు నోటీసులు వచ్చినాయి? ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి, అక్రమాల మీద, తరువాత ప్రజల సంపదను పెద్దయెత్తున కొల్లగొట్టుకుని కొంత మంది కాజేశారు, కొంత మంది అవకాశం కల్పించారని, కొంత మంది ఐ.ఏ.యస్. అధికారుల మీద ఆరోపణలు రావడంతో, అనేక మంది ఐ.ఏ.యస్. ఆఫీసర్లను విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారందర్ని జైళ్లల్లో పెడుతున్నారు. రాష్ట్రం, దేశం

మొత్తం అంతా కూడా భగ్గుమని మండుతున్నటువంటి ఈ పరిస్థితుల్లో, ఈ క్రమంలోనే, ఈ రకమైనటువంటి ఆరోపణలు, సుప్రీమ్ కోర్టు నుంచి నోటీసులు వచ్చినాయి కాబట్టి, నోటీసులు అందుకున్న వారందరు కూడా నిజంగా క్లీన్ అనిపించుకోవాలంటే, నైతిక బాధ్యత వహించి మీరు పదవులకు రాజీనామాలు సమర్పించి, విచారణ పూర్తి అయినాక మళ్లీ పదవుల్లోకి రండి. ఎవరు వద్దన్నారు. మీకు చిత్తశుద్ధి ఉండి, విచారణ పూర్తి అయిన తరువాత మళ్లీ పదవుల్లోకి రండి. మీ మీద వచ్చిన ఆరోపణలు తప్పులని ఋజువు చేసుకోండి. దాన్ని మీరు తప్పుగా భావిస్తే ఎట్లండి? రాజకీయపరమైనటువంటి చార్జ్‌షీట్స్‌ను, ఒక న్యాయస్థానం ఇచ్చినటువంటి నోటీస్‌లను రెండింటినీ ఒకే విధంగా ట్రీట్ చేస్తే, అది ఎట్లవుతుంది? ఆ విషయాలను గురించి నేను చెబుతున్నాను. వాటిని కూడా మీరు వినకుంటే, ఎట్లా? మీరు నిజంగానే క్లీన్ అనుకుంటే, నైతిక బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేసి పక్కకు తప్పుకోండి. ఆరోపణలు ఋజువు కాకుంటే, మళ్లీ విచారణ పూర్తి అయ్యాక, పదవులను అలంకరించండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: రంగారెడ్డి గారు దయచేసి కూర్చోండి. మంత్రి గారు మాట్లాడండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (రెవిన్యూ శాఖా మంత్రి): అధ్యక్షా, చాలా ముఖ్యమైనటువంటి అంశాల మీద సభలో చర్చ మధ్యలో ఉంది. ఈ ఉదయం కూడా వాళ్లంతా విద్యుత్ సరఫరాకు సంబంధించిన చర్చపై పట్టుబట్టారు. అందుకు నేను సంతోషించాను. విద్యుత్ సరఫరా మీద, కనీస మద్దతు ధర విషయంలో సభలో చర్చ పూర్తి కావాలని, రెండు గంటల వరకే కాదు, అవసరమనుకుంటే సభా సమయాన్ని ఎక్స్‌టెండ్ చేయాలని కూడా వారన్నప్పుడు, నిజంగా నేను సంతోషించాను. విద్యుత్‌కు సంబంధించిన అంశంపై చర్చ ఇంకా మధ్యలో ఉంది. సభలో చర్చ పూర్తయి, ఏదో మంచి జరుగుతుందని రాష్ట్ర ప్రజానీకం సభ వైపు ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ముఖ్యమంత్రి గారు గానీ, మంత్రులు గానీ విద్యుత్ పై స్పందిస్తే, ఇప్పుడున్న పరిస్థితి కంటే ఇంకా కొంచెం పరిస్థితి మెరుగుపడుతుందనే విధంగా ప్రజలు ఆశతో సభ వైపు చూస్తున్నారు. అదే కాకుండా, తమరు స్పీకర్‌గా సభను పదహేను నిమిషాలు వాయిదా వేసి, తిరిగి సమావేశం అయిన తరువాత కూడా ప్రతిపక్షాల్లో మార్పు రాలేదు. నాకు కూడా అర్థం కాలేదు. నేను కూడా 1989 వ సంవత్సరం నుంచి శాసన సభలో సభ్యుడిగా ఉన్నాను. ఈ చర్చను మళ్లీ ఏ నోటీస్, ఏ నిబంధనల క్రింద ఇక్కడ సభలో చేపడుతున్నారో, నాకైతే అర్థం కావడం లేదు. నాకు తెలిసి, ఒక వేళ చర్చ జరగాలంటే కూడా ఏదో ఒక నిబంధన క్రింద గానీ, ఒక నోటీస్ ఇచ్చి గానీ, ఏదేని ఒక సెక్షన్ క్రింద నోటీస్ ఇచ్చి, మీ అనుమతితో చర్చకు పట్టుబట్టాలి. సుప్రీమ్ కోర్టు నుంచి మాలో ఒక ఆరుగురు మంత్రులకు, కొంత మంది ఐ.ఏ.యస్. అధికారులకు సుప్రీమ్ కోర్టు నుంచి నోటీసులు వచ్చాయి. సరే, ఓ.కె. నోటీసులు వచ్చాయి. ఇక్కడ సభలో చర్చ జరగాలని వారు మాట్లాడుతున్నారు. నాకు అర్థం

అవుతుందేమిటంటే, వారికేమి తెలియకుండా కాదు, చర్చ గురించి ఇక్కడికిక్కడే డిమండ్లు పెట్టడం, అడ్డగోలుగా సభను స్తంభింపజేయడమనేది వాళ్లకు తెలియంది కాదు.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల చేత సభకు అంతరాయం)

ఇందాక పెద్దలు, శ్రీ గాదె వెంకట రెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. వారు చాలా సవినయంగా చెప్పినారు. ముఖ్యమంత్రి గారు కూడా ఇంతకు ముందు ప్రస్తావించారు. వాళ్లకు కూడా తెలియంది కాదు. దాని గురించి మాట్లాడి, వెంటనే ఇక్కడ చర్చించి, దాని గురించి చర్యలు తీసుకోవడానికి, సబ్‌జుడిస్ అనే విషయం కోర్టులో ఉంది. నోటీసులు మేం కూడా అందుకున్నాం. చట్టానికి ఎవరు కూడా అతీతులు కాదనేటటువంటిది తథ్యం. ఇంకొకటి కూడా, వాళ్లందరి తరపున కూడా మేం సభకు మాటిస్తున్నాం. మేం ఎవరం కూడా కోర్టుకెళ్లి స్టేలు తెచ్చుకోం, స్టేలు తెచ్చుకోవడానికి ప్రయత్నం కూడా చేయం. ఆ సమస్యే లేదు. ఎందుకంటే, మాకు కోర్టుల మీద అపారమైనటువంటి నమ్మకం ఉంది.

మ.1.30

శాసన సభ అన్నా, చట్టాలన్నా, కోర్టులన్నా మాకు అపారమైన నమ్మకం ఉంది. ఇప్పుడు జరుగబోయే ఎన్నికల్లో వారు మూడవ స్థానంలో ఉన్నారు. నాల్గవ స్థానానికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఈ సభను వేదికగా చేసుకొని..

(అంతరాయం)

వాగులో కొట్టుకు పోయే వాడికి అదేదో వేరు దొరికిన చందంగా, వీరు కొట్టుకుపోతున్నారు. సుప్రీం కోర్టు నుండి అదేదో నోటీసు వచ్చిందని, దీని ద్వారా లబ్ది పొంది, అక్కడేదో ఓట్లు తీసుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఏదేమైనా it is absolutely misuse of the House. ఇది ధర్మం కాదు, న్యాయం కాదు. మేము సుప్రీం కోర్టు కాదు, ఏ చిన్న కోర్టు అయినా, మున్సీఫ్ మేజిస్ట్రేట్ ఇచ్చే తీర్పు అయినా మేము గౌరవించే వారం. We are assuring మేము అప్పీల్‌కి పోము. సారీ, మేము స్టే లు తెచ్చుకోము. వారు ఏవైతే నోటీసులు ఇచ్చారో వాటికి మేము తప్పకుండా వివరణ ఇస్తాం. మా ప్రభుత్వంలో మేము ఒకరి మీద ఒకరు తోసుకొనే రకం కూడా కాదు. మా ప్రభుత్వంలో ఏ నిర్ణయాలు తీసుకొన్నా కూడా మాకందరికీ సమానమైన బాధ్యత ఉంటుందనే మేము చెపుతాం. సమిష్టి బాధ్యత, సమానమైన బాధ్యత ఉంది. ప్రజాస్వామ్యం గురించి తెలియని వారం కాదు. కేవలం నోటీసులు వచ్చినంత మాత్రాన, ఎలిగేషన్స్ వచ్చినంత మాత్రాన రాజీనామాలు చేస్తూ పోతే, ఏ ప్రభుత్వాలు ఉండవు. ఎవరూ ఉండరు. మీరూ ఉండరు. ఇది పద్ధతి కాదు. ఓట్ల కోసం మీరు వెళ్లి ప్రచారం చేసుకొని ఓట్లు తెచ్చుకోండి. కానీ, ఈ

శాసనసభ ద్వారా ఓట్లు తెచ్చుకోడానికి, ఈ సభను ఉపయోగించుకోడాన్ని మేం గర్హిస్తున్నాం, వ్యతిరేకిస్తున్నాం. ఎలక్ట్రిసిటీకి సంబంధించిన లఘు చర్చపై మీకు నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే,..

(అంతరాయం)

మీకు ఎజెండా ఉందా అని అడుగుతున్నాను. ఎక్కడ పడితే అక్కడ, ఇక్కడ నుండి బయటకు వెళ్లి, మళ్లీ ఎదో స్లిప్ వస్తే దానిపైన మళ్లీ వెళతారు. మీ నుండి మేము సుబుద్దులు చెప్పించుకోం. మీ నుండి మేం పాఠాలు చెప్పించుకోవాల్సిన అవసరం లేదు. ఉపన్యాసాలు అవసరం లేదు. దయచేసి, మీరు అజెండాలో ఉన్న సబ్జక్టని చర్చించేందుకు అమమతించాలని కోరుతున్నాను. న్యాయస్థానాలు ఏమి నిర్ణయించినా వాటికి మేము బద్దులమై ఉంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : కేశవ్ గారు, ప్రభుత్వం ఈ అంశంపై క్లారిటీ ఇచ్చింది. స్పష్టంగా చెప్పారు. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

ముద్దు కృష్ణమనాయుడు గారు మీరు కూర్చోండి. ఆ అంశంపై మీరు ఏదైనా నోటీసు ఇస్తే, బి.ఎ.సి.లో డిస్కస్ చేసి చేద్దాం. దయచేసి కూర్చోండి.

శ్రీ జి. మల్లేష్ : అధ్యక్షా, రాజ్యాంగ రీత్యా ఏర్పడిన శాసనసభలో మనం ఉన్నాం. ఇక్కడ మనం ప్రమాణ స్వీకారం చేశాం. మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యాంగ రీత్యా ఏర్పడిన శాసనసభలో సంవిధానాన్ని కాపాడతామని, అవినీతి, పక్షపాతం లేని నైతిక విలువలకు కట్టుబడి ఉంటామని మనం ప్రమాణ స్వీకారం చేసి ఈ చట్ట సభలో ప్రతినిధులుగా ఉన్నాం. పదే పదే అవినీతి అంశాలు చర్చకు వస్తున్నాయి. శాసనసభలో ఇది మొదటిసారి కాదు, ఇదే ఆఖరుసారీ కాకపోవచ్చు. 'సుప్రీం కోర్టు' మంత్రులపై కామెంట్ చేసింది.

(అంతరాయం)

సార్, దయచేసి వినండి. వారు మాకు శత్రువులు కారు. వారిని శత్రువులుగా భావించడం లేదు. విధానంపైనే విమర్శనాత్మకమైన విమర్శ చేస్తున్నాం. అది మా హక్కు. ఈ రోజు సుప్రీం కోర్టు మంత్రులపై ఆరోపణలు చేసింది.

(అంతరాయం)

తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని ప్రశ్నించేది ఏమంటే, అనేకమైన అవినీతి కుంభకోణాలు జరిగినట్లు వార్తలు వస్తే, వాటిపై హౌజ్ కమిటీ వేయమని అడిగాం. కానీ అవి వేయబడలేదు. సి.బి.ఐ. విచారణ జరుగుతోంది. అనేక మంది ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్. అధికారులు జైళ్లలో ఉన్నారు. కేవలం అధికారులు ఒక్కరే అవినీతి చేశారని రాష్ట్ర ప్రజలు అనుకోవడం లేదు. వారికి బాస్‌లుగా ఉండే కొద్ది మంత్రులు కూడా అవినీతికి పాల్పడ్డారని ప్రజలు భావిస్తున్నారు. ప్రజల మనోభావాలు ఆ రకంగా ఉన్నాయి. అత్యున్నత న్యాయస్థానం ఆ రకమైన ఛార్జ్‌షీట్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో మంత్రులు రాజీనామా చేయాల్సిన అవసరం ఉంది. వారు రాజీనామా చేయకపోతే గౌరవ ముఖ్యమంత్రి గారు ఎంతో ఉత్సాహవంతులు. పరిపాలన బాగుండాలని ఆయన కోరుకొంటున్నారు. ఆయన వారిని బర్తరఫ్ చేసి తీరాలని మా సి.పి.ఐ. పార్టీ తరపున కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ముద్దు కృష్ణమ నాయుడు గారు, మనం పవర్‌పై డిస్కస్ చేద్దామా? వద్దా.

(అంతరాయం)

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ : అధ్యక్షా, దయచేసి సభను ఆర్డర్‌లో పెట్టాలని విన్నవించుకొంటున్నాను. మాకు ఏమీ వినిపించడం లేదు.

(కొంత మంది తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వెళ్లి, '** • మంత్రులు రాజీనామా చేయాలి' '** మంత్రులను బర్తరఫ్ చేయాలి' అంటూ పలుమార్లు నినాదాలు చేశారు)

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఇక్కడ రెండు అంశాలు ఉన్నాయి. సుప్రీం కోర్టు నుండి ఏమి వచ్చిందో తెలియదు. సుప్రీం కోర్టు నుండి వివరాలు వచ్చిన తరువాత, కరెక్ట్‌గా కనుక్కొని మనం

---

• Expunged as fordered by the Chair.

రియాక్ట్ కావడం సాంప్రదాయం. ఆ వచ్చింది కూడా – క్లారిఫికేషన్స్ వారు తీసుకొంటారో ఏమో చూద్దాం. అది ఒకటి.

మిత్రుడు రంగారెడ్డి గారు చెప్పారు. 'మేము రాజకీయ పరమైన ఆరోపణలు చేశాం' నేను చక్కగా వింటున్నాను. అంటే, రాజకీయపరమైన, సత్యదూరమైన ఆరోపణలు చేసే అలవాటు మీ పార్టీకి ఉందా?

మ.1.40

వాళ్లు (సిపిఎమ్ పార్టీ వారి నుద్దేశించి) పుస్తకం ఒకటి వేశారు. వాళ్లు ( తెలుగుదేశం పార్టీ వారు ) వంద తప్పులు చేశారని, కుంభకోణాలు చేశారని ఆ పుస్తకంలో ప్రచురించారు. రాజకీయపరమైన ఆరోపణలు అంటే ఏమిటో నాకు అర్థం కాలేదు. అంటే మామూలుగా ఇట్లా గాలికి మాట్లాడుతుంటారా? ఒక పార్టీ అన్నాక ఒక సిద్ధాంతం, ఒక పద్ధతి వుంటుంది. మీ పార్టీ ఆఫీసు నుంచి మీరు వేసిన పుస్తకం రాజకీయపరమైనది అంటే ఎట్లా సార్? ఇంకొకటేమంటే ఎవరి పైనా కామెంట్స్ రాలేదు. There is no comment on any Minister by the Supreme Court. సుప్రీం కోర్టు నుండి అధికారికంగా సమాచారం వచ్చిన తరువాత ఇక్కడ చర్చించాలా లేక మళ్లీ సుప్రీం కోర్టుకు వెళ్లాలా అన్నది ఆలోచిస్తాము. ఇంపార్టెంట్ సబ్జెక్ట్ అయినటువంటి పవర్ సప్లై పైన చర్చ జరుగుతోంది కాబట్టి పవర్ సప్లైకి సంబంధించిన ప్రాబ్లం వుంది కాబట్టి వారి సలహాలు తీసుకొని ప్రజలకు ఏ విధంగా మనం మంచి చేయగలమో ఆ విధంగా చేయాల్సిన అవసరముంది. కాబట్టి దయచేసి అజండా అంశంపై చర్చించాల్సిందిగా నేను వారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: జయప్రకాష్ నారాయణ గారూ, మాట్లాడండి.....

డా.ఎన్.జయప్రకాష్ నారాయణ: అధ్యక్షా, నేను మాట్లాడడానికి సిద్ధంగానే వున్నాను. కాని సభ ఆర్డర్‌లో లేకపోతే ఎట్లా మాట్లాడాలి? సభను ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా.....

(At this juncture, most of the Hon'ble Members of the TDP rose in their seats.)

MR. DEPUTY SPEAKER: I am appealing to you again to please take your seats. The debate on power supply is a very important topic. I am requesting you.

(Interruptions)

I am requesting you again. You have spoken on the power issue. At the same time, you have to allow other Members also to speak. It is very important topic.

(Interruptions)

Please take your seats. Please give notice and we will discuss it. Please give notice on that subject. Jayaprakash Narayan garu, you please talk.

(Interruptions)

I cannot help you. రెండు రోజులు మనం మన నియోజకవర్గాల్లోని గ్రామాలలో తిరిగి వచ్చాము. పవర్ సప్లై సమస్యపై సభలో ఏమి మాట్లాడతారో అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. I have to give opportunity to other Members also. You are dragging on the topic in other direction. జయప్రకాష్ నారాయణ గారూ మాట్లాడండి.....

డా. ఎన్.జయప్రకాష్ నారాయణః అధ్యక్షా, హెడ్ ఫోన్స్ పెట్టుకుంటే తప్ప తమరు ఏమి మాట్లాడుతున్నారో కూడా వినపడటం లేదు. ఇటువంటి పరిస్థితిలో ఎలా మాట్లాడాలి అధ్యక్షా? దయచేసి సభను తమరు ఆర్డర్‌లో పెట్టండి.

(Interruptions)

Still you want to have word on that. Please resume your seats. Please resume your seats. పవర్ సప్లై విషయంలో సభ్యులు ఏమి చర్చిస్తారోనని రాష్ట్రమంతా ఎదురు చూస్తోంది. సుప్రీం కోర్టు ఏ డైరెక్షన్ ఇచ్చిందో ఆ పేపర్స్ చూసిన తరువాత స్పందిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. జయప్రకాష్ నారాయణ గారూ,మాట్లాడండి.....

డా. ఎన్.జయప్రకాష్ నారాయణః అధ్యక్షా....

(ఈ దశలో తెలుగు దేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకుచేరుకుని "అవినీతి మంత్రులను బర్తరఫ్ చేయాలి"..... "అవినీతి మంత్రులు రాజీనామా చేయాలి" అంటూ గట్టిగా నినాదాలు చేశారు )

The House is adjourned to meet again tomorrow at 9.00 A.M.

(The House then adjourned at 1.44 P.M to meet again at 9.00 A.M on Tuesday, the 13th March, 2012.)